సూర్య 18వ వసంతంలోకి...
www.suryaa.com
visit us @ http://epaper.suryaa.com

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

గురువారం | 19 సెప్టెంబర్ 2024 | హైదరాబాద్

సంపుటి 17 | సంచిక 289
| పేజీలు 10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi



విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...



APPSC,TSPSC పోటీపరీక్షల గైడెన్స్
నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్
కరెంట్ అఫైర్స్
నమూనా ప్రశ్నాపత్రాలు
విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.


అనుగ్రహం
శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయణం - వర్ష ఋతువు, భాద్రపద మాసం బ. పాడ్యమి ఉ.6.29, తదుపరి బ. విదియ తె.4.02 ఉత్తరాభాద్ర ఉ.11.20, వర్జ్యం రా.10.30 నుంచి 11.59 వరకు
రాహుకాలం మ.1.30 నుంచి 3.00 వరకు దుర్ముహూర్తం ఉ.9.54 నుంచి 10.42 వరకు తదుపరి మ. 2.44 నుంచి 3.32 వరకు

# జమిలికి ఓకే

## కేంద్ర కేబినెట్ ఆమోదం

- ఇకపై దేశ వ్యాప్తంగా ఒకేసారి లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలు
- వచ్చే శీతాకాల పార్లమెంటు సమావేశాల్లో బిల్లు ప్రవేశపెట్టే అవకాశం
- జమిలి ఎన్నికలకు 32 రాజకీయ పార్టీల అంగీకారం
- కాంగ్రెస్ సహా 15 పార్టీలు వ్యతిరేకం
- 18 రాజ్యాంగ సవరణలను సిఫార్సు చేసిన ప్యానల్
- చంద్రయాన్-4తో పాటు మూడు భారీ ప్రాజెక్టులకు కేబినెట్ ఆమోదం!



6 లో

ప్రస్తుత ఎన్డీయే సర్కారు హయాంలోనే జమిలి ఎన్నికలు అమలుచేసి చూపుతామని కేంద్ర హోం మంత్రి అమిత్ షా స్పష్టం చేశారు. కేంద్రంలో మళ్లీ అధికారం చేపట్టి వంద రోజులు పూర్తయిన సందర్భంగా ప్రభుత్వ పనితీరును వెల్లడించేందుకు మంగళవారం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.

## ప్రపంచ దేశాలకు ధీటుగా

# తెలంగాణ

- పెట్టుబడులకు స్వర్గధామంగా హైదరాబాద్
- చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు ఊతమిచ్చే విధానం అమలు
- నూతన ఎంఎస్ఎంఈ పాలసీ - 2024 ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి







3 లో

చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు ఊతమిచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం నూతన ఎంఎస్ఎంఈ పాలసీ-2024ని బుధవారం ప్రారంభించింది. మాదాపూర్ శిల్పకళా వేదికలో కొత్త ఎంఎస్ఎంఈ పాలసీ-2024ను సీఎం రేవంత్‌రెడ్డి విడుదల చేశారు. రేవంత్ సహా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, ఐటీ శాఖ మంత్రి శ్రీధర్‌బాబు ఇందులో పాల్గొన్నారు. రాష్ట్రంలో వ్యాపారాలు, పెట్టుబడుల విస్తరణకు కొత్త పారిశ్రామిక విధానాన్ని ప్రకటించిన సీఎం అందుకుతగినట్లే పాలసీని రూపొందించారు.

## కేజ్రీవాల్ భద్రతపై ఆప్ ఆందోళన



6 లో

- అధికార నివాసాన్ని ఖాళీ చేయనున్న కేజ్రీవాల్
- అన్ని రకాల ప్రభుత్వ వసతులు వదులుకోనున్న కేజ్రీవాల్
- కొత్త నివాసం కోసం వెదుకుతున్న కుటుంబ సభ్యులు
- తప్పుడు ఆరోపణలపై బీజేపీ జైలుకు పంపింది : ఆప్ నేతలు

## భారత్‌లో మరో మంకీపాక్స్ కేసు



6 లో

- కేరళలో కలకలం
- దుబాయ్ నుంచి వచ్చిన వ్యక్తికి పాజిటివ్‌గా నిర్ధారణ
- మలప్పురం జిల్లాకు చెందిన వ్యక్తికి మంకీపాక్స్
- గతంలో ఇదే జిల్లాకు చెందిన వ్యక్తి వైరస్‌తో మృతి

## రాహుల్ హత్యకు కుట్ర జరుగుతోంది

- కేంద్ర ఎన్నికల సంఘానికి కాంగ్రెస్ ఫిర్యాదు
- రాహుల్‌ను ఉగ్రవాది అని సంభోదిస్తూ దాడి చేస్తామని బెదిరించారు
- ప్రజా సమస్యలపై రాహుల్ గాంధీ నిరంతరం ప్రశ్నిస్తున్నారు
- కేంద్రంపై రాహుల్ గాంధీ ఒత్తిడి తీసుకురావడం వారికి నచ్చడం లేదు
- కాంగ్రెస్ సీనియర్ నేత అజయ్ మాకెన్



6 లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## గాంధీ భవన్‌కు మంత్రులు

# రావాల్సిందే

- టీపీసీసీ చీఫ్ సరికొత్త నిర్ణయం
- వారానికి రెండు రోజులు వచ్చేలా ప్రణాళికలు



3 లో

రాష్ట్ర మంత్రులకు సంబంధించి టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ సరికొత్త నిర్ణయం తీసుకున్నారు. ఇకపై వారానికి రెండు రోజులు మంత్రులు గాంధీభవన్‌కు వచ్చేలా ప్రణాళిక రూపొందించారు. ఆ మేరకు విధి విధానాలను, మంత్రుల షెడ్యూల్‌ను రూపొందించమని గాంధీ భవన్ సిబ్బందికి టీపీసీసీ చీఫ్ ఆదేశాలు జారీ చేశారు. టీపీసీసీ అధ్యక్షులుగా మహేష్ కుమార్ గౌడ్ పదవీ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా మంత్రులు ప్రతి వారంలో రెండుసార్లు గాంధీ భవన్ రావాలని ఆయన సూచించారు.

## బీఆర్ఎస్ కార్యాలయాన్ని

# కూల్చేయండి



3 లో

- నల్గొండలోని పార్టీ కార్యాలయాన్ని కూల్చేయాలని హైకోర్టు ఆదేశం
- కూల్చివేతలకు 15 రోజుల గడువు విధింపు
- బీఆర్ఎస్‌కు రూ. 1 లక్ష జరిమానా

## అటు రేవంత్

# ఇటు కేటీఆర్



3 లో

- ఒకే వేదికపైకి రాజకీయ ప్రత్యర్థులు
- కాంగ్రెస్ వర్సెస్ బీఆర్ఎస్.. పేలుతున్న మాటల తూటాలు
- సీతారాం ఏచూరి సంస్మరణ సభ వేదికను పంచుకోనున్నారా

## జమ్మూలో పోలింగ్

# 58 శాతం



6 లో

- తొలి దశలో 24 స్థానాలకు పోలింగ్
- 24 అసెంబ్లీ స్థానాల బరిలో 219 మంది అభ్యర్థులు
- దక్షిణ కశ్మీర్ ప్రాంతంలోని 16 స్థానాలకు, జమ్మూ ప్రాంతంలోని 8 స్థానాలకు ఓటింగ్
- కశ్మీర్ పండిట్లకు 24 ప్రత్యేక పోలింగ్ బూత్‌లు

## అంతా ఇంతే!



హైడ్రా పరిధి హైకోర్టు విస్తరించినట్టుంది సార్

# దడ పుట్టిస్తున్న హైడ్రా

- కూల్చివేతలపై వెనక్కి తగ్గని సర్కార్
- సీఎం రేవంత్ మరోసారి కీలక వ్యాఖ్యలు
- అక్రమార్కులను వదిలేది లేదని హెచ్చరిక



3 లో

హైదరాబాద్ మహానగరంలో, చుట్టు పక్కల ప్రాంతాల్లో చెరువులను, కుంటలను, నాలాలను కబ్జా చేసి అక్రమ నిర్మాణాలు చేపట్టిన వారిని తెలంగాణ ప్రభుత్వం వదలడం లేదు. ఇందు కోసం ఏర్పాటైన హైడ్రా పేరు వింటేనే ఇప్పుడు ఒక తెలంగాణ రాష్ట్రంలోనే కాదు.. ఏపీలోనూ తీవ్ర చర్చకు దారితీసింది. అక్రమార్కుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి. కొందరు ఇప్పటికే స్వతహాగా అక్రమ కట్టడాలను కూల్చివేస్తుండగా.. మరికొందరేమో కూల్చేందుకు సిద్ధమవుతున్నారు. హైడ్రా ఏర్పాటు నుంచి ఆ వ్యవస్థ ఎక్కడ కూడా ఎవరికి అదిరింది లేదు.. బెదిరింది లేదు. పేద, ధనిక, పొలిటికల్, సినీ రంగాలంటూ తేడాలు లేకుండా అందరి భరతం పడుతోంది. ఇప్పటికే వందలాది సంఖ్యలో నిర్మాణాలు కూల్చగా.. వెయ్యి ఎకరాలకు పైగా స్థలాన్ని రికవరీ చేశారు. దాంతో మెజార్టీ ప్రజల్లో సంతోషం వ్యక్తమవుతోంది.

## గిరిపుత్రుల జీవితాల్లో

# అక్షర దీపాలు

## మొట్టమొదటి కంటైనర్ పాఠశాల ఏర్పాటు

మన్యంలో మగ్గుతూ అక్షర జ్ఞానానికి నోచుకోని గిరిపుత్రులకు నాలుగు అక్షరాలు నేర్పాలనే తాపత్రయం ఫలించింది. మంత్రి సీతక్క తొలి ప్రయత్నం శభాష్ అంటూ ప్రశంసలు కురిపిస్తుంది.. ఆ మన్యం గుడాల్లో పాఠశాల శాశ్వత నిర్మాణానికి అటవీశాఖ ఆంక్షలు అడ్డురావడంతో అక్కడ కంటైనర్ పాఠశాల ఏర్పాటుచేసి ఆ గిరి పుత్రుల జీవితాల్లో అక్షర దీపాలు వెలిగించే ప్రయత్నాలు చేస్తున్నారు



7 లో

## జమిలి ఎన్నికలు అమలు

# చేసి చూపిస్తాం



2 లో

- జనగణనపై త్వరలో కార్యాచరణ
- కుల గణన అంశంపైనా స్పష్టత వస్తుంది : అమిత్ షా
- రైతులకు వ్యవసాయ నిధి, పంటలకు కనీస మద్దతు ధర పెంపు
- వంద రోజుల పాలనలో ప్రగతిని వెల్లడించిన కేంద్ర హోం మంత్రి అమిత్ షా

సూర్య
హైదరాబాద్
గురువారం
19 సెప్టెంబర్ 2024





# కొండా లక్ష్మణ్ బాపూజీ స్ఫూర్తి నేటి యువతకు ఆచరణీయం

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: కొండా లక్ష్మణ్ బాపూజీ ఉద్యమ స్ఫూర్తి నేటి యువతకు ఆచరణీయమని తెలంగాణ ఎంఎల్సీ ప్రొ కోదండరామ్ వెల్లడించారు. బీసీ రాజ్యాధికార సమితి ఆధ్వర్యంలో, మూడు తరాల ఉద్యమ యోధుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతిని పురస్కరించుకొని సెప్టెంబర్ 21న జలదృష్టం నిర్వహించబడనున్న వర్ధంతి కార్యక్రమపు పోస్టర్ ను భుదవారం తన స్వగృహము నందు ఆవిష్కరించారు.. తదనంతరం బీసీ రాజ్యాధికార సమితి ముఖ్య నాయకులు ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ, మరియు రిటైర్డు ఐఏఎస్ చీరంజీవులను కలిసి ఈ కార్యక్రమానికి ఆహ్వానించారు.1915 సెప్టెంబర్ 27న అదిలాబాద్ జిల్లాలో జన్మించి, భారత స్వాతంత్ర ఉద్యమంలో ప్రముఖంగా నిలిచిన బాపూజీ గారు, మహాత్మా గాంధీ, సుభాష్ చంద్రబోస్ వంటి మహానాయకుల స్ఫూర్తితో భారత జాతీయోద్యమంలో పాల్గొన్నారు. తెలంగాణ తొలి ఉద్యమంలో కీలక పాత్ర పోషించి, రాష్ట్రం సాధించే వరకు రాజకీయాలకు దూరంగా ఉండటానికి శపథం చేసిన ఈ మహానాయకుడు, తన న్యాయ విద్యతో, హరిజన ఉద్యమం, చాకలి ఐలమ్మ కుటుంబం కోసం చేసిన పోరాటం అందరికీ ఆదర్శనీయమని మందకృష్ణ బాపూజీని శ్లాగించారు. తెలుగు ప్రజలు అన్నతమ్ముల వలె కలిసుండాలన్న ఆయన ఆశయం, ప్రత్యేక రాష్ట్రం కోసం 98 ఏళ్ల వయసులో ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద చేసిన దీక్ష, ఆయన నిరంతర త్యాగస్వరూపాన్ని మనందరికీ గుర్తుచేస్తాయి రిటైర్డ్ ఐఏఎస్ చిరంజీవులు గుర్తుచేశారు. కొండా లక్ష్మణ్ బాపూజీ తెలంగాణలో సామాజిక న్యాయం కోసం నిరంతరం పోరాడిన మహానాయకుడని.
ఆయన జీవితం ప్రతి ఒక్కరికి స్ఫూర్తి దాయకమని" దాసు సురేష్ పేర్కొన్నారు. బాపూజీ సేవలను స్మరించుకుంటూ జరగబోయే ఈ వర్ధంతి కార్యక్రమానికి తెలంగాణ ఉద్యమకారులను ప్రత్యేకంగా ఆహ్వానించి వారిని సన్మానించను న్నామని దాసు సురేశ్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి కమిటీ కన్వీనర్ మారేపల్లి లక్ష్మణ్, కో కన్వీనర్లు శ్రీమాన్ తులసి, బండారు పద్మావతి, నాగమణి ,వరిపల్లి అనిల్ తదితరులు పాల్గొన్నారు.



# పచ్చని పొలాల్లో ఇసుక మేటలు

## కర్షకుల కళ్లల్లో కన్నీటి ఊటలు

● కనీసం కనిపించని పంటల ఆనవాళ్లు ● ఎడారులను తలపిస్తున్న వరి నారుమళ్లు
● భారీ వర్షాలు, వరదలు అన్నదాతకు మిగిల్చిన కష్టాలకు సాక్ష్యాలు

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : పది రోజుల కింది వరకు పచ్చని పంటలతో కళకళలాడిన పొలాలు! ఇప్పుడు ఎటుచూసినా ఇసుక మేటలు, రాళ్లు రప్పలు దర్శనమిస్తున్నాయి. లక్షల రూపాయలు పెట్టుబడులు పెట్టిన పంట పొలాలు, ఇప్పుడు కనీసం ఆనవాళ్లు లేకుండా ఎడారిని తలపిస్తున్నాయి. సుమారు 5 అడుగుల మేర వేసిన ఇసుక మేటలు, కర్షకుల గుండెల్ని పిండేస్తున్నాయి. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో వరద ప్రభావిత ప్రాంతాల రైతుల వేదన వర్ణనా తీతంగా మారింది. : ఇది ఉమ్మడి ఖమ్మం జిల్లాలో భారీ వర్షాలు, వరదలు అన్నదాతకు మిగిల్చిన కష్టాలకు సాక్ష్యం! ప్రభుత్వ అధికారిక లెక్కల ప్రకారమే మొత్తం 79,914 ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నాయి. దాదాపు 54,045 మంది రైతులు పంటలు నష్టపోయి పీకల్లోతు కష్టాల్లో ఉన్నారు. అత్యధిక విస్తీర్ణంలో దెబ్బతింది. 41,450 ఎకరాల్లో వరి పైర్లు ధ్వంసం కాగా, 30,460 మంది రైతులు పెట్టుబడులు కోల్పోయారు. 31,119 ఎకరాల్లో పత్తి పంటకు నష్టం వాటిల్లింది. దీనికి తోడు పొలాల్లో మేటవేసిన ఇసుక, రాళ్లు రప్పలతో అన్నదాత పరిస్థితి దయనీయంగా మారింది. ఖమ్మం అర్బన్, ఖమ్మం గ్రామీణం, తిరుమలాయపాలెం, నేలకొండపల్లి, చింతకాని మండలాల్లోని పంట క్షేత్రాలు కళావిహీనంగా దర్శనమిస్తున్నాయి. మున్నేరు వరద విలయంతో ఖమ్మం గ్రామీణం, ఖమ్మం అర్బన్ మండలాల్లోని పెద్ద ఎత్తున పంట పొలాలు కోతకు గురయ్యాయి. పచ్చని పొలాల్లో 5 అడుగుల మేర **ఇసుక మేటలు :** ఆకేరు ఉధృతికి తిరుమలాయపాలెం మండలంలోని పంటలు, పాలేరు ఏటి వరదలతో కూసుమంచి, నేలకొండపల్లి మండలాల్లోని వేలాది ఎకరాల్లో ఇసుక మేటలు కప్పాయి. ఎకరా వరి సాగుకు ఇప్పటికే రూ.20 వేల వరకు పెట్టుబడులు పెట్టారు.

వరద ధాటికి ఇప్పటికే పెట్టుబడులు పోగా, పంట చేలలో సుమారు 5 అడుగుల మేర వేసిన ఇసుక మేటలను చూసి రైతులు బోరుమంటున్నారు. పొలంలో ఇసుక మేటలు తొలగించడంతో పాటు చదును చేసేందుకు నాణ్యమైన మట్టి పోయాల్సి ఉంటుంది. ఇలా ఎకరాకు దాదాపు 50 వేల రూపాయల వరకు ఖర్చు చేయక తప్పని పరిస్థితి నెలకొంది.భారీ వర్షాలకు మూడు ఎకరాల వరకూ పంట నష్టం ఏర్పడింది. సుమారు లక్ష రూపాయలు వరకు పెట్టుబడి పెట్టాను. చివరకు పురుగుల మందు తాగి చనిపోవాలన్న ఆలోచన వచ్చింది. ప్రభుత్వ సాయం సైతం రూ.10,000 ప్రకటించింది. అది ఎందుకూ సరిపోదు. రైతు బంధు కూడా ఇప్పటి వరకూ పడలేదు." అని బాధిత రైతులు తెలిపారు. ప్రభుత్వం ప్రకటించిన పరిహారం ఎటూ సరిపోదు : పాలేరు నియోజకవర్గంలోనే దాదాపు 5 వేల ఎకారాల్లో ఇసుక మేటలు వేసినట్లు అధికారులు గుర్తించారు. ఈ లెక్కన ఎకరాకు రూ.50 వేల ఖర్చు అంటే, నియోజకవర్గ రైతులపై మొత్తం రూ.25 కోట్ల మేర అదనపు భారం తప్పేలా లేదు. ఇక కోతకు గురైన ప్రాంతాల్లో రెట్టింపు ఖర్చు తప్పేలా లేదు. ఒక్క పాలేరు ఏటి పరివాహక ప్రాంతంలోనే 1200 ఎకరాల్లో పంట భూములు పూర్తిగా కోతకు గురైనట్లు అధికారులు గుర్తించారు. వీటిని మళ్లీ బాగు చేసుకోవాలంటే ఎకరాకు లక్ష రూపాయల వరకు ఖర్చు చేయాల్సిన పరిస్థితి. ఒకవేళ ఇసుక మేటలు తొలగించకపోతే, రాబోయే 2, 3 పంటల దిగుబడులపైనా ప్రభావం ఉంటుంది. ఇప్పుడు మళ్లీ లక్షలు పోసి పొలం బాగు చేసుకునే పరిస్థితి లేక ఏం చేయాలో దిక్కుతోచట్లేదని కర్షకులు కన్నీరుమున్నీరవుతున్నారు.



శతాబ్ద కాలంలో లేని విధంగా ముంచెత్తిన వరదతో అన్నదాతకు తీవ్ర నష్టం వాటిల్లిందని సర్కార్ అంగీకరిస్తోంది. ప్రభుత్వం ఇప్పటికే ఎకరాకు 10వేల రూపాయల సాయం ప్రకటించింది. ఇది ఏ మాత్రం సరిపోదని రైతులు ఆవేదన వెలిబుచ్చుతున్న వేళ పరిహారం పెంపు అంశాన్ని పరిశీలిస్తామని మంత్రి పొంగులేటి చెబుతుండటం వారికి కొంత భరోసానిస్తోంది. రైతన్నలకు ప్రభుత్వ సాయం అందించే పదివేల రూపాయలు ఏమాత్రం సరిపోవు. కానీ రాష్ట్ర పరిస్థితి కూడా అన్నదాతలకు తెలుసు. పంట పొలాలను నేను స్వయంగా చూశాను. చాలా చోట్లు ఐదడుగుల మేర ఇసుక మేట వేసింది. కేంద్ర ప్రభుత్వం సైతం అదే చెబుతుంది. సెంట్రల్? నుంచి కొంత నిధుల సాయం అందాక దీనిపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతుంది." అని పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, అన్నారు.

## బీజేపీ కార్యకర్తలకు

# మోడీ బర్త్ డే 'తోఫా'

● ఎంపీ ఎన్నికల్లో 80 శాతానికిపైగా ఓట్లు నమోదు చేసినోళ్లకు బండి 'ప్రజాస్వామ్య కానుక' ● కరీంనగర్ ఎంపీ సెగ్మెంట్‌లోని 222 పోలింగ్ బూత్ కమిటీలను ఘనంగా సన్మానించిన కేంద్ర మంత్రి ● స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ అత్యధిక పోలింగ్ నమోదు చేయించాలని పిలుపు
● దేశంలోనే తొలిసారి కొత్త సాంప్రదాయానికి తెరదీసిన బండి సంజయ్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: ప్రధానమంత్రి నరేంద్రమోదీ పుట్టిన రోజు వేడుకలు కొనసాగుతున్న నేపథ్యంలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఈరోజు బీజేపీ కార్యకర్తలకు 'ప్రజాస్వామ్య కానుక'ను అందించారు. అదేమిటంటే మొన్నటి పార్లమెంట్ ఎన్నికల్లో 80 శాతం అంతకంటే ఎక్కువ పోలింగ్ ను నమోదు చేయించిన పోలింగ్ బూత్ కమిటీలను గుర్తించి ఘనంగా సన్మాంచారు. నగదు ప్రోత్సహకాన్ని సైతం అందించారు. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారత్ లో గత కొంత కాలంగా ఎన్నికల పోలింగ్ శాతం నానాటికీ పడిపోతుండటంతో ఒకవైపు ఎన్నికల సంఘం ఓటింగ్ శాతాన్ని పెంచేందుకు అనేక చర్యలు చేపట్టింది. అయినప్పటికీ ఆశించిన స్థాయిలో ఫలితాలు రావడం లేదు. హైదరాబాద్, సికింద్రాబాద్ సహా నగరాలు, పట్టణాల్లో పోలింగ్ శాతం 50, 60 శాతం దాటడం లేదు. ఇది గమనించిన బండి సంజయ్ మొన్నటి ఎంపీ ఎన్నికల సందర్భంగా "మీకు నచ్చితే ఏ పార్టీకైనా ఓటేయండి. అభ్యంతరం లేదు. కానీ తప్పనిసరిగా ఓటు మాత్రం వేయండి.' అని పిలుపునిచ్చారు. అదే సమయంలో బీజేపీ కార్యకర్తలకు బంపర్ ఆఫర్ ప్రకటించారు. "నా పార్లమెంట్ నియోజకవర్గంలో పార్టీ గుర్తులతో సంబంధం లేకుండా ఏ పోలింగ్ బూత్ లోనైతే 80 శాతం, అంతకుమించి ఓట్లు పోలవుతాయనే ఆ పోలింగ్ బూత్ కమిటీ బాధ్యులకు ఒక్కొక్కరికి రూ.10 వేల నగదు ప్రోత్సాహకంతోపాటు ఘనంగా సత్కరిస్తా"అని ప్రకటించారు. ఈ నేపథ్యలో ఎన్నికల ఫలితాల అనంతరం ఏ పోలింగ్ బూత్ లో 80 శాతనికిపైగా ఓట్లు పోలయ్యాయనే వివరాలను సేకరించారు. ఒకటి రెండు కాదు... ఏకంగా 222 పోలింగ్ బూత్ లలో ఏకంగా 80 శాతం అంతకంటే ఎక్కువ ఓటింగ్ నమోదైనట్లు జాబితా రూపొందించారు. కొన్ని పోలింగ్ బూత్ లలో బీజేపీకి తక్కువ ఓట్లు పోలైనట్లు గుర్తించినప్పటికీ, వాటిని కూడా ఈ జాబితాలో చేర్చారు. నరేంద్రమోదీ జన్మదిన వేడుకల సందర్భంగా బీజేపీ పక్షం రోజుల పాటు 'సేవా పఖ్వాడ' పేరిట అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్న విషయం తెలిసిందే. ఈరోజు సాయంత్రం కరీంనగర్ లోని ఈఎన్ గార్డెన్ లో ఆయా పోలింగ్ బూత్ కమిటీ సభ్యులందరినీ పిలిపించి వారిని ఘనంగా సన్మానించారు. నగదు బహుమతి అందజేసి ప్రోత్సహించారు. బీజేపీ కార్యకర్తల కష్టం ఫలితంగానే తన పార్లమెంట్ పరిధిలో 222 పోలింగ్ కేంద్రాల్లో అత్యధిక ఓట్లు పోలయ్యాయన్నారు. గత ఎన్నికల్లో తనను ఓడించాలని కేసీఆర్, రేవంత్ రెడ్డి కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గంలో ఎక్కువసార్లు పర్యటించారని, అయినప్పటికీ కార్యకర్తల శ్రమ ఫలితంగా 2 లక్షల 20 వేలకుపైగా మెజారిటీ వచ్చిందన్నారు.వాస్తవానికి దేశంలో ఇంతవరకు ఏ రాజకీయ పార్టీ కూడా పోలింగ్ శాతం పెంపుపై పెద్దగా ద్రుష్టి సారించలేదు. తమ పార్టీ అభ్యర్థి గెలిస్తే చాలనే భావనతో ప్రచారం చేసిన సందర్భాలే అనేకం ఉన్నాయి. కానీ ఏ పార్టీకైనా ఓట్లేయండి. కానీ ఓటేసి ప్రజాస్వామ్యాన్ని కాపాడండి అంటూ బండి సంజయ్ పిలుపునివ్వడమే కాకుండా అత్యధిక ఓటింగ్ నమోదు చేయించిన పోలింగ్ బూత్ కమిటీలను నగదు ప్రోత్సహంతో ఘనంగా సన్మానించి సరికొత్త సాంప్రదాయానికి తెరదీశారు. భవిష్యత్తులోనూ జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మీ మీ పోలింగ్ బూత్ పరిధిలో అత్యధిక ఓట్లు పోలయ్యేలా చేసి కరీంనగర్ పార్లమెంట్ ను దేశంలోనే అగ్రభాగాన నిలపాలని బండి సంజయ్ పిలుపునిచ్చారు. అంతకుముందు బీజేపీ కరీంనగర్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో మోదీ జన్మదినం సందర్భంగా ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని బండి సంజయ్ ప్రారంభించారు. పలువురు బీజేపీ కార్యకర్తలు స్వచ్ఛందంగా రక్తదాన శిబిరానికి హాజరై రక్తదానం చేశారు.

## దసరా, దీపావళి పండుగల సీజన్ రద్దీ

# 48 ప్రత్యేక రైళ్లు నడపనున్న దక్షిణ మధ్య రైల్వే

● నాందేడ్, పన్వెల్ మధ్య 12 ప్రత్యేక రైళ్లు ● పెన్వెల్-నాందేడ్ మధ్య 12 ప్రత్యేక రైళ్లు
● కరీంనగర్-పూణే మధ్య నాలుగు ప్రత్యేక రైళ్లు



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: వచ్చేది దసరా, దీపావళి పండుగల సీజన్. సెలవులకు స్వగ్రామాలకు, విహారయాత్రలకు ప్రయాణాలు చేస్తుంటారు. ఈ నేపథ్యంలో ప్రయాణికులు రద్దీ దృష్ట్యా 48 ప్రత్యేక రైళ్లు నడపనున్నట్లు దక్షిణ మధ్య రైల్వే అధికారులు మంగళవారం ప్రకటించారు. అక్టోబర్ 21 నుంచి నవంబర్ 27 వరకు సోమ, బుధ వారాల్లో నాందేడ్ నుంచి పన్వెల్‌కు 12 ప్రత్యేక రైళ్లు నడపనున్నారు. అలాగే అక్టోబర్ 22 నుంచి నవంబర్ 28 వరకు మంగళ, గురు వారాల్లో పన్వెల్ నుంచి నాందేడ్ కు 12 ప్రత్యేక రైళు నడపనున్నారు. వీటితో పాటు అక్టోబర్ 11వ తేదీ నుంచి నవంబర్ 29 వరకు ప్రతి శుక్రవారం కొచువెలి నుంచి నిజాముద్దీన్ వరకు 8 ప్రత్యేక రైళు నడపనున్నారు. అక్టోబర్ 14 నుంచి డిసెంబర్ 2 వరకు ప్రతి సోమవారం నిజాముద్దీన్-కొచువెలి మధ్య 8 ప్రత్యేక రైళు, అక్టోబర్ 21 నుంచి నవంబర్ 11 వరకు ప్రతి సోమవారం పూణే నుంచి కరీంనగర్ వరకు 4 ప్రత్యేక రైళు, అక్టోబర్ 23 నుంచి నవంబర్ 13 వరకు ప్రతి బుధవారం కరీంనగర్ నుంచి పూణే వరకు నాలుగు ప్రత్యేక రైళ్లు నడపనున్నట్టు రైల్వే అధికారులు పేర్కొన్నారు. సికింద్రాబాద్ – శ్రీకాకుళం రోడ్ మధ్య రెండు ఏసీ స్పెషల్ రైళు దసరా, దీపావళి, ఛత్ పండుగల సీజన్‌లో ప్రయాణీకుల అదనపు రద్దీని క్లియర్ చేయడానికి.. ఇండియన్ రైల్వే సికింద్రాబాద్ – శ్రీకాకుళం రోడ్ – సికింద్రాబాద్ మధ్య రెండు ప్రత్యేక రైళ్లను నడుపుతుంది. సికింద్రాబాద్ – శ్రీకాకుళం రోడ్ ఏసీ స్పెషల్ ఎక్స్‌ప్రెస్ (07487) రైలు.. అక్టోబర్ 2 నుంచి నవంబర్ 6 వరకు ప్రతి బుధవారం నాడు రాత్రి 7:40 గంటలకు సికింద్రాబాద్‌లో బయలుదేరుతుంది. మరుసటి రోజు ఉదయం 9:10 గంటలకు దువ్వాడ చేరుకుంటుంది. అక్కడ నుంచి ఉదయం 9:12 గంటలకు బయలుదేరి ఉదయం 9:53 గంటలకు పెందుర్తి చేరుకుంటుంది. అక్కడ నుంచి ఉదయం 9:55 గంటలకు బయలుదేరి ఉదయం 10:05 గంటలకు కొత్తవలస చేరుకుంటుంది. అక్కడ నుంచి ఉదయం 10:07 గంటలకు బయలుదేరి ఉదయం 10:30 గంటలకు విజయనగరం చేరుకుంటుంది. అక్కడ నుంచి ఉదయం 10:40 గంటలకు బయలుదేరి ఉదయం 11:00 గంటలకు చీపురుపల్లి చేరుకుంటుంది. 11:02 గంటలకు బయలుదేరి, శ్రీకాకుళం రోడ్డుకు మధ్యాహ్నం 12:00 గంటలకు చేరుకుంటుంది. మొత్తం ఆరు ట్రిప్పులు ఉంటుంది.శ్రీకాకుళం రోడ్ – సికింద్రాబాద్ ఏసీ స్పెషల్ ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ (07488) రైలు అక్టోబర్ 3 నుంచి నవంబర్ 7 వరకు.. ప్రతి గురువారం శ్రీకాకుళం రోడ్‌లో సాయంత్రం 5:00 గంటలకు బయలుదేరుతుంది. ఈ రైలు చీపురుపల్లికి సాయంత్రం 5:33 గంటలకు చేరుకుని, అక్కడ నుండి 5:35 గంటలకు బయలుదేరుతుంది. విజయనగరం సాయంత్రం 6:00 గంటలకు చేరుకుంటుంది. అక్కడ నుండి సాయంత్రం 6:10 గంటలకు బయలుదేరి, కొత్తవలస సాయంత్రం 6:35 గంటలకు చేరుకుంటుంది. అక్కడ నుంచి సాయంత్రం 6:37 గంటలకు బయలుదేరి పెందుర్తికి సాయంత్రం 6:45 గంటలకు చేరుకుంటుంది. అక్కడ నుంచి సాయంత్రం 6:47 గంటలకు బయలు దేరి రాత్రి 7:33 గంటలకు దువ్వాడ చేరుకుంటుంది. అక్కడ నుంచి రాత్రి 7:35 గంటలకు బయలుదేరి శుక్రవారం ఉదయం 9:50 గంటలకు సికింద్రాబాద్ చేరుకుంటుంది. మొత్తం ఆరు ట్రిప్పులు ఉంటాయి.



## ట్రాఫిక్ ఉల్లంఘనులపై కొరడా,

# 6,916 మంది డ్రైవింగ్ లైసెన్స్‌ల రద్దు

● తెలంగాణలో ప్రశ్నార్థకంగా రోడ్డు భద్రత ● ప్రమాదాలు పెరుగుతుండటంతో అధికారుల నిర్ణయం
● పోలీసులు ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించిన వారిపై చర్యలు

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: మద్యం తాగి వాహనాలు నడపడం,త్రిబుల్ రైడింగ్,రాంగ్ రూట్లో వాహనాలను నడపడం, అతివేగం, టీనేజర్లు ట్రాఫిక్ ఉల్లంఘించి వాహనాలు నడపటం, నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేయడం వల్ల పలు రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. 91 శాతం రోడ్డు ప్రమాదాలకు అతివేగమే కారణమని తేలింది. హెల్మెట్, సీటు బెల్టు ధరించక పోవడం కూడా ప్రమాదాల్లో ఎక్కువమంది మరణిస్తున్నారని వెల్లడైంది. – తెలంగాణ రాష్ట్రంలో ఎక్కడో ఒక చోట వరుస రోడ్డు ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి. రోడ్డు ప్రమాదాల్లో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే 8 వస్థానంలో నిలిచింది.తెలంగాణలో సగటున రోజుకు 56 రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని పోలీసుల రికార్డులు చెబుతున్నాయి. – గత ఏడాది 20,699 రోడ్డు ప్రమాదాల్లో 6,788 మంది మృత్యువాత పడ్డారు.రోడ్డు ప్రమాదాల పాటు మృతుల సంఖ్య ఏటేటా పెరుగుతూ ఉన్నాయి. 2021 వ సంవత్సరంలో జరిగిన రోడ్డు ప్రమాదాల్లో 6,690 మంది మరణించారు.2022లో 7,500 మంది రోడ్డు ప్రమాదాల్లో మృత్యువాత పడ్డారు. – తెలంగాణ రోడ్లపై 200 కు పైగా బ్లాక్ స్పాట్లు ఉన్నాయని పోలీసులే గుర్తించారు. అధికంగా ప్రమాదాలు జరిగిన రోడ్లను పోలీసులు గుర్తించారు. అతివేగం,రోడ్డు నిర్మాణ లోపం వల్ల తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. **వరుస రోడ్డు ప్రమాదాలు :** తెలంగాణలో వరుస రోడ్డు ప్రమాదాలు అందరినీ ఆందోళనకు గురిచేస్తున్నాయి. సెప్టెంబరు 18వతేదీ ఒకే రోజు వేర్వేరు ప్రమాదాల్లో అయిదుగురు మరణించారు. పటాన్ చెరు మండలం చిట్కుల్ గ్రామానికి చెందిన వెంకటేష్ బైక్ పై మరో ఇద్దరిని ఎక్కించుకొని వెళుతుండగా లారీ ఢీకొట్టింది. కింద పడ్డ వెంకటేష్, రమేష్ మరణించారు.నాచారం హెచ్ఎంటీ కాలనీలో స్కూటీపై వెళుతున్న యువతిని గ్యాస్ సిలిండర్ల లారీ ఢీకొట్టడంతో మరణించింది. మేడ్చల్ లో యాక్టివాపై వెళుతున్న భార్యభర్తలను రెడీమిక్స్ వాహనం ఢీకొంది. ఈ ప్రమాదంలో భార్య మరణించగా భర్తకు తీవ్ర గాయాలయ్యాయి.

**రోజుకు 20 మంది మృతి :** తెలంగాణ రాష్ట్రంలో రోడ్డుప్రమాదాల్లో రోజుకు సగటున 20 మంది మరణిస్తున్నారని పోలీసుల రికార్డులే చెబుతున్నాయి. గత ఐదేళ్లలో తెలంగాణ రాష్ట్రంలో 21,745 మంది పురుషులు, 13,308 మంది మహిళలు రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోయారు. రోజువారీ సగటున 20 మంది రోడ్డు ప్రమాదాల్లో మరణిస్తుండటం దిగ్భ్రాంతికి గురిచేస్తుంది. బాధితుల్లో ఎక్కువ మంది 25నుంచి 45 సంవత్సరాల మధ్య వయస్సు గల వ్యక్తులు కావడం విశేషం.

**ట్రాఫిక్ రూల్స్ ఉల్లంఘిస్తే...** దేశంలో కేంద్ర ప్రభుత్వం రోడ్డు భద్రతపై కొత్త నిబంధనలను అమలు చేసింది.2021వ సంవత్సరంలో దేశంలో 4,03,116 రోడ్డు ప్రమాదాలు జరగ్గా 1,55,622 మంది మరణించారు. రోడ్డు ప్రమాదాల్లో 44.5శాతం మంది ద్విచక్రవాహనచోదకులు ప్రమాదాల పడుతున్నారని వెల్లడైంది.ఈ ఏడాది ఏప్రిల్ 1 నుంచి ఆగస్టు 31 వతేదీ వరకు కేవలం 5 నెలల్లోనే సుప్రీంకోర్టు మార్గదర్శకాల ప్రకారం మోటారు వాహనాల చట్టం 1988 అనుగుణంగా డ్రంక్ అండ్ డ్రైవ్, సిగ్నల్ జంపింగ్ చేసిన వారు, ఇతర ట్రాఫిక్ ఉల్లంఘనలకు పాల్పడిన 6,936 మంది డ్రైవింగ్ లైసెన్సులను తెలంగాణ రవాణ శాఖ రద్దు చేసింది. అమెరికా దేశంతో పాటు పలు విదేశాల్లో రవాణ శాఖ నిబంధనలను ఉల్లంఘిస్తే వారి డ్రైవింగ్ లైసెన్సులను రద్దు చేయడంతో పాటు కఠిన శిక్షలు విధిస్తారు.

**మందుబాబుల డ్రైవింగ్ ...ప్రమాదాలకు ముప్పు :** హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు మద్యం తాగి వాహనాలు నడపడంపై దూకుడుగా వ్యవహరిస్తున్నారు.ఇటీవల నిర్వహించిన స్పెషల్ డ్రైవ్‌లో 4,056 మంది వాహనదారులపై కేసులు నమోదు చేశారు. ఆగస్ట్ 12వతేదీ ఒక్కరోజే 65 మంది మద్యం తాగి వాహనం నడిపినందుకు జైలు శిక్ష విధించారు.మందుబాబులకు కోర్టులు కూడా కఠినమైన శిక్షలు విధిస్తున్నాయి. ట్రాఫిక్ పోలీసులు డ్రంక్ డ్రైవింగ్ కు పాల్పడిన వారి నుంచి రూ.76,43,700 జరిమానా వసూలు చేశారు.

**రాంగ్-సైడ్ డ్రైవింగ్ :** రాంగ్-సైడ్ డ్రైవింగ్‌కు వ్యతిరేకంగా ట్రాఫిక్ పోలీసులు ప్రచారం చేస్తున్నా, కొందరికి ఇది అలవాటుగా మారింది. దీనివల్ల అధిక ప్రమాదాలు జరుగుతున్నాయి. గత ఏడాది కాలంలోనే 8 మంది ప్రాణాలు కోల్పోగా, రాంగ్ సైడ్ డ్రైవింగ్ కారణంగా 150 మంది గాయపడ్డారు.ఆగస్ట్ 7వతేదీన ట్రాపిక్ పోలీసులు రాంగ్ సైడ్ డ్రైవింగ్‌పై దృష్టి సారించారు. ఈ స్పెషల్ డ్రైవ్ ఫలితంగా 659 ద్విచక్ర వాహనాలు, 21 మూడు చక్రాల వాహనాలు, 8 నాలుగు చక్రాల వాహనాలతో కలిపి 688 కేసులు నమోదు చేశారు.

**రోడ్డు భద్రతకు ప్రాధాన్యం, ప్రమాదాల నివారణకు చర్యలు : మంత్రి పొన్నం**
తెలంగాణలో రోడ్డు భద్రతపై కఠినంగా వ్యవహరిస్తామని రాష్ట్ర రవాణ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రకటించారు.కేంద్ర రవాణ చట్టం 1988 ప్రకారం సుప్రీంకోర్టు మార్గదర్శకాలతో రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకుంటున్నామని మంత్రి పేర్కొన్నారు. వాహనాల తనిఖీలు చేస్తూ ప్రమాదాలు తగ్గించేందుకు చర్యలు చేపట్టామని ఆయన తెలిపారు.రోడ్ సేఫ్టీ క్లబ్బులు, జిల్లా రోడ్ సేఫ్టీ బ్యూరోలు ఏర్పాటు చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు.స్పీడ్ గన్స్, బ్రీత్ అనలైజర్స్ సాయంతో తనిఖీలు చేస్తున్నామని మంత్రి తెలిపారు. రాష్ట్రంలోని మూడు లక్షల మంది కళాశాల విద్యార్థులను నెలకు ఒకరోజు గంట సేపు రోడ్డు భద్రతకు ట్రాఫిక్ వాలంటీర్లుగా సేవలందించేలా పోలీసు, రవాణ శాఖ ప్రణాళిక రూపొందించిందని మంత్రి వివరించారు.

# భారాస కుట్రలను నమ్మి భయపడొద్దు


● వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ప్రభుత్వ దవాఖాన్లను నాశనం చేసే కుట్రలను మానుకోవాలని భారాస వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ హెచ్చరించారు. గాంధీ ఆసుపత్రిపై బురద చల్లి.. అక్కడికి వైద్యం కోసం వచ్చే నిరుపేదల మనోస్థైర్యాన్ని దెబ్బతీయడం బాధాకరమని మండిపడ్డారు. గాంధీ, ఉస్మానియా వంటి ప్రభుత్వ దవాఖానాలను పదేళ్లపాటు నాశనం చేసిన భారాస... ఇప్పుడు ప్రతిపక్షంలో ఉండి కూడా అదే తరహాలో కుట్రలు చేయడం సిగ్గుచేటు అన్నారు. భారాస ప్రభుత్వం నాశనం చేసిన ప్రభుత్వ వైద్య వ్యవస్థను గాడిన పెడుతున్నామని, అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు. భారాస కుట్రలను నమ్మి భయపడవద్దని... ధైర్యంగా ఆసుపత్రికి వచ్చి వైద్యం చేయించుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. గాంధీ ఆసుపత్రిని నాశనం చేసి పేద రోగులు రాకుండా చేసి కార్పొరేట్ ఆసుపత్రులకు లబ్ధి చేకూర్చాలని కేటీఆర్ కుట్రపన్నుతున్నారని ఆరోపించారు. పేదలకు ఉపయోగపడే ప్రభుత్వ వ్యవస్థలను నాశనం చేయడం మానుకోకపోతే ప్రజలే బుద్ధి చెబుతారని హితవు పలికారు.

# బీజేపీ ఆఫీస్ ముట్టడికి యత్నం

● రాజకీయ అగ్గి రాజేసిన తన్విందర్ వ్యాఖ్యలు ● దేశవ్యాప్తంగా కాంగ్రెస్ ధర్నాలు
● బీజేపీకి వ్యతిరేకంగా ఆందోళనలు ● పోలీసులు అడ్డుకోవడంతో తీవ్ర ఉద్రిక్తత
● గాంధీ భవన్ దగ్గర దిష్టిబొమ్మ దహనం
● రాహుల్ గాంధీ హత్యకు కుట్ర జరుగుతోందా?



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: ఇందిరాగాంధీకి పట్టిన గతే రాహుల్ గాంధీకి పడుతుందని బీజేపీ నేత తన్వీందర్ సింగ్ చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపాయి. దేశవ్యాప్తంగా ఆందోళనలకు ఏఐసీసీ పిలుపునిచ్చింది. దీంతో రాష్ట్రాల పీసీసీల ఆధ్వర్యంలో ధర్నాలు, దిష్టిబొమ్మ దహనాలు జరిగాయి. కొన్నిచోట్ల బీజేపీ ఆఫీసుల ముట్టడితో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. రాహుల్ గాంధీ జోలికొస్తే వదిలేది లేదని హస్తం నేతలు హెచ్చరించారు. ఢిల్లీలోని యూత్ కాంగ్రెస్ కార్యాలయం ఎదుట బీజేపీ దిష్టిబొమ్మ తగులబెట్టి నిరసన తెలిపారు.

**హైదరాబాద్‌లో బీజేపీ ఆఫీస్ ముట్టడి:** మహిళా కాంగ్రెస్ నేతలు భారీగా చేరుకుని బీజేపీ తెలంగాణ కార్యాలయం ముట్టడికి ప్రయత్నించారు. పోలీసులు అడ్డుకోవడంతో తీవ్ర ఉద్రిక్తత చోటు చేసుకుంది. రాహుల్ గాంధీపై తన్విందర్ సింగ్ చేసిన వ్యాఖ్యలకు నిరసనగా బీజేపీ రాష్ట్ర కార్యాలయం ఎదుట బైఠాయించి నిరసన తెలిపారు. వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

**గాంధీ భవన్ దగ్గర దిష్టిబొమ్మ దగ్ధం :** బీజేపీ నేతలు రాహుల్ గాంధీపై చేస్తున్న అనుచిత వ్యాఖ్యల వైఖరికి నిరసనగా గాంధీ భవన్ దగ్గర దిష్టిబొమ్మ దగ్ధం చేశారు హస్తం నాయకులు. ఎమ్మెల్యే దానం నాగేందర్, డీసీసీ అధ్యక్షుడు రోహిన్ రెడ్డి, వీహెచ్, పలువురు నేతలు పాల్గొన్నారు. తెలంగాణ వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ నిరసన కార్యక్రమాలు కొనసాగించింది. రోహిన్ రెడ్డి మాట్లాడుతూ, బీజేపీ నేతలు చేస్తున్న వ్యాఖ్యలు సిగ్గుచేటని అన్నారు. ఉగ్రవాదుల్లా మాట్లాడుతున్నారని, దేశం కోసం ప్రాణ త్యాగం చేసిన గాంధీ కుటుంబంపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. దానం నాగేందర్ మాట్లాడుతూ, రాహుల్ గాంధీని చంపుతామని అంటున్నారని, వారిని బీజేపీ నుంచి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. సోనియా, రాహుల్ గాంధీలకు ప్రధాని పదవి అవకాశం వచ్చినా తీసుకోలేదని గుర్తు చేశారు. ప్రధాని మోదీ దేశానికి అరిష్టం అంటూ ఫైరయ్యారు. వీహెచ్ మాట్లాడుతూ, సెప్టెంబర్ 17న అమిత్ షా ఎందుకు రాలేదని అడిగారు. రాహుల్ గాంధీపై ఇష్టం వచ్చినట్టు మాట్లాడడం పద్ధతి కాదని, అమిత్ షాని ఏదో అన్నామని ఢిల్లీ నుండి పోలీసులు వచ్చి తమ వాళ్లపై కేసులు పెట్టారని, ఇప్పుడు రాహుల్ గాంధీని తిట్టినందుకు మేం పెట్టిన కేసులపై ఇక్కడి పోలీసులు చర్యలు తీసుకోవాల్సిందేని డిమాండ్ చేశారు.

**హత్యకు కుట్ర :** రాహుల్ గాంధీపై హత్యకు లేదా గాయపరిచేందుకు కుట్ర జరుగుతోందని కాంగ్రెస్ పార్టీ అనుమానం వ్యక్తం చేస్తోంది. బీజేపీ నేతలు, ఆ పార్టీ మిత్రపక్షాల నాయకులు బహిరంగంగానే బెదిరింపులకు పాల్పడుతున్నారని అంటోంది. ఇదే క్రమంలో తుగ్లక్ రోడ్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది కాంగ్రెస్. ఆ పార్టీ నేత అజయ్ మాకెన్ ఈ కంప్లయింట్ చేశారు. ఇదే ఫిర్యాదు కాపీని చీఫ్ ఎలక్షన్ కమిషనర్‌కు కూడా పంపింది కాంగ్రెస్.



## టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్

# ఈ దేశానికి భవిష్యత్తు రాహుల్ గాంధీ

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: బీజేపి నేతలు రాహుల్ గాంధీ పై వివాదాస్పద వాఖ్యలను నిరసిస్తూ హన్మకొండలోని అంబేద్కర్ జక్షన్ వద్ద వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ నిరసనకు ముఖ్యఅతిధిగా టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రజాప్రతినిధులు హాజరయ్యారు. ఈ సందర్భంగా పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. మనిషికో మాట గొడ్డుకో దెబ్బ, బీజేపీ పార్టీ వాళ్లు.. రాహుల్ గాంధీ కుటుంబం కాలిగొట్టికి కూడా సరిపోరన్నారు. కొందరు వెధవలు పిచ్చి పిచ్చిగా మాట్లాడుతున్నారని ఆయన ఫైర్ అయ్యారు. కుటుంబాలను అవమానించటం తప్ప ఏమి తెలియదు బీజేపీ పార్టీ వాళ్లకి, ఒకవేళ మేము అడుగులాంటే నరేంద్ర మోడీ మీ తల్లి గురించి మీ కుటుంబం గురించి అడగమా అన ఆయన మండిపడ్డారు. వరంగల్ వేదిక ద్వారా గట్టిగా ప్రశ్నిస్తునాం మీ నాయకులు మాటలను మీరు సమర్థిస్తున్నారా.. ఒకవేళ మీరు సమర్థిస్తే బీజేపీ పార్టీ నమారూపాలు లేకుండా పోతదని ఆయన అన్నారు. అనంతరం. మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ మన దేశ దౌర్భాగ్యం ఏమిటంటే ఈ రోజు గాడ్సే వారసులు మన దేశాన్ని పాలిస్తున్నారని, ఈ దేశానికి భవిషత్తు రాహుల్ గాంధీ అని ఆయన అన్నారు. రాహుల్ గాంధీని మీ నానమ్మ గతి పడుతుంది అనడం చాలా నేరమని, మోడీ, అమిత్ షా ఎప్పుడైన జైలుకీ పోయారా, కనీసం వాళ్ళ ఇళ్లలో కుక్క ఐనా దేశం కోసం చనిపోయిందా అని ఆయన మండిపడ్డారు.

జమ్మూ కాశ్మీర్‌లో ఈ రోజు బీజేపీ తుడిచి పెట్టుక పోతుందని, హర్యానా లో కాంగ్రెస్ పార్టీ గెలవబోతుందన్నారు. గాంధీ కుటుంబం అంటే త్యాగాల కుటుంబం అని, 1989 లో రాజీవ్ గాంధీ మీద కుట్ర జరుగుతుంది అని అనుమానం వచ్చి కేంద్రం కీ తెలిపిన భద్రత ఇవ్వకపోవడం వల్లనే మనం రాజీవ్ గాంధీ నీ కోల్పోయామన్నారు. అంతేకాకుండా ప్రజాస్వామ్యం మీద విలువ లేకుండా బీజేపీ వ్యవహరిస్తుంది, గాడ్సే విధానాలను అమలు చేస్తున్న పార్టీ వాళ్ళు తీవ్రవాదులుగా మాట్లాడుతున్నారు. మీ నానమ్మకు పట్టిన గతే పడుతుందనడం ఎంతవరకు సమంజసం. ఇందిరా గాంధీని తీవ్రవాదులు ఎందుకు ప్రాణాలు తీశారు. దేశ భద్రతను కాపాడే ప్రయత్నం చేస్తే తీవ్రవాదులు హతం చేశారు. రాహుల్ గాంధీ అనే వ్యక్తి ఇప్పుడు ఒక శక్తిగా మారారు దేశ భవిష్యత్తుకు ఉపయోగపడే నాయకుకుడు ఆయన. గాంధీ కుటుంబంలో ఎన్నో త్యాగాలు చేశారు. ఇతర రాష్ట్రంలో బిజెపి నేతలు మాట్లాడుతున్న మాటలకు కారణాలు ఉన్నాయి. జమ్మూ కాశ్మీర్లో బిజెపి తుడిచి పెట్టకపోతుంది. మహారాష్ట్రలో ఏకనాథ శివసేన తుడిచిపెట్టకపోతుంది. హర్యానాలో మరోసారి కాంగ్రెస్ గెలవబోతోంది. ఈ ఓటమికి కారణం తోనే ఇలాంటి కామెంట్స్ చేస్తున్నారు. త్యాగాలు చేసిన కుటుంబంపై నిందలు మోపుతుంటే చూస్తూ ఊరుకో. తీవ్రవాదుల చేతిలో ప్రాణాలు కోల్పోయిన గాంధీ కుటుంబంపై బీజేపీ నేతలు అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారు. తీవ్రవాదుల చేతిలో ప్రాణాలు కోల్పోయిన కుటుంబంలోని వాళ్లను తీవ్రవాదులుగా అభివర్ణించడం ఎంతవరకు సమంజసం. మీ ప్రాణాలు తీస్తామని హెచ్చరిస్తున్న పోలీసులు వాళ్లపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు. రాహుల్ గాంధీ ప్రాణాలకు ముప్పు ఉందని పలు సంస్థలు ఏజెన్సీలు హెచ్చరిస్తున్న ఆయన భద్రత ఎందుకు పెంచడం లేదు ఇందులో ఏమన్నా కుట్ర ఉందా ఆలోచించాలి. బీ జె పి పార్టీ మాట్లాడితే కులం,మతం అని మాట్లాడుతుంది. ప్రజలను అడుగుతున్న మన పిల్లల భవిష్యత్తు మనం కర్బ చేసుకుందామా ప్రజలు ఇలాంటి వాళ్ళకి బుద్ధి చెప్పాలి, ఇలా మాట్లాడే వారు మనకు వద్దు.. మతం, కులం వాళ్ళ మనకు కుదు రాదు ఏమి రాదు , ప్రజలు గ్రహించాలి%” % ప్రధాని మోడీని నేను ఈ రోజు అడుగుతున్న మీ నాయకులు ఇలా తీవ్రవాదులుగా మాట్లాడుతుంటే మీరు నిజంగా ప్రజల మనిషి ఐతే.. రాహుల్ గాంధీ మీద తీవ్రవాదులుగా మాట్లాడిన వారి పై కేసులు పెట్టి జైలు కీ పంపించాలి. వరంగల్ నుండి నాయిని రాజేందర్ రెడ్డి ఆ నాలుగురు పై కేసు పెట్టాలని మనవి చేస్తున్న.. ఆ నలుగురి నీ తక్షణమే జైల్లో పెట్టించాలి' అని మహేష్ కుమార్ గౌడ్ అన్నారు.

# రాహుల్ గాంధీకి వెంటనే క్షమాపణ చెప్పాలి

● రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీత రావు డిమాండ్

తెలంగాణ బ్యూరో(ప్రతినిధిః కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీకి బీజేపీ నేతలు క్షమాపణ చెప్పాలని రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీత రావు డిమాండ్ చేశారు. రాష్ట్ర కాంగ్రెస్ ఆధ్వర్యంలో బిజెపి ఆఫీస్ మహిళతో కలిసి రాహుల్ గాంధీ పై ఢిల్లీ బీజేపీ నాయకులు మాజీ ఎమ్మెల్యే తన్వీ దర్ సింగ్ చేసిన వివాదస్పద వ్యాఖ్యలను ఖండించడం జరిగింది, రాహుల్ గాంధీపై బీజేపీ నేత తన్వీవిందర్ సింగ్ బయటకు వస్తే చంపేస్తామని, మీ నానమ్మ ఇందిరా గాంధీకి పట్టిన గతి నీకు పడుతుందని బహిరంగంగా మాట్లాడినా కూడా ఇప్పటివరకు బీజేపీ ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన ప్రధానమంత్రి మోడీ కానీ హోం మంత్రి అమిత్ షా కానీ ఈ విషయంపై కనీసానికి స్పందన కూడా లేదని బిజెపి నాయకులు వెంటనే రాహుల్ గాంధీకి క్షమాపణ చెప్పకపోతే బిజెపి మంత్రులను, ఎంపీలను, ఎమ్మెల్యేలను, రోడ్ల పైన తిరగకుండా చేస్తామని సునీత రావు హెచ్చరించారు, అటూ బిజెపి వాళ్లు బిఆర్ఎస్ వాళ్లు మతి భ్రమించి అహంకారపూరితమైన మాటలు మాట్లాడుతున్నారని రాహుల్ గాంధీ కుటుంబం త్యాగాల కుటుంబమని ఈ దేశం కోసం ప్రాణాలు త్యాగం చేశారని రాహుల్ గాంధీని చంపేస్తామని, రాహుల్ గాంధీ నాలుక కోసి తెస్తే 11 లక్షలు ఇస్తామని, వచ్చినట్టు బిజెపి నాయకులు మాటలను ఖండిస్తూ రాహుల్ జోలికి వస్తే ఊరుకునేది వెంటనే క్షమాపణ చెప్పాలని సునీతారావు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు నీలం పద్మ ఆర్ లక్ష్మి ఉషశ్రీ జ్ఞానేశ్వరి సదాలక్ష్మి సుగుణ పావని జ్యోతి నిర్మల అమృత సోషల్ మీడియా కోఆర్డినేటర్ ఉమా డివిజన్ ప్రెసిడెంట్స్ మొదలవారు పెద్ద ఎత్తున పాల్గొన్నారు



# ప్రపంచ దేశాలకు ధీటుగా తెలంగాణ

● పెట్టుబడులకు స్వర్గధామంగా హైదరాబాద్ ● చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు ఊతమిచ్చే విధానం అమలు
● నూతన ఎంఎస్ఎంఈ పాలసీ-2024ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి




తెలంగాణ బ్యూరో(ప్రతినిధి: చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు ఊతమిచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం నూతన ఎంఎస్ఎంఈ పాలసీ-2024ని బుధవారం ప్రారంభించింది. మాదాపూర్ శిల్పకళా వేదికలో కొత్త ఎస్ఎంఈ పాలసీ-2024ను సీఎం రేవంత్‌రెడ్డి విడుదల చేశారు. రేవంత్ సహా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, ఐటీ శాఖ మంత్రి శ్రీధర్‌బాబు ఇందులో పాల్గొన్నారు. రాష్ట్రంలో వ్యాపారాలు, పెట్టుబడుల విస్తరణకు కొత్త పారిశ్రామిక విధానాన్ని ప్రకటించిన సీఎం అందుకుతగినట్లే పాలసీని రూపొందించారు. ప్రపంచ దేశాలకు ధీటుగా పారిశ్రామిక ప్రగతిని సాధించేందుకు రాష్ట్రంలో పుష్కలంగా అవకాశాలు ఉన్నాయని ఆయన స్పష్టం చేశారు. వ్యాపారవేత్తలు, పెట్టుబడిదారులకు హైదరాబాద్ స్వర్గధామంగా మారిందని.. అందుకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన సంస్కరణలే కారణమని అన్నారు. ప్రపంచ దేశాలకు ధీటుగా రాష్ట్రం అభివృద్ధి చెందుతోందని తెలిపారు. "ఎంఎస్ఎంఈలు ప్రధానంగా 6 అడ్డంకులను ఎదుర్కుంటున్నాయి. భూమి, మూలధన లభ్యత, ముడిపదార్థాల అందుబాటు, శ్రామిక శక్తి కొరత, సాంకేతిక సౌకర్యం లేకపోవడం, మార్కెట్‌లతో అనుసంధానం కాలేకపోవడం వంటి అంశాలు రాష్ట్రంలోని ఎంఎస్ఎంఈలు ఎదుర్కొంటున్న సవాళ్లు. ఈ అడ్డంకులను తొలగించడానికి 40 ప్రతిపాదనలు చేశాం"అని రేవంత్ పేర్కొన్నారు. రాష్ట్రంలో రానున్న రోజుల్లో నిర్మించతలపెట్టిన ప్రతి పారిశ్రామిక పార్కులో 20 శాతం ప్లాట్లు ఎంఎస్ఎంఈల కోసం రిజర్వు చేయనున్నట్లు రేవంత్ వివరించారు. వచ్చే 5 ఏళ్లలో ప్రతి జిల్లాలో ఒక పారిశ్రామిక పార్కు ఏర్పాటు చేయబోతున్నామని, అలాగే ఓఆర్ఆర్, ట్రిపులార్ మధ్య 10 పారిశ్రామిక పార్కులను ప్రభుత్వం నిర్మించబోతున్నట్లు చెప్పారు.10 పార్కులలో 5 ఎంఎస్ఎంఈలు ఉంటాయని.. వీటిలోని ప్రతి ఎంఎస్ఎంఈ పార్కులో 5 శాతం ప్లాట్లు మహిళా పారిశ్రామిక వేత్తలకు 15 శాతం ప్లాట్లు ఎస్సీ, ఎస్టీ పారిశ్రామిక వేత్తలకు రిజర్వ్ చేయనున్నట్లు వివరించారు. అలాగే ఎంఎస్ఎంఈలను సమర్థవంతంగా అమలుపరిచి నిర్వహణ, పర్యవేక్షణ కోసం ఉన్నతస్థాయి స్టీరింగ్ కమిటీ ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు

**వన్ ట్రిలియన్ ఎకానమీనే సీఎం సంకల్పం: మంత్రి శ్రీధర్ బాబు** తెలంగాణ ఆవిర్భావం తర్వాత తొలిసారి ఎంఎస్ఎంఈల పాలసీని విడుదల చేసినట్లు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు. "రాబోయే కాలంలో ఎంఎస్ఎంఈల్లో సాంకేతికతను వాడుకోవాలి. ఎంఎస్ఎంఈలను కాపాడుకోవాలని రాహుల్ గాంధీ కోరారు. ఎక్కువ స్థాయిలో ఉపాధి కల్పిస్తున్న రంగం ఎంఎస్ఎంఈలు. ఈ పరిశ్రమలకు చెందిన 120 మంది ప్రముఖుల నుంచి సలహాలు, సూచనలు తీసుకున్నాం. హైదరాబాద్‌తోపాటు ఇతర జిల్లాలు సమానంగా అభివృద్ధి చెందాలన్నదే మా ప్రభుత్వ విధానం. మన రాష్ట్రం వన్ ట్రిలియన్ ఎకానమీ చేరుకోవాలని సీఎం సంకల్పించారు. పారిశ్రామిక పార్కులను అభివృద్ధి చేస్తాం. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో మౌలిక వసతులతో ఫ్లాట్ ఫ్యాక్టరీస్ ఏర్పాటు చేస్తాం. కొత్తగా క్లస్టర్లను ఏర్పాటు చేస్తున్నాం. కేంద్రం నుంచి ఆర్థిక సాయం పొందేందుకు సాంప్రదాయ, ప్రత్యామ్నాయం మార్గాలు చూశాం. సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు ఆర్థిక పురోభివృద్ధిలో ఎంతో కీలక పాత్ర పోషిస్తాయి. రాష్ట్రం నుంచి అంతర్జాతీయ స్థాయిలో ఎగుమతులు జరిగేలా అందుబాటులోకి తీసుకొచ్చాం" అని తెలిపారు.

**రాహుల్ ఆలోచనతోనే కొత్త పాలసీ: భట్టి** "రాహుల్ గాంధీ ఆలోచనలతోనే ఎంఎస్ఎంఈ నూతన పాలసీ తీసుకొచ్చాం. చాలా రాష్ట్రాల్లో ఎంఎస్ఎంఈలు మూతపడ్డాయి. ఇక్కడ ఇతర రాష్ట్రాలకు విభిన్నంగా రూపొందించారు. ఎంఎస్ఎంఈ పాలసీ రూపొందించిన శ్రీధర్ బాబుకు ధన్యవాదాలు. ఆర్థిక వ్యవస్థ పటిష్ఠత కోసం ఎంఎస్ఎఈలు కీలకం. దేశ జీడీపీకి, రాష్ట్ర జీడీపీకి ఎంఎస్ఎంఈ ఎంతో తోడ్పడుతుంది. దాదాపు రూ. 80వేల కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు బహుళ జాతి కంపెనీలు ముందుకు వచ్చాయి. భారీ పరిశ్రమలకు ఎంఎస్ఎంఈల నుంచి పలు ఉత్పత్తులు ఎగుమతి అవుతాయి" అని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క వెల్లడించారు.



# బీఆర్ఎస్ కార్యాలయాన్ని కూల్చేయండి

● నల్గొండలోని పార్టీ కార్యాలయాన్ని కూల్చేయాలని హైకోర్టు ఆదేశం
● కూల్చివేతలకు 15 రోజుల గడువు విధింపు
● బీఆర్ఎస్ కు రూ. 1 లక్ష జరిమానా



తెలంగాణ బ్యూరో(ప్రతినిధిః బీఆర్ఎస్ పార్టీకి తెలంగాణ హైకోర్టు పెద్ద షాకిచ్చింది. నల్గొండలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని కూల్చేయాలని ఆదేశించింది. కూల్చివేతలకు 15 రోజుల గడువు కూడా విధించింది. పూర్తి వివరాల్లోకి వెళ్తే... నల్గొండలో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని ఎలాంటి అనుమతులు లేకుండానే ప్రభుత్వ భూమిలో నిర్మించారని... ఈ అక్రమ కట్టడాన్ని కూల్చివేయాలని మున్సిపల్ అధికారులను మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆదేశించారు. ఈ క్రమంలో బీఆర్ఎస్ కార్యాలయాన్ని కూల్చేందుకు మున్సిపల్ అధికారులు సిద్ధమయ్యారు. దీంతో, బీఆర్ఎస్ పార్టీ హైకోర్టును ఆశ్రయించింది. తమ కార్యాలయాన్ని రెగ్యులరైజ్ చేసే విధంగా మున్సిపల్ అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని హైకోర్టును బీఆర్ఎస్ కోరింది. పిటిషన్ ను విచారించిన హైకోర్టు... ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. పార్టీ ఆఫీస్ ను నిర్మించక ముందే అనుమతులు తీసుకోవాలని... కట్టిన తర్వాత ఎలా అనుమతి తీసుకుంటారని ప్రశ్నించింది. 15 రోజుల్లోగా పార్టీ కార్యాలయాన్ని కూల్చేయాలని మున్సిపల్ అధికారులను ఆదేశించింది. అంతేకాదు... బీఆర్ఎస్ పార్టీకి రూ. 1 లక్ష జరిమానా విధించింది.

# అటు రేవంత్.. ఇటు కేటీఆర్

● ఒకే వేదికపైకి రాజకీయ ప్రత్యర్థులు ● కాంగ్రెస్ వర్సెస్ బీఆర్ఎస్.. పేలుతున్న మాటల తూటాలు
● సీతారాం ఏచూరి సంస్మరణ సభ వేదికను పంచుకోనున్నారా



తెలంగాణ బ్యూరో(ప్రతినిధిః కాంగ్రెస్ వర్సెస్ బీఆర్ఎస్.. మాటల తూటాలు ఎలా పేలుతాయో మనం ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు.. వార్ వన్ సైడ్ కాదు.. టూ సైడ్.. అనేలా ఉంటాయి.. ఇక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ సవాళ్లు ఎలా ఉంటాయో ఇంకా చెప్పాల్సిన పనే ఉండదు.. ప్రస్తుతం వాళ్లిద్దరి మధ్యనే మాటల యుద్ధం తీవ్రస్థాయిలో కొనసాగుతోంది.. ఏ విషయం పైనేనా.. వాళ్లిద్దరూ హోరాహోరీగా సవాళ్లు చేసుకుంటుంటారు.. ప్రస్తుతం కేటీఆర్, రేవంత్ రెడ్డి మధ్య మాటల యుద్ధం తీవ్ర స్థాయికి చేరుకుంది. ఒకరిపై ఒకరు విపరీతమైన భాషలో విరుచుపడుతున్నారు. ప్రతిరోజు ఇద్దరి మధ్య ట్వీట్ల వార్ కూడా నడుస్తుంది. అసెంబ్లీలోనూ అదే కొట్లాట.. రాజకీయంగానే అదే పోట్లాట.. రాజకీయంగా రెండు విభిన్న పార్టీలు రాష్ట్రంలో అధికార ప్రతిపక్ష పార్టీలు.. ఇటు ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి, అటు ప్రతిపక్ష పార్టీ నేతగా కేటీఆర్.. డైలీ ఏదో ఒక విషయంపై స్పందిస్తుంటారు. గతంలో కంటే రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయినప్పటి నుంచి ఇద్దరి మధ్య తీవ్ర రాజకీయ యుద్ధం నడుస్తుంది. అలాంటి పరిస్థితుల్లో ఇప్పుడు ఇద్దరూ.. ఒకే వేదికను పంచుకోనున్నారు. ఇదే ఇప్పుడు తెలంగాణ రాజకీయాల్లో ఆసక్తి రేపుతుంది. అదేంటి..? ఇద్దరూ ఒకే వేదికపై వస్తారా..? ఈ క్రమంలో ఇద్దరూ పలకరించుకుంటారా? ఒకరికొకరు షేక్ హ్యాండ్ ఇచ్చుకుంటారా? అనేది అందరిలోనూ ఆసక్తి రేపుతోంది.. అయితే.. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత కేసీఆర్ ఆసుపత్రిలో ఉండగా వెళ్లి పరామర్శించారు. ఆ సందర్భంలో కేటీఆర్ స్వయంగా ఆసుపత్రిలో దగ్గరుండి తీసుకెళ్లారు. ఇద్దరు ఆప్యాయంగానే మాట్లాడుకున్నారు. కానీ అప్పటికి ఇప్పటికీ పరిస్థితి వేరు.. ఇలాంటి పరిస్థితుల్లో వామపక్ష పార్టీ సీపీఎం నిర్వహించే సీతారాం ఏచూరి సంస్మరణ సభలో ఇద్దరూ వేదికపై కనిపించనున్నారు. సెప్టెంబర్ 21న వామపక్ష దిగ్గజం, సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శి స్వర్గీయ సీతారాం ఏచూరి సంస్మరణ సభ ఉంది. ఆయన తెలుగు వ్యక్తి కావడంతో హైదరాబాదులో ఆ పార్టీ సంస్మరణ సభను ఏర్పాటు చేసింది. ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం ఇటు సీఎం రేవంత్ రెడ్డిని అటు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇద్దరినీ ఆహ్వానించారు. రాజకీయ పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని.. సీతారాం ఏచూరి గౌరవాన్ని దృష్టిలో పెట్టుకొని ఇద్దరు కచ్చితంగా హాజరయ్యే అవకాశం ఉంది. ఒకే వేదికపై ఇద్దరు రాజకీయ బద్ధ శత్రువులు కూర్చోనున్నారు. సమావేశం ఏదైనా ఇద్దరు ఒకరినొకరు ఎలా పలకరించుకుంటారు అనేది ఇప్పుడు అందరిలో ఆసక్తి నెలకొంది

# దళితులపై ఇంత కర్కశత్వమా..?

● ఆ బిడ్డలే కాంగ్రెస్ సర్కార్‌కు ఘోరి కడుతరు.
● మంత్రి జూపల్లిపై కేటీఆర్ ఫైర్



తెలంగాణ బ్యూరో(ప్రతినిధిః దళితులపై చిర్రుబుర్రులాడిన ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావుపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. కొల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని జటప్రోల్ గ్రామంలోని సమీకృత గురుకుల పాఠశాల భవనం కోసం దళితుల భూమిని కాంగ్రెస్ ప్రభుత్వం ఎంచుకుంది. ఈ నేపథ్యంలో అన్యాయంగా మా భూమిని తీసుకోవద్దని న్యాయం చేయండని వచ్చిన దళితులపై ఇంత కర్కశత్వం ప్రదర్శిస్తారా..? అని కేటీఆర్ మండిపడ్డారు. బాధిత దళిత బిడ్డలు మీ భూములు ఇవ్వాలని అడగలేదు.. వారికి గతంలో ఇచ్చిన భూములను తీసుకోకుండా న్యాయం చేయండని మాత్రమే అడిగారు. అంత మాత్రాన నోరు మూయ్ అంటూ సెక్యూరిటీని పెట్టి పంపిస్తారా? ఇందిరమ్మ రాజ్యంలో దళితులకు న్యాయం చేయరా%ొ%? అణిచివేత ఎక్కువైతే తిరుగుబాటు మొదలవుతుందన్న సహజ సూత్రాన్ని మర్చిపోకండి%ొ% ఆ దళిత బిడ్డలే మీ కాంగ్రెస్ ప్రభుత్వానికి ఘోరి కడుతరు అని జూపల్లి కృష్ణారావును కేటీఆర్ హెచ్చరించారు. మంగళవారం సదరు స్థలాన్ని పరిశీలించేందుకు మంత్రి జూపల్లి రాగా, సర్వే నంబర్ 508లో ఎనిమిది ఎకరాల భూమిని నాటి జటప్రోల్ సంస్థానాధీశులు రాజా జగన్నాథరావు తమకు ఇచ్చారని దళితులు కిష్టన్న, పెంటయ్య, బాలయ్య, బాలపీరు, సంగమయ్య, శేషమ్మ, శాలయ్య, బాలయ్య తెలిపారు. దీంతో మంత్రి నోరు మూయండని బాధితులను బెదిరించారు. సెక్యూరిటీ వారిని అడ్డుకున్నారు. న్యాయం కోసం వస్తే పట్టించుకోలేదని దళితులు ఆవేదన వ్యక్తం చేశారు

# దడ పుట్టిస్తున్న హైడ్రా

● కూల్చివేతలపై వెనక్కి తగ్గని సర్కార్ ● సీఎం రేవంత్ మరోసారి కీలక వ్యాఖ్యలు
● అక్రమార్కులను వదిలేది లేదని హెచ్చరిక



తెలంగాణ బ్యూరో(ప్రతినిధిః హైదరాబాద్ మహానగరంలో, చుట్టు పక్కల ప్రాంతాల్లో చెరువులను, కుంటలను, నాలాలను కబ్జా చేసి అక్రమ నిర్మాణాలు చేపట్టిన వారిని తెలంగాణ ప్రభుత్వం వదలడం లేదు. ఇందు కోసం ఏర్పాటైన హైడ్రా పేరు వింటేనే ఇప్పుడు ఒక తెలంగాణ రాష్ట్రంలోనే కాదు.. ఏపీలోనూ తీవ్ర చర్చకు దారితీసింది. అక్రమార్కుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి. కొందరు ఇప్పటికే స్వతహాగా అక్రమ కట్టడాలను కూల్చివేస్తుండగా.. మరికొందరేమో కూల్చేందుకు సిద్ధమవుతున్నారు. హైడ్రా ఏర్పాటు నుంచి ఆ వ్యవస్థ ఎక్కడ కూడా ఎవరికి అదిరింది లేదు.. బెదిరింది లేదు. పేద, ధనిక, పొలిటికల్, సినీ రంగాలంటూ తేడాలు లేకుండా అందరి భరతం పడుతోంది. ఇప్పటికే వందలాది సంఖ్యలో నిర్మాణాలు కూల్చగా.. వెయ్యి ఎకరాలకు పైగా స్థలాన్ని రికవరీ చేశారు. దాంతో మెజార్టీ ప్రజల్లో సంతోషం వ్యక్తమవుతోంది. ముఖ్యంగా నగర ప్రజల్లో అయితే మరీను. ఏటా వర్షాకాలం వచ్చిందంటే భాగ్యనగరం వరదలతో ముంచెత్తుతోంది. లోతట్టు ప్రాంతాలు జలమయం అవుతున్నాయి. రోడ్లన్నీ మునిగిపోతున్నాయి. వరదలతో జనం అతలాకుతలం అవుతోంది. అయితే.. దీనికి ప్రధాన కారణం చెరువులు, కుంటలు, నాలాల కబ్జానేనని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భావించారు. అందుకే.. వాటిని కబ్జా నుంచి రక్షించి మహానగరాన్ని వరద ముప్పు నుంచి కాపాడాలని భావించారు. అందుకే హైడ్రా ఏర్పాటు చేశారు. హైడ్రా చిన్న వ్యవస్థగా ఏర్పాటైనప్పటికీ.. ముందు ముందు దానికి విశేష అధికారాలు అప్పజెప్పేందుకు ప్రభుత్వం సిద్ధం అవుతున్నట్లుగా తెలుస్తోంది. తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన హైడ్రా ప్రజల నుంచి సానుకూలంగా స్పందన వస్తున్నా.. పొలిటికల్ నుంచి మాత్రం విమర్శలు వస్తున్నాయి. బీఆర్ఎస్, బీజేపీ నేతలు విమర్శిస్తూ వస్తున్నారు. పేదల ఇళ్లు కూల్చడమే ప్రభుత్వ లక్ష్యమా అంటూ నిలదీస్తున్నారు. వారికి ముఖ్యమంత్రి రేవంత్ ఎప్పటికప్పుడు సమాధానాలు ఇస్తూ వస్తున్నారు. తాజాగా.. సెప్టెంబర్ 17 వేడుకల సందర్భంగానూ హైడ్రాపై సీఎం రేవంత్ కీలక వ్యాఖ్యలు చేశారు. సరస్సుల పరిరక్షణకు హైడ్రా పనిచేస్తుందని, హైడ్రాకు పూర్తిస్థాయి అధికారాలు అప్పగించేందుకు ప్రభుత్వం త్వరలో ఆర్డినెన్స్ తీసుకురానుందని చెప్పారు. ఒకప్పుడు సరస్సుల నగరంగా పిలిచే హైదరాబాద్ నగరం ఇప్పుడు వరదల నగరంగా మారడంపైనా ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. నగరం ఈ పరిస్థితికి చేరుకోవడానికి గత ప్రభుత్వమే కారణమని రేవంత్ విమర్శించారు. ఎన్ని అడ్డంకులు వచ్చినా అనధికార నిర్మాణాలపై హైడ్రా పని ఆగదు అని, కూల్చివేతలు తప్పవని స్పష్టం చేశారు. చెరువులు, కుంటలు, నాలాల, పర్యావరణ పునరుద్ధరణ కోసమే హైడ్రాను స్థాపించామని వెల్లడించారు. మరోవైపు.. హైడ్రాకు ఎలాంటి రాజకీయ కోణం లేదని కూడా స్పష్టం చేశారు. చాలా మంది పొలిటీషియన్లు, అక్రమార్కులు పేదలను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని, హైడ్రా లక్ష్యాన్ని నీరుగార్చేందుకు చూస్తున్నారని ఆరోపించారు. హైదరాబాద్ భవిష్యత్తుకు హైడ్రానే గ్యారంటీ అని, ఇది తన హామీ అని, ప్రజలు తమకు సహకారం అందించాలని రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు

# మోడీ వంద రోజుల పాలన ట్రైలర్ మాత్రమే

● బీజేపీ ఎంపీ డా.లక్ష్మణ్



తెలంగాణ బ్యూరో(ప్రతినిధి: ప్రధాని మోడీ వంద రోజుల పాలన ట్రైలర్ మాత్రమే అని బీజేపీ ఎంపీ లక్ష్మణ్ అన్నారు. వరసగా మూడు సార్లు బీసీ నేత ప్రధాని ఐన ఘనత మోడీకి దక్కిందన్నారు. దీనిని రాహుల్ గాంధీ, ఆయన కుటుంబం జీర్ణించుకోలేకపోతున్నారన్నారు. గత వందరోజుల్లోనే చారిత్రక, వికసిత భారత్ దిశగా నిర్ణయాలు తీసుకున్నారని తెలిపారు. ఆరు గ్యారంటీల పేరుతో మూడు రాష్ట్రాల్లో గెలిచిన కాంగ్రెస్ వంచిస్తోందన్నారు. వికసిత భారత్ సంకల్ప రోడ్ మ్యాప్ దిశగా మోడీ పాలన అన్నారు. వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేల రైతులకు పెద్ద పీట అని తెలిపారు. నేషనల్ హైవేలు, రైల్వే లైన్లు, ఓడ రేవులు నిర్మాణం వంద రోజుల్లో చేపట్టామన్నారు. 70 ఏళ్లు పైబడిన సీనియర్ సిటిజన్స్ కు అయుశ్మాన్ భారత్ వర్తింపు అని తెలిపారు. దేశవ్యాప్తంగా మెడికల్ కాలేజీలో 75 వేల సీట్లు పెంపు అన్నారు. పేపర్ లీకేజీ నివారణకు కొత్త చట్టం తీసుకొచ్చామని తెలిపారు. మోడీ ఈ వంద రోజుల పాలన ట్రైలర్ మాత్రమే అన్నారు. వంద రోజుల పాలనపై మేము చర్చకు సిద్ధం అన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ లతో డిబేట్ కు సిద్ధమని తెలిపా

# గాంధీ భవన్‌కు మంత్రులు రావాల్సిందే

● టీపీసీసీ చీఫ్ సరికొత్త నిర్ణయం ● వారానికి రెండు రోజులు వచ్చేలా ప్రణాళికలు



తెలంగాణ బ్యూరో(ప్రతినిధిః రాష్ట్ర మంత్రులకు సంబంధించి టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ సరికొత్త నిర్ణయం తీసుకున్నారు. ఇకపై వారానికి రెండు రోజులు మంత్రులు గాంధీభవన్‌కు వచ్చేలా ప్రణాళిక రూపొందించారు. ఆ మేరకు విధి విధానాలను, మంత్రుల షెడ్యూల్‌ను రూపొందించమని గాంధీ భవన్ సిబ్బందికి టీపీసీసీ చీఫ్ ఆదేశాలు జారీ చేశారు. టీపీసీసీ అధ్యక్షులుగా మహేష్ కుమార్ గౌడ్ పదవీ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా మంత్రులు ప్రతి వారంలో రెండుసార్లు గాంధీ భవన్ రావాలని ఆయన సూచించారు. ప్రతి బుధ, శుక్రవారాలలో ఒక్క మంత్రి.. గాంధీ భవన్‌కు రావాలని మహేష్ సూచించారు. వచ్చే శుక్రవారం నుంచి గాంధీ భవన్‌కు మంత్రుల రాక ప్రారంభంకానున్నట్లు టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ వెల్లడించారు. మరోవైపు... తెలంగాణ పీసీసీ చీఫ్‌గా బాధ్యతలు చేపట్టిన మహేష్ ముందు పెద్ద సవాలే ఉంది. త్వరలో రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు జరగనున్నాయి. తాము ప్రజా పాలనను అందిస్తున్నామని.. ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నామని కాంగ్రెస్ చెబుతోంది. మరోవైపు కాంగ్రెస్ పాలనపై ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ నేతలు దుమ్మెత్తిపోస్తున్న పరిస్థితి. ఈ నేపథ్యంలో త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలవడం మహేష్ ముందున్న అతిపెద్ద సవాల్‌గా చెప్పుకోవచ్చు. అలాగే కాంగ్రెస్ సీనియర్ నేత మహేష్ కుమార్‌కు అనుకోని వరంలా టీపీసీసీ చీఫ్ పదవి వరించింది. మహేష్‌కు నాలుగు దశాబ్దాలుగా పైగా కాంగ్రెస్ పార్టీతో అనుబంధం ఉంది. ఎలాంటి పదవులు ఆశించని వ్యక్తి ఆయన. అందరినీ కలుపుకుంటూ పోతూ అధిష్టానం తనకు అప్పగించిన పనులను చేసుకుంటూ వెళ్తుంటారు. ఈ క్రమంలో టీపీసీసీ చీఫ్‌గా మహేష్ కుమార్‌ను కాంగ్రెస్ అధిష్టానం ప్రకటించడంతో ఆయన ఆనందం వ్యక్తం చేశారు. తెలంగాణలో బీసీ ఓటర్లు ఎక్కువుగా ఉండటం.. ఈ మధ్య కాలంలో బీసీ నినాదం ఎక్కువ వినిపిస్తుండటంతో.. బీసీ సామాజిక వర్గానికి చెందిన మహేశ్ కుమార్ గౌడ్‌కు పీసీసీ పదవి దక్కింది

# తెలంగాణలో దంచికొట్టిన వానలు

● సాధారణం కంటే 34 శాతం అధికంగా వర్షపాతం నమోదు
● వెల్లడించిన వాతావరణ శాఖ అధికారులు



తెలంగాణ బ్యూరో(ప్రతినిధి: ఈ ఏడాది తెలంగాణలో వానలు దంచికొట్టాయి. నైరుతి రుతుపవనాల కాలంలో సాధారణం కంటే అధిక వర్షపాతం నమోదైనట్లు హైదరాబాద్ వాతావరణ శాఖ అధికారులు వెల్లడించారు. జూన్ 1 నుంచి సెప్టెంబర్ 17వ తేదీ వరకు 898.1 మి.మీ. వర్షపాతం నమోదైంది. జూన్ నుంచి సెప్టెంబర్ వరకు సాధారణంగా 668.6 మి.మీ. వర్షపాతం నమోదు కావాలి. కానీ 34 శాతం అధికంగా వర్షపాతం నమోదైనట్లు అధికారులు పేర్కొన్నారు. నైరుతి రుతుపవనాలు సాధారణంగా సెప్టెంబరు 17 నాటికి వాయువ్యం నుండి తిరోగమనం చెందుతాయి. ఈ నెలాఖరులో బంగాళాఖాతంలో మరో అల్పపీడనం కారణంగా సెప్టెంబర్ చివరి వరకు వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఇక వనపర్తి, నారాయణపేట, మహబూబ్‌నగర్, జోగులాంబ గద్వాల, నాగర్ కర్నూల్ జిల్లాలో 78 శాతం నుంచి 102 శాతం వరకు భారీ వర్షపాతం నమోదైంది. కామారెడ్డి, హనుమకొండ, యాదాద్రి భువనగిరి, కుమ్రంభీం ఆసిఫాబాద్, ఆదిలాబాద్, మంచిర్యాల జిల్లాల్లో సాధారణ వర్షపాతం నమోదు అయింది. మరో 21 జిల్లాల్లో 20 నుంచి 59 శాతం వరకు వర్షపాతం నమోదైంది. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో అత్యధికంగా 693.6 మి.మీ. వర్షపాతం నమోదైంది. సాధారణ వర్షపాతం 547.8 మి.మీ. పోల్చితే 27 శాతం అధికమని అధికారులు పేర్కొన్నారు. మొత్తంగా ఏడు జిల్లాల్లో సాధారణ వర్షపాతం నమోదు కాగా, ఐదు జిల్లాల్లో భారీగా వర్షపాతం నమోదైంది. 21 జిల్లాల్లో సాధారణం కంటే అత్యధిక వర్షపాతం నమోదైంది. ఈ జూన్ 1 నుంచి సెప్టెంబర్ 17 వరకు రాష్ట్రంలో సాధారణం కంటే 34 శాతం అధికంగా వర్షపాతం నమోదైంది


**తెలంగాణ ప్రభుత్వం**
నీటి పారుదల మరియు ఆయుకట్టు అభివృద్ధి శాఖ

**టెండరు ప్రకటన**

**టెండరు నోటీసు నెం. 6/SE & 8SE/2024 -25,** **తేది: 18-09-2024**
**పని పేరు:** సూర్యాపేట జిల్లా మద్దిరాల మండలం, మద్దిరాల గ్రామంలోని కొత్త చెరువు మరియు చందుపట్ల గ్రామంలోని పెద్ద చెరువు యొక్క యఫ్.డి.ఆర్ మరమత్తు పనుల గురించి బిడ్లను ఆహ్వానించడమైనది. **అంచనా విలువ:** రూ. 35.79 & 45.47 లక్షలు. టెండర్ స్వీకరించు చివరి తేది మరియు సమయం: 21-09-2024 మ॥ 3.00 గం॥ల వరకు. మిగతా వివరములకు http://tender.telangana.gov.in వెబ్‌సైట్ నందు చూడగలరు. సం/- యన్. శివ ధర్మతేజ, యం.ఇ., పర్యవేక్షక ఇంజనీర్, ఇరిగేషన్ సర్కిల్, సూర్యాపేట
DIPR.RO.No.4246-PP/CL/Advt/1/2024-25 , Dt: 18-09-2024

**GEETHANJALI**
**COLLEGE OF PHARMACY**
Estt : 2007
(Non-Minority Institution)
Approved by PCI and Affiliated by JNTUH
**ACCREDITED BY NBA (B.Pharmacy) & NAAC with A+**
Cheeryal (V), Keesara (M), Medchal Dist – 501 301
**Phone: 9959390412**

**Admission notification for M.Pharm & Pharm-D(PB) under 'B' Category Seats for the A.Y.2024-25**

| Branch | Ph, Analysis | Ph, Reg. Affairs | Ph.Ceutics | PB |
|---|---|---|---|---|
| Category 'B' Seats | 4 | 4 | 4 | 3 |

Applications are invited from eligible students. The candidates can apply trough offline with fee Rs.1000/- along with all certificates (Xerox). Last date for submitting the applications on or before 24-09-2024.Admissions will be made strictly as per guidelines of TSCHE, Tuition fee as per Fixed by TAFRC.

**- SECRETARY**

సూర్య
హైదరాబాద్
గురువారం
19 సెప్టెంబర్ 2024
4
సంపాదకీయం
editpage@suryaa.com

ప్రపంచవ్యాప్తంగా కేప్ టౌన్ నుంచి చెన్నై వరకు నగర ప్రజలు, గ్రామీణ భారతం, నగర మురికివాడలు తీవ్ర నీటి ఒత్తిడి(వాటర్ స్ట్రెస్)కి లోనవుతుండడం భవిష్యత్తు హెచ్చరికగా తీసుకోవాలని జల నిపుణులు సూచిస్తున్నారు. నీటి ఎద్దడితో ప్రజారోగ్యం, జీవనశైలి, వర్తక వ్యాపారాలు ప్రభావితం అవుతాయని గమనించాలి.ప్రపంచ వనరుల సంస్థ (వరల్డ్ రిసోర్సెస్ ఇనిస్టిట్యూట్) విడుదల చేసే 'అక్విడక్ట్ వాటర్ రిస్క్ అట్లాస్' వివరాల ప్రకారం ప్రపంచంలోని 4వ వంతు జనాభా కలిగిన 17 దేశాలు (ఇండియా, పాకిస్థాన్, సౌదీ, తుర్కమెనిస్థాన్, ఖతార్, ఇజ్రాయిల్, లెబనాన్, ఇరాన్, జోర్డాన్, లిబియా, కువైట్, ఇరిత్రియా, యూఏఈ, సాన్ మరీనో, బెహరేన్, ఒమన్ మరియు బోత్స్వానా) తీవ్ర నీటి ఒత్తిడికి గురి అవుతున్నాయని, అందులో ఇండియా 13వ ర్యాంకులో ఉందని తెలుస్తున్నది. ఈ 17

## 'నీటి ఒత్తిడి' అంచున ప్రపంచ మానవాళి..!

దేశాల్లోంచి 12 దేశాలు మిడిల్ ఈస్ట్, నార్థ్ ఆఫ్రికా ప్రాంతాల్లోనే ఉండడం గమనించారు. నీటి కొరత కలిగిన 17 ముఖ్య దేశాలతో పాటు మరో 44 దేశాలు కూడా నేడు నీటి ఎద్దడిని అనుభవిస్తున్నాయి. ప్రపంచ వనరుల సంస్థ 189 దేశాల్లో సర్వే నిర్వహించడం జరిగింది. తీవ్ర నీటి కొరత కలిగిన 17 దేశాల్లో 80 శాతం ఉపరితల, భూగర్భ జలాలు వ్యవసాయం, పరిశ్రమలు, మునిసిపాలిటీల త్రాగు నీటి వినియోగానికి మాత్రమే సరిపోతున్నది. నీటి ఎద్దడితో వాతావరణ ప్రతికూల మార్పులు ఏర్పడి కరువు పరిస్థితులు విషమంగా మారడం జరుగుతుంది. ప్రపంచ నీటి ఒత్తిడి సమస్యకు ఇవ్వాల్సిన ప్రాధాన్యత ఇవ్వక పోవడంతో భవిష్యత్తులో గొంతులు తడవడం కష్టంగా మారి, ఆహార అభద్రత, వలసలు, జీవవైవిధ్యం దెబ్బతినడం, పలు సంక్షోభాలకు దారి తీయడానికి మరెంతో సమయం పట్టదని అంచనా వేస్తున్నారు. నీటి ఒత్తిడికి ఆధునిక పరిష్కారాలు అన్వేషించని ఎడల ప్రపంచ జనుల సుఖజీవనం కష్టతరం, ఖరీదైనదిగా మారనుంది. ఇప్పటికే లీటర్ నీటికి కనీసం 20/- రూ?లకు పైగా వెచ్చించాల్సిన దుస్థితి వస్తున్నది. ఉత్తర భారతంలో, ముఖ్యంగా ఛండీఘర్, హర్యానా, రాజస్థాన్, పంజాబ్, ఢిల్లీ, యూపీ ప్రాంతాల్లో భూగర్భ జలాలు అడుగంటడం, 2019లో చెన్నై నగరం రైళ్ల ద్వారా నీటిని అందించే ప్రయత్నాలు చేయడం మనం ఇంకా మరువలేదు. 1990 - 2014 మధ్య ప్రతి ఏటా భూగర్భ జలాలు 8 సెంటీమీటర్లు లోతుల్లోకి వెళ్ళడం గమనించారు. నీటి ఒత్తిడి పెరిగితే సురక్షిత నీటికి కొరత, అనారోగ్యాలు, వాతావరణంలో ప్రతికూల మార్పులు, ప్రభుత్వ పాలనకు సవాళ్ళు, ఆర్థిక-సామాజిక మందగమనం, వలసదారుల సమస్య, పారిశ్రామిక తిరోగమనం, సాగు నీటి ఎద్దడి లాంటి అవలక్షణాలు కలుగుతాయి. గ్రామీణ భారతంలో భూగర్భ జలాలు తీవ్ర దోపిడికి గురి అవుతుండటంతో పర్యావరణవేత్తలు, బాధ్యతగల పౌరులు భయాందోళనలకు లోనవుతున్నారు. విచక్షణారహిత నీటి వినియోగం, కరువులు, వాతావరణ మార్పులతో నీటి డిమాండ్, సప్లై మధ్య అగాధం పెరుగుతోంది. 71 శాతం వ్యర్థపు నీటిని తిరిగి శుద్ధి చేసి సాగు, భూగర్భజలాలు పెరగడానికి ఉపయోగించడంలో అరబ్ ప్రాంతాలు ముందున్నాయి. నీటి ఒత్తిడి కలిగిన దేశాల జాబితాలో 16వ స్థానంలో ఉన్న ఒమన్ దేశంలో 100 శాతం వ్యర్థ నీటిని శుద్ధి చేయడం, 78 శాతం తిరిగి వాడడం జరుగుతున్నది. కరువులు, వరదలు, నీటి ఒత్తిడి సమస్యలతో భూగర్భ జలాల లభ్యత ఆధారపడి ఉంటాయి. ఐరాస సుస్థిరాభివృద్ధి లక్ష్యాలు-6 ప్రకారం 2030 నాటికి సురక్షిత నీరు అందరికీ అందేలా ప్రణాళికలు కూడా వేయడం మనకు తెలుసు. ఢిల్లీ, చెన్నై, బెంగుళూరు, నాసిక్, హైదరాబాద్, జైపూర్, అహ్మదాబాద్, ఇండోర్ లాంటి అనేక భారత మహానగరాలు నేడు తీవ్ర నీటి కొరతతో సతమతం అవుతున్నాయని మనకు విధితమే. సూరత్, గ్వాలియర్, జబల్పూర్ లాంటి నగరాల్లో 'రెయిన్ వాటర్ హార్వెస్టింగ్' వ్యవస్థ కలిగి ఉండే గృహాలకు ఇంటి పన్నులో అధిక రాయితీ ఇవ్వడం జరుగుతున్నది. నీటి ఒత్తిడి సమస్య గంభీరతను గుర్తించిన కేంద్ర ప్రభుత్వం 'జల శక్తి మంత్రిత్వశాఖ'ను కూడా ఏర్పాటు చేయడం ముదావహం. దేశంలోని 17.87 కోట్ల గ్రామీణ గృహాల్లో 3.27 గృహాలకు (18 శాతం) మాత్రమే సురక్షిత నల్లా నీరు లభిస్తున్నది. ఢిల్లీలో ప్రతి ఇంటికి నెలకు 20,000 లీటర్ల నీటిని ఉచితంగా, అదనంగా వాడుకున్న నీటికి మాసానికి రూ: 28/- వసూలు చేయడం జరుగుతున్నది. బాత్ టబ్ స్నానానికి ప్రతి సారి 370 లీటర్లు, షవర్ బాత్ స్నానానికి 70 లీటర్ల నీరు అవసరం అవుతుంది.వర్షపు నీరు, ఉపరితల జలం, భూగర్భ జలాలను ప్రణాళికాబద్ధంగా పరిరక్షించుకుంటూ నీటి ఒత్తిడిని జయించే కృషి చేయాలి. నీటి పరిరక్షణ పట్ల ప్రజలను అవగాహన కల్పించడం, జీవనశైలిని మార్చు కోవడం, వ్యర్థాల్ని తగ్గిస్తూ నీటిని మితంగా వాడటం, వర్షపు నీటిని ఒడిసి పట్టడం, రీసైకిల్ చేయడం, ఆధునిక సాగు పద్ధతులను వాడటం, వాటర్షెడ్ నిర్మాణాలు చేపట్టడం, నవ్య విధానాలను అన్వేషించడం, బకెట్ మగ్గులతోనే స్నానం చేయడం, కాలుష్యాలను తగ్గించడం, జనాభా నియంత్రణ లాంటి చర్యలతో నీటి ఒత్తిడిని జయించే ప్రయత్నాలు చేయాలి. పపంచ దేశాల్లో నీటి ఒత్తిడితో మానవ మనుగడ ప్రమాదంలోకి నెట్టబడినపుడు 'నీటి కోసం యుద్ధాలు' జరిగే అవకాశాలు రావచ్చని నిపుణులు అభిప్రాయ పడుతున్నారు. సకల జీవరాసుల ఉనికికి ప్రాణ వాయువుతో పాటు నీరు కనీస ప్రాణాధార అవసరాలు అయినాయి. అలాంటి నీటి మూల్యాన్ని గమనిస్తూ, ప్రతి ఒక్కరు నీటి పరిరక్షణ యజ్ఞంలో తమ వంతు కర్తవ్యాన్ని నిర్వహించడానికి కంకణబద్ధులు కావాలని కోరుకుందాం.

# విగ్రహాల చుట్టు తెలంగాణ రాజకీయం




**● తెలంగాణ తల్లికి పదేళ్ల ద్రోహం నిజమేనా? ● కేసీఆర్ చేతకానితనం వల్లే ప్రస్తుత పరిస్థితులని కాంగ్రెస్ ● తెలంగాణా తల్లి విగ్రహం ఉండాల్సిన చోట రాజీవ్ విగ్రహం ఏర్పాటు అని బీఆర్ఎస్ ● తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటుకు పదేళ్లు చాలదా అని సీఎం రేవంత్ ● సచివాలయం ఎదురుగా రాజీవ్ విగ్రహం పెట్టిన చోట కెసిఆర్ విగ్రహానికి రిజర్వ్ చేసుకున్నారా అని సీఎం ● ఢిల్లీ మెప్పుకోసం రాజీవ్ గాంధీ విగ్రహం పెడుతున్నారు అంటున్న కేటీఆర్ ● రాజీవ్ గాంధీ విగ్రహాన్ని గాంధీభవన్ కు తరలిస్తామని కేటీఆర్ ● సెంటిమెంట్ రెచ్చగొట్టే విధంగా కాంగ్రెస్ బిఆర్ఎస్‌లు**

**విద్య వెంకట్ తెలంగాణ బ్యూరో**
**9391618181**

ప్రస్తుతం రాష్ట్రంలో సెంటిమెంటు రాజకీయం కొనసాగుతోంది. తెలంగాణ తల్లి విగ్రహం అని ఒకరు రాజీవ్ గాంధీ విగ్రహం అని మరి ఒకరు విగ్రహ రాజకీయంతో రాష్ట్ర రాజకీయాల్లో వేడి పుట్టిస్తున్నారు. అధికార విపక్షాల మధ్య జరుగుతున్న ఈ గొడవ ఎటువైపు దారితీస్తుందో ఎవరికి పొలిటికల్ మైలేజ్ వస్తుందో ప్రశ్నార్థకంగా మారింది. ఒకవైపు స్థానిక సంస్థల ఎన్నికలు మరోవైపు బీసీ రిజర్వేషన్ల రగడ నేపథ్యంలో విగ్రహ రాజకీయంతో తెలంగాణ రాష్ట్ర రాజకీయాలు వేడెక్కుతున్నాయి. తాజా రాజకీయ పరిణామాలను చూసిన తర్వాత కచ్చితంగా బీఆర్ఎస్ చేతకానితనమే అని సందేహం లేకుండా చెప్పచ్చు. విషయం ఏమిటంటే సచివాలయం ముందు సోమవారం రేవంత్ రెడ్డి మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ 15 అడుగుల కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించారు. 1500 కిలోల కంచుతో తయారు చేసిన ఈ విగ్రహం ఆవిష్కరణ కార్యక్రమంలో మంత్రులు, పీసీసీ కొత్త అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, ప్రజాప్రతినిధులు, సీనియర్ నేతలంతా హాజరయ్యారు. ఇదివరకే కాకుండా ఇపుడు కూడా రాజీవ్ విగ్రహం ఆవిష్కరణపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నానా రచ్చ చేశారు. తెలంగాణా తల్లి విగ్రహం ఏర్పాటుచేయాల్సిన చోట రాజీవ్ విగ్రహం ఏర్పాటుచేసినందుకు నిరసనగా రాష్ట్రవ్యాప్తంగా మంగళవారం బీఆర్ఎస్ నిరసనలు తెలపాలని కేటీఆర్ పిలుపిచ్చారు. మరి కేటీఆర్ పిలుపుకు బీఆర్ఎస్ లో ఎంతమంది స్పందించారో తెలీదు. ఇక్కడ గమనించాల్సిన విషయం ఏమిటంటే రాజీవ్ విగ్రహం ఆవిష్కరణ సందర్భంగా రేవంత్ చేసిన వ్యాఖ్యలు కేటీఆర్ బెదిరింపులు, నిరసన పిలుపు కాదు. కేసీఆర్ చేతకానితనం వల్లే తెలంగాణా తల్లి విగ్రహం ఉండాల్సిన చోట రాజీవ్ విగ్రహం ఉందన్నది వాస్తవం. ఎలాగంటే సచివాలయం నిర్మాణ పనుల్లో తెలుగుతల్లి విగ్రహం ఉండటం పనులకు ఆటంకం కలిగిస్తోందని కేసీఆర్ తెలుగుతల్లి విగ్రహాన్ని తీయించేశారు. నిజానికి తెలుగుతల్లి విగ్రహానికి సచివాలయం నిర్మాణపనులకు ఎలాంటి సంబంధంలేదనే ఆరోపణలు అప్పట్లోనే వచ్చాయి. అయినా సరే ఆరోపణలను లెక్కచేయకుండా తెలుగుతల్లి విగ్రహాన్ని తీయించేశారు. తెలుగుతల్లి విగ్రహాన్ని తీయించేసిన చోట తెలంగాణాతల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేయబోతున్నట్లు ప్రకటించారు. కొంతకాలానికి తెలంగాణా తల్లి విగ్రహం తయారీ కూడా పూర్తయ్యింది. కొత్త సచివాలయం నిర్మాణం అయిపోయి ప్రారంభోత్సవం కూడా జరిగిపోయింది. తర్వాత సచివాలయంకు ఎదురుగా అమరజ్యోతి నిర్మాణం కూడా అయిపోయి, ప్రారంభోత్సవం కూడా అయిపోయింది. మరి రెండింటికి మధ్యలో తీసేసిన తెలుగుతల్లి విగ్రహం ప్రాంతంలో తెలంగాణా తల్లి విగ్రహాన్ని కేసీఆర్ ఎందుకు ఏర్పాటుచేయలేదు ? దాదాపు ఏడాదిపాటు తెలంగాణా తల్లి విగ్రహం ఏర్పాటుచేస్తామన్న ప్రాంతాన్ని కేసీఆర్ ఖాళీగానే ఉంచేశారు. కొత్త సచివాలయం, అమరజ్యోతి నిర్మాణాలు పూర్తియిపోయాయి కాబట్టి తెలంగాణాతల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేయమని తెలంగాణా వాదులు మొత్తుకున్నా కేసీఆర్ పట్టించుకోలేదు.
తెలంగాణాతల్లి విగ్రహం ఏర్పాటు విషయంలో కేసీఆర్ మనసులో ఏముందో తెలీదు కాని తర్వాత జరిగిన ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓడిపోయి రేవంత్ నేతృత్వంలోని కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. తెలుగుతల్లి విగ్రహాన్ని తీయించేసిన ప్రాంతంలో రాజీవ్ విగ్రహాన్ని ఏర్పాటు చేయబోతున్నట్లు రేవంత్ ప్రకటించగానే కేటీఆర్ ఏదేదో మాట్లాడారు. రాజీవ్ విగ్రహాన్ని తీసి పారేస్తామని నానా రచ్చచేశారు. ఒక వైపు మాటల యుద్ధం జరుగుతుండగానే సోమవారం సచివాలయం-అమరజ్యోతికి మధ్యలో ఖాళీగా ఉన్న ప్రాంతంలో కాంగ్రెస్ ప్రభుత్వం రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఏర్పాటుచేసింది. దానిపై కేటీఆర్ మండిపోయి బీఆర్ఎస్ అధికారంలోకి రాగానే రాజీవ్ విగ్రహాన్ని భద్రంగా తీసి గాంధీభవన్ కు పంపిస్తామంటు చేసిన ప్రకటన రాజకీయ రచ్చకు దారితీసింది. ప్రతిపక్షంలో ఉన్న కేటీఆర్ రాజీవ్ విగ్రహం ఏర్పాటుకు వ్యతిరేకంగా మాట్లాడితే మరి అధికారంలో ఉన్న రేవంత్, మంత్రులు ఊరుకుంటారా ? కేటీఆర్ కు తగ్గట్లే ఘాటు సమాధానాలిస్తున్నారు. బీఆర్ఎస్ అధికారంలోకి వస్తుందా ? వచ్చిన తర్వాత అప్పుడు ఏమిచేస్తుంది ? చెప్పినట్లే రాజీవ్ విగ్రహాన్ని పీకేస్తుందా ? అన్నది ఇపుడు అనవసరం. ఇపుడు విషయం ఏమిటంటే అధికారంలో ఉండగానే కేసీఆర్ తెలంగాణాతల్లి విగ్రహాన్ని ఎందుకు ఏర్పాటు చేయలేదు ? అని. తెలుగుతల్లి విగ్రహాన్ని తీయించేసిన కేసీఆర్ అదే ప్రాంతంలో తెలంగాణాతల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేయించేసుంటే ఇపుడా ప్రాంతంలో రాజీవ్ గాంధీ విగ్రహం ఏర్పాటుకు రేవంత్ కు అవకాశం ఉండేది కాదు. తెలంగాణాతల్లి విగ్రహం ఏర్పాటు చేయాల్సిన ప్రాంతంలో రాజీవ్ విగ్రహం ఏర్పాటుచేసి తెలంగాణా అస్తిత్వాన్ని రేవంత్ దెబ్బ తీశారన్న ఆరోపణల్లో కూడా పసలేదు. ఎందుకంటే తెలంగాణాతల్లి విగ్రహాన్ని కేసీఆర్ సచివాలయం బయట ఏర్పాటు చేయాలని అనుకుంటే రేవంత్ తెలంగాణాతల్లి విగ్రహాన్ని సచివాలయంలోనే ఏర్పాటు చేశారు. రాజీవ్ విగ్రహం ఏర్పాటు కోసం తెలంగాణాతల్లి విగ్రహానికి రేవంత్ తక్కువేమీ చేయలేదు. కేసీఆర్ లాగ రేవంత్ కూడా తెలంగాణాతల్లి విగ్రహాన్ని ఎక్కడో మూలన పడేసుంటే అప్పుడు కేటీఆర్ తెలంగాణా సెంటిమెంటును ప్రయోగించినా ఉపయోగముండేది. రాజీవ్ విగ్రహానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎంత ప్రాధాన్యత ఇచ్చిందో తెలంగాణాతల్లి విగ్రహం ఏర్పాటుకు కూడా అంతే ప్రాధాన్యత ఇచ్చింది. రేవంత్ చేసిన పనివల్ల కేసీఆర్ చేతకానితనమే బయటపడింది. రాష్ట్ర సచివాలయం, తెలంగాణ అమర జ్యోతి మధ్యలో ఉండాల్సిన తెలంగాణ తల్లి విగ్రహం స్థానంలో కాంగ్రెస్ ప్రభుత్వం రాజీవ్ గాంధీ విగ్రహాన్ని పెట్టడంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది తెలంగాణ అస్తిత్వాన్ని తాకట్టు పెట్టే సిగ్గుమాలిన చర్య అంటూ మండిపడ్డారు. కాంగ్రెస్ సీఎం రేవంత్ రెడ్డి చర్యకు నిరసనగా రాష్ట్రంలోని అన్ని తెలంగాణ తల్లి విగ్రహాలకు పాలభిషేకాలు నిర్వహించాలని పార్టీ శ్రేణులకు కేటీఆర్ పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాజీవ్ గాంధీ విగ్రహాన్ని పెట్టుకోవాలనుకుంటే తమకు ఎలాంటి అభ్యంతరం లేదని.. కానీ తెలంగాణ తల్లి విగ్రహం పెట్టాల్సిన స్థలంలో రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేయటాన్ని తాము వ్యతిరేకిస్తున్నామని చెప్పారు. తెలంగాణ సచివాలయం, అమర జ్యోతి మధ్యలో తెలంగాణ తల్లి విగ్రహం ఉండాలని కేసీఆర్ 2023 జులైలోనే ఈ స్థలాన్ని ఎంపిక చేశారని కేటీఆర్ గుర్తు చేశారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం కుసంస్కారంతో తెలంగాణ ఉద్యమానికి సంబంధం లేని వ్యక్తి విగ్రహాన్ని ఆ స్థలంలో ఏర్పాటు చేసిందన్నారు. తాము అధికారంలోకి వచ్చిన వెంటనే తెలంగాణ తల్లి విగ్రహం కోసం కేటాయించిన ఆ స్థలంలో రాజీవ్ గాంధీ విగ్రహాన్ని తొలగిస్తామని కేటీఆర్ స్పష్టం చేశారు. సకల మర్యాదలతో రాజీవ్ గాంధీ విగ్రహాన్ని గాంధీ భవన్ కు తరలిస్తామని తేల్చి చెప్పారు. ఎట్టి పరిస్థితుల్లో తెలంగాణ తల్లి విగ్రహం కోసం ఏర్పాటు చేసిన స్థలంలో తెలంగాణ తల్లి విగ్రహం ఉండేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే తెలంగాణ ఆత్మగౌరవాన్ని తాకట్టు పెట్టి ఢిల్లీకి బానిసత్వం చేస్తారని తాము ముందునుంచే చెప్పామని కేటీఆర్ గుర్తు చేశారు. కేవలం ఢిల్లీ బాసుల మెప్పు కోసమే తెలంగాణను ఆత్మను తాకట్టు పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రజలు, తెలంగాణ మనో భావాల కన్నా కూడా కాంగ్రెస్ పార్టీ నాయకులకు ఢిల్లీ బాసుల మెప్పు పొందటమే ముఖ్యమైపోయిందని దుయ్యబట్టారు. రేవంత్ రెడ్డి చర్యను యావత్తు తెలంగాణ సమాజం చీదరించుకుంటున్న సిగ్గు లేకుండా తెలంగాణ తల్లిని అవమానిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ అస్తిత్వం, తెలంగాణ ప్రజల ప్రయోజనాల కన్నా కూడా కాంగ్రెస్ నాయకులకు స్వప్రయోజనాలే ముఖ్యమైపోయాయన్నారు. తెలంగాణ ఉద్యమకారులమంటూ గొప్పలు చెప్పుకునే కాంగ్రెస్ నాయకులంతా ఢిల్లీకి గులామ్ లేనని తేలిపోయిందన్నారు. తెలంగాణ ప్రజలా? ఢిల్లీ బాసులా? అంటే కాంగ్రెస్ నాయకులంతా ఢిల్లీ బాసులకే జీ హుజూర్ అంటారన్న విషయం మరోసారి స్పష్టమైందని కేటీఆర్ అన్నారు. తెలంగాణ అస్తితత్వం తో పెట్టుకున్న వాళ్లెవరు రాజకీయంగా బతికి బట్టకట్టలేదని ఈ సందర్భంగా కేటీఆర్ హెచ్చరించారు. తెలంగాణ అస్తిత్వం, తెలంగాణ ప్రయోజనాల విషయంలో బీఆర్ఎస్ మాత్రమే రాజీలేని పోరాటం చేస్తుందన్నారు. ఢిల్లీ బాసుల మెప్పు కోసం కాకుండా తెలంగాణ ప్రజల ప్రయోజనాల కోసం బీఆర్ఎస్ ముందు నిలబడుతుందన్నారు. కచ్చితంగా తెలంగాణకు బీఆర్ఎస్ శ్రీరామరక్షగా నిలుస్తుందని స్పష్టం చేశారు. కేటీఆర్ వ్యవహారం ఎలాగుందంటే చేతులు కాలిన తర్వాత ఆకులు పట్టుకున్నట్లుంది. ఇదిలా ఉండగా రాష్ట్ర సచివాలయం, తెలంగాణ అమర జ్యోతి మధ్యలో ఉండాల్సిన తెలంగాణ తల్లి విగ్రహం స్థానంలో కాంగ్రెస్ ప్రభుత్వం రాజీవ్ గాంధీ విగ్రహాన్ని పెట్టడంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది తెలంగాణ అస్తిత్వాన్ని తాకట్టు పెట్టే సిగ్గుమాలిన చర్య అంటూ మండిపడ్డారు. కాంగ్రెస్ సీఎం రేవంత్ రెడ్డి చర్యకు నిరసనగా రాష్ట్రంలోని అన్ని తెలంగాణ తల్లి విగ్రహాలకు పాలభిషేకాలు నిర్వహించాలని పార్టీ శ్రేణులకు కేటీఆర్ పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాజీవ్ గాంధీ విగ్రహాన్ని పెట్టుకోవాలనుకుంటే తమకు ఎలాంటి అభ్యంతరం లేదని.. కానీ తెలంగాణ తల్లి విగ్రహం పెట్టాల్సిన స్థలంలో రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేయటాన్ని తాము వ్యతిరేకిస్తున్నామని చెప్పారు. తెలంగాణ సచివాలయం, అమర జ్యోతి మధ్యలో తెలంగాణ తల్లి విగ్రహం ఉండాలని కేసీఆర్ 2023 జులైలోనే ఈ స్థలాన్ని ఎంపిక చేశారని కేటీఆర్ గుర్తు చేశారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం కుసంస్కారంతో తెలంగాణ ఉద్యమానికి సంబంధం లేని వ్యక్తి విగ్రహాన్ని ఆ స్థలంలో ఏర్పాటు చేసిందన్నారు. తాము అధికారంలోకి వచ్చిన వెంటనే తెలంగాణ తల్లి విగ్రహం కోసం కేటాయించిన ఆ స్థలంలో రాజీవ్ గాంధీ విగ్రహాన్ని తొలగిస్తామని కేటీఆర్ స్పష్టం చేశారు. సకల మర్యాదలతో రాజీవ్ గాంధీ విగ్రహాన్ని గాంధీ భవన్ కు తరలిస్తామని తేల్చి చెప్పారు. ఎట్టి పరిస్థితుల్లో తెలంగాణ తల్లి విగ్రహం కోసం ఏర్పాటు చేసిన స్థలంలో తెలంగాణ తల్లి విగ్రహం ఉండేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే తెలంగాణ ఆత్మగౌరవాన్ని తాకట్టు పెట్టి ఢిల్లీకి బానిసత్వం చేస్తారని తాము ముందునుంచే చెప్పామని కేటీఆర్ గుర్తు చేశారు. కేవలం ఢిల్లీ బాసుల మెప్పు కోసమే తెలంగాణను ఆత్మను తాకట్టు పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రజలు, తెలంగాణ మనో భావాల కన్నా కూడా కాంగ్రెస్ పార్టీ నాయకులకు ఢిల్లీ బాసుల మెప్పు పొందటమే ముఖ్యమైపోయిందని దుయ్యబట్టారు. రేవంత్ రెడ్డి చర్యను యావత్తు తెలంగాణ సమాజం చీదరించుకుంటున్న సిగ్గు లేకుండా తెలంగాణ తల్లిని అవమానిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ అస్తిత్వం, తెలంగాణ ప్రజల ప్రయోజనాల కన్నా కూడా కాంగ్రెస్ నాయకులకు స్వప్రయోజనాలే ముఖ్యమైపోయాయన్నారు. తెలంగాణ ఉద్యమకారులమంటూ గొప్పలు చెప్పుకునే కాంగ్రెస్ నాయకులంతా ఢిల్లీకి గులామ్ లేనని తేలిపోయిందన్నారు. తెలంగాణ ప్రజలా? ఢిల్లీ బాసులా? అంటే కాంగ్రెస్ నాయకులంతా ఢిల్లీ బాసులకే జీ హుజూర్ అంటారన్న విషయం మరోసారి స్పష్టమైందని కేటీఆర్ అన్నారు. తెలంగాణ అస్తితత్వం తో పెట్టుకున్న వాళ్లెవరు రాజకీయంగా బతికి బట్టకట్టలేదని ఈ సందర్భంగా కేటీఆర్ హెచ్చరించారు. తెలంగాణ అస్తిత్వం, తెలంగాణ ప్రయోజనాల విషయంలో బీఆర్ఎస్ మాత్రమే రాజీలేని పోరాటం చేస్తుందన్నారు. ఢిల్లీ బాసుల మెప్పు కోసం కాకుండా తెలంగాణ ప్రజల ప్రయోజనాల కోసం బీఆర్ఎస్ ముందు నిలబడుతుందన్నారు. కచ్చితంగా తెలంగాణకు బీఆర్ఎస్ శ్రీరామరక్షగా నిలుస్తుందని స్పష్టం చేశారు. మొత్తానికి అధికార విపక్ష మధ్య సెంటిమెంట్ రాజకీయం రాష్ట్రంలో నెలకొంది అని చెప్పాలి.

# ఇది సీజే లౌకికమా! -మోదీ లౌక్యమా?

**● ప్రధానమంత్రి సడన్ గా భారత సుప్రీం కోర్ట్ ప్రధాన న్యాయమూర్తి ఇంటికి వెళ్ళారు ● సుప్రీం కోర్ట్ ప్రధాన న్యాయమూర్తి ఇంట్లో మోదీ భక్తి శ్రద్ధలతో పాల్గొని హారతి సమర్పించారు ● ప్రధానిమంత్రి పదవిలో ఉండి కూడా బహాటంగా ఈ రాజ్యాంగ సంప్రదాయాలను, పద్ధతులను, నియమాలను ఉల్లంఘించారు ● ఈ సంఘటనకు సంబంధించి ఓ వీడియో వైరల్**



**డాక్టర్. కోలాహలం రామ్ కిశోర్**
**9849328496**

ప్రధానమంత్రి నరేంద్రమోడీ సడన్ గా భారత సుప్రీం కోర్ట్ ప్రధాన న్యాయమూర్తి ఇంటికి వెళ్ళారు.ఇది భారత దేశ చరిత్రలో నూతన ఘట్టం.గతంలో ఎప్పుడూ ఇలా జరగలేదు.సుప్రీం కోర్ట్ ప్రధాన న్యాయమూర్తి ఇంట్లో జరిగే వినాయకుని పూజా కార్యక్రమంలో మోదీ భక్తి శ్రద్ధలతో పాల్గొని హారతి సమర్పించారు. బహుశా ఇది పూర్తిగా వారి వ్యక్తిగత వ్యవహారంకావచ్చు. కానీ భారత ప్రజలు అలా భావించడం లేదు. రాజ్యాంగ స్ఫూర్తికి వ్యతిరేకం కూడా! వారు ఇరువురూ బాధ్యత గల అత్యంతున్నత రాజ్యాంగ పదవుల్లో ఉన్నారన్న విషయం వారు ఇరువురూ మరిచారా!?. ఈ సంఘటనకు సంబంధించి ఓ వీడియో వైరల్ అయింది.ఇది ఏలా జరిగింది? విచారించి చూస్తే... ఈ వీడియోనూ, మరికొన్ని ఫొటోలను స్వయంగా ప్రధానమంత్రి మోదీనే సోషల్ మీడియాలో పోస్ట్ చేశారన్న విషయం తెలిసి జాతి జనులు నెవ్వెరపోయారు.ఇలా సోషల్ మీడియాలో పెట్టడం మోదీకి ఎంతవరకు సబబుగా తోచింది? ప్రజలకు ఏమని సందేశం ఇస్తున్నారు? జెస్టిస్ చంద్రచూడ్ ఇంటికి మోదీ అతిథిగా వెళ్ళారా? అభ్యాగతునిగా వెళ్ళారా? అన్నది ఇంతవరకు తెలియరాలేదు.ఇది వారి వ్యక్తిగత అంశం గా భావించలేము.ఇద్దరికీ మత విశ్వాసాలు ఉంటే ఉండవచ్చు. అది వారి స్వవిషయం.దానికి ఎవరికీ అభ్యంతరం ఉండవలసిన పని లేదు. కానీ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా చంద్రచూడ్ కి రాజ్యాంగ పరిరక్షణ బాధ్యత కూడా ఉందనే విషయం మరువలేం.ఇది ఆయన మత విశ్వాసాలకన్నా రాజ్యాంగ నియమాలు,సంప్రదాయాలు ఎన్నోరెట్లు ఉన్నతమైనవి.రాష్ట్రపతి,ప్రధాన మంత్రి,న్యాయమూర్తులు,స్పీకర్లు మొదలైన రాజ్యాంగ బాధ్యతలు నిర్వహించే వారు తమ వ్యక్తిగత వీడియోలను,ఫొటోలను ఇలా పబ్లిక్ గా సోషల్ మీడియా మాధ్యమాల్లో తమకు తాము వైరల్ చేసుకోరు. ఇలాంటి ప్రవర్తన వారి గౌరవాన్ని తగ్గిస్తుంది. ఒక రకంగా ఇది బహిరంగ రాజ్యాంగ ఉల్లంఘనే అవుతుంది.ఎందుకంటే న్యాయ వ్యవస్థ వారి ప్రవర్తనా పరిధి ఏమిటో ఖచ్చితంగా నిర్వహించింది.రాజ్యాంగం నియమాలు, సంప్రదాయాలు పాటించి ప్రజలకు ఆదర్శంగా నిలవవలసిన వారే కట్టుతప్పితే ఏలా? పార్లమెంట్, కార్య నిర్వాహక శాఖ,న్యాయశాఖ వ్యవస్థల విధులు,వాటి పరిధులు రాజ్యాంగంలో స్పష్టంగా నిర్వచించబడి ఉన్నాయి. ఒకరి పరిధిలో మరొకరు జోక్యం చేసుకోకుండా... స్వేచ్ఛగా, స్వతంత్రంగా పనిచేయాలి.మన సెక్యులర్ రాజ్య వ్యవస్థలో వ్యక్తిగత జీవితానికి,పబ్లిక్ జీవితానికి స్పష్టమైన విభజన రేఖ ఉంది. వాటిని కలగాపులగం చేయరాదు. దీన్ని ఎవరు,ఎప్పుడు హద్దు దాటినా తప్పు..తప్పేగానీ...ఎప్పుడూ ఒప్పు కాదు. మన వ్యక్తిగత,పబ్లిక్ ప్రవర్తనలు సమాజానికి తప్పుడు సంకేతాలు ఇవ్వరాదు. సాధారణంగా సుప్రీంకోర్టులో విచారణకు వచ్చే కేసుల్లో ఎక్కువ భాగం ప్రభుత్వానికి సంబంధించినవి,రాజకీయ సంబంధమైనవే అయిఉంటాయి. అందుకని పాలన విగాధిపతి అయిన ప్రధాన మంత్రి, న్యాయ విభాగాధిపతి అయిన చీఫ్ జెస్టిస్ ఇంటికి వెళ్ళడం అంత సబబుగా ఉండదు. పైగా ఆక్షేపణీయం కూడా! వీరి ప్రయివేట్ కలయికలు, సమావేశాలు ప్రజలలో అనుమానాలు తలెత్తేలా ఉండకూడదు.మోదీ ప్రధానిమంత్రి పదవిలో ఉండి కూడా బహాటంగా ఈ రాజ్యాంగ సంప్రదాయాలను, పద్ధతులను, నియమాలను గతంలో కూడా ఉల్లంఘించిన సందర్భాలు ఉన్నాయి. ఉదాహరణకు అయోధ్యలో రామ మందిరం సంప్రోక్షణ సందర్భంలో మోదీజీ పూజారి అవతారం ఎత్తారు.అసలు ఆలయ పూజారి ప్రేక్షకపాత్ర వహించాడు.లౌకిక రాజ్యంలో ప్రధాని ప్రవర్తనను హిందూ మతోద్ధారకులు శ్రీ శంకరానంద స్వామీజీలే తప్పు పట్టారు. ఎవరి పని వారు చేయాలి అని కూడా వారు ఆక్షేపించారు.స్వయంగా ప్రధాన మంత్రి ... ప్రధాన న్యాయమూర్తి ఇంటికి వెళ్లి గణేశునికి హారతి పట్టడం. అదికూడా వీడియో తీసి స్వయంగా పబ్లిక్ లో పెట్టడం జనాలకు ఎబ్బెట్టుగా ఉంది.ఇలా లౌకిక రాజ్యంలో ప్రధాని మోదీ ప్రవర్తన సహేతుకంగా లేదు.దీన్ని రేపు ప్రజలు ఏలా చూస్తారో...ఏలా... స్వీకరిస్తారో కాలమే నిర్ణయిస్తుంది. జెస్టిస్ చంద్రచూడ్ మరో రెండు నెలల్లో ప్రధాన న్యాయమూర్తిగా పదవీ విరమణ చేయాల్సి ఉంది. ఈ దశలో మోడీ ఆయన ఇంటికి వెళ్లడం అంటే ప్రజలకు అనేక అనుమానాలు కలగక మానవు. ఇప్పటికే శివసేన ఉద్ధవ్ ఠాక్రే వర్గానికి చెందిన సంజయ్ రౌత్,ప్రముఖ న్యాయ కోవిదుడు కపిల్ సిబల్ మొదలైన వారు తమ ఆక్షేపణలు తెలిపారు.రానున్న నవంబర్ లోగా మహారాష్ట్ర శాసనసభ ఎన్నికలు జరగవలసిన ఈ తరుణంలో ...శివ సేనకు సంబంధించిన తుది తీర్పులు రావాల్సి ఉన్న ఈ సందర్భంలో ఈ పర్యటనా పర్యవసానం ఎక్కటికి దారితీస్తుందో. ఏది ఏమైనా మన అత్యున్నత న్యాయవ్యవస్థ నిష్పాక్షికతపై ప్రజలకు అచెంచల విశ్వాసం ఉంది. ఆ నమ్మకాన్ని నిలబెట్టవలసిన బాధ్యత అందరిది.

# జమిలీ ఎన్నికల వల్ల ప్రయోజనాలు ఉన్నాయా?

**● ఎప్పటి నుంచో కోరుకుంటున్న జమిలి ఎన్నికలకు మార్గం సుగమం అయింది ● ఈ కమిటీ కొన్ని నెలల పాటు సమగ్రంగా అధ్యయనం చేసి.. నరేంద్ర మోదీ సర్కార్‌కు గతంలోనే ఒక నివేదికను పంపించింది ● ఒకే దేశం ఒకే ఎన్నిక. 2014 లో అధికారంలోకి వచ్చినప్పటి నుంచి అప్పుడప్పుడు బీజేపీ నేతలు చెబుతున్న అంశం ● ఈ ఒకే దేశం ఒకే ఎన్నిక అమల్లోకి తీసుకురావడం అంత తేలికైన విషయం కాదని రాజకీయ విశ్లేషకులు**



**ఎక్కులూరి నాగార్జున్ రెడ్డి**
**9032042014**

ఒకే దేశం ఒకే ఎన్నికకు సంబంధించి కీలక ముందడుగు పడింది. బీజేపీ మేనిఫెస్టోలోని కీలక అంశం, నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం.. ఎప్పటి నుంచో కోరుకుంటున్న జమిలి ఎన్నికలకు మార్గం సుగమం అయింది. దేశంలో జమిలి ఎన్నికలు నిర్వహించేందుకు అధ్యయనం చేయాలని కేంద్ర ప్రభుత్వం.. మాజీ రాష్ట్రపతి రామ్నాథ్ కోవింద్ నేతృత్వంలో ఒక కమిటీని నియమించింది. ఈ కమిటీ కొన్ని నెలల పాటు సమగ్రంగా అధ్యయనం చేసి.. నరేంద్ర మోదీ సర్కార్కు గతంలోనే ఒక నివేదికను పంపించింది. తాజాగా ఆ వన్ నేషన్ వన్ ఎలక్షన్కు సంబంధించి రామ్ నాథ్ కోవింద్ కమిటీ ఇచ్చిన నివేదికకు.. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర కేబినెట్ ఆమోద ముద్ర వేసింది. రానున్న శీతాకాల సమావేశాల్లో పార్లమెంటు ఉభయ సభల్లో బిల్లు ప్రవేశపెట్టనుంది. దీంతో జమిలీ ఎన్నికల వల్ల ప్రయోజనాలు ఏంటానే విషయం చర్చగా మారింది. ఒకే దేశం ఒకే ఎన్నిక. 2014 లో అధికారంలోకి వచ్చినప్పటి నుంచి అప్పుడప్పుడు బీజేపీ నేతలు చెబుతున్న అంశం. ఈ క్రమంలోనే దేశంలోని ఎన్నికల నిర్వహణలో సమూల మార్పులు తీసుకువచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం యోచిస్తున్నట్లు రాజకీయ వర్గాల్లో జోరుగా చర్చ జరుగుతోంది. అయితే ఈ జమిలీ ఎన్నికలు అంటే దేశవ్యాప్తంగా ఒకేసారి ఎన్నికలు తీసుకురావడం అంత తేలికైన పని కాదని కేంద్ర ప్రభుత్వానికి తెలియని విషయమేమీ కాదు. అయితే ఈ క్రమంలోనే సమావేశాల నిర్వహణ.. అదే సమయంలో ఒకే దేశం ఒకే ఎన్నికలపై పరిశీలనకు ఓ కమిటీని కూడా ఏర్పాటు చేయడం మరోసారి వార్తల్లో నిలిచింది. అయితే గతంలో దేశం మొత్తం ఒకేసారి ఎన్నికలు జరిగినా.. వివిధ కారణాలతో మార్పులు జరిగి ఒక్కోసారి ఒక్కో రాష్ట్రానికి ఎన్నికలు జరుగుతున్నాయి. దేశ వ్యాప్తంగా ఒకేసారి ఎన్నికలు జరగడమే జమిలీ ఎన్నికలు లేదా ఒకే దేశం ఒకే ఎన్నిక విధానం. దేశంలోని అన్ని రాష్ట్రాల్లోని అసెంబ్లీలతోపాటు లోక్సభకు కూడా ఒకే సమయంలో ఎన్నికలు జరుగుతాయి. ప్రస్తుతం లోక్సభ ఎన్నికలతోపాటు కొన్ని రాష్ట్రాల అసెంబ్లీలకు ఒకేసారి ఎన్నికలు నిర్వహిస్తున్నారు. మిగితా రాష్ట్రాల్లో వివిధ సమయాల్లో ఆయా శాసనసభలకు ఎన్నికలు జరుగుతున్నాయి.అయితే ఈ ఒకే దేశం ఒకే ఎన్నిక అమల్లోకి తీసుకురావడం అంత తేలికైన విషయం కాదని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. దీనికి సంబంధించిన బిల్లు పార్లమెంటులో ఆమోదం పొందాలంటే రాజ్యాంగ సవరణలు చేయాల్సిన అవసరం ఉందని చెబుతున్నారు. ఈ సవరణలకు లోక్సభలోని 543 స్థానాల్లో కనీసం 67 శాతం మంది సభ్యులు బిల్లుకు అనుకూలంగా ఓటు వేయాలి. అటు రాజ్యసభలోని 245 సీట్లలో 67 శాతం ఈ బిల్లును సమర్థించాల్సి ఉంటుంది. దీనికి అదనంగా దేశంలో ఉన్న రాష్ట్రాల్లో కనీసం సగం రాష్ట్రాల అసెంబ్లీలు ఈ ఒకే దేశం ఒకే ఎన్నిక బిల్లుకు ఆమోద ముద్ర వేయాల్సి ఉంటుంది. అంటే జమిలీ ఎన్నికల బిల్లు ఆమోదం పొందాలంటే 14 రాష్ట్రాలు ఈ బిల్లును సమర్థిస్తూ తీర్మానం చేయాల్సి ఉంటుంది. అయితే ప్రస్తుతం దేశంలోని 10 రాష్ట్రాల్లో బీజేపీ అధికారంలో ఉంది. ఇక బీజేపీకి మద్దతు ఇచ్చే పార్టీలు మరో 6 రాష్ట్రాల్లో పాలన చేస్తున్నాయి. లోక్సభలో ఎన్డీఏ కూటమికి దాదాపు 333 సీట్ల బలం ఉంది. 543 స్థానాలకు గానూ ఈ 333 సీట్లు అంటే 61శాతానికి సమానం.. అయితే మరో 6 శాతం ఓటింగ్ను సంపాదించడం ఎన్డీఏ కూటమికి కష్టమేనని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. ఇక అటు రాజ్యసభలో కేవలం 38 శాతం సీట్లు మాత్రమే ఎన్డీఏకు ఉండటంతో అసలు ఈ జమిలీ ఎన్నికల బిల్లు ఆమోదం పొందుతుందా అనేది ప్రశ్నార్థకంగా మారింది. రాష్ట్రాల అసెంబ్లీలకు, లోక్సభ ఎన్నికల కోసం కేంద్ర ప్రభుత్వం భారీగా ఖర్చులు చేస్తోంది. వేర్వేరు సమయాల్లో ఎన్నికలు నిర్వహించడం వల్లే భారీగా ఖర్చు పెట్టాల్సి ఉంటోందని కేంద్ర ప్రభుత్వం గుర్తించింది. ఇలా ప్రజా ధనం వృథా అవుతోందని దాన్ని అరికట్టేందుకే జమిలీ ఎన్నికలను తీసుకురావాల్సిన అవసరం ఉందనే వాదనలు వినిపిస్తున్నాయి. 2019 లో లోక్సభ ఎన్నికలకు కేంద్ర ప్రభుత్వం దాదాపు రూ. 10 వేల కోట్లు ఖర్చు చేసినట్లు అంచనాలు ఉన్నాయి. అదే సమయంలో ఒక్కో రాష్ట్రానికి సంబంధించిన ఎన్నికలను నిర్వహించేందుకు కేంద్ర ప్రభుత్వం రూ.250 కోట్ల నుంచి రూ.500 కోట్ల దాకా వెచ్చిస్తోంది. వీటికి తోడు ఎన్నికల సందర్భంగా రాజకీయ పార్టీలు చేసే ఖర్చు కూడా లెక్కపెడితే ఆశ్చర్యపోవాల్సిందే. 2019 లోక్సభ ఎన్నికలకు అన్ని పార్టీలు కలిపి దాదాపు రూ.60 వేల కోట్లు ఖర్చు చేశాయని అప్పట్లో సెంటర్ ఫర్ మీడియా స్టడీస్ అనే సంస్థ తెలిపింది. దీంతో భారత దేశ చరిత్రలోనే 2019 లోక్సభ ఎన్నికలు అత్యంత ఖరీదైన ఎన్నికలుగా నిలిచాయి. లోక్సభ, అసెంబ్లీలకు కలిపి దేశం మొత్తం ఒకేసారి ఎన్నికలు నిర్వహిస్తే.. భారీగా ప్రభుత్వ ధనం వృథా తగ్గి.. ఖర్చులు కలిసి వస్తాయని కేంద్ర ప్రభుత్వం భావిస్తోంది. దీంతో పాటు ప్రభుత్వ అధికార యంత్రాంగాన్ని కూడా సమర్థవంతంగా ఉపయోగించుకునే అవకాశం ఉంటుందనే వాదనలు వినిపిస్తున్నాయి. సాధారణంగా అధికారులు ఎన్నికల విధుల్లో పూర్తిగా నిమగ్నమై ఉంటే పరిపాలనపై ప్రభావం పడుతుంది.. అందుకే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఎన్నికలు ఒకేసారి నిర్వహిస్తే.. సమయం ఆదాతో పాటు రెండుసార్లు ఎన్నికలు జరగకుండా వారు పరిపాలనపై దృష్టి పెట్టడానికి అవకాశం ఉంటుంది. దీంతో పాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాల అమలుకు తరచూ ఎన్నికల కోడ్ అడ్డంకిగా మారడం కూడా తగ్గుతుంది. ఒకేసారి ఎన్నికలు నిర్వహించడం వల్ల ఓటర్లు ఒకేసారి వచ్చి ఓటింగ్ వేయడం వల్ల పోలింగ్ శాతం కూడా పెరుగుతుందని లా కమిషన్ వెల్లడించింది. అయితే ఈ జమిలీ ఎన్నికలు నిర్వహించాలంటే ముందుగా కొన్ని రాజ్యాంగ సవరణలు చేయాల్సి ఉంటుంది. ప్రజా ప్రాతినిధ్య చట్టం సహా ఇతర పార్లమెంటరీ ప్రొసీజర్లను కూడా సవరించాల్సి ఉంటుంది. దీని కోసం రాష్ట్రాల అంగీకారం కూడా కావాల్సి ఉంటుంది. ఒకే దేశం ఒకే ఎన్నిక అమల్లోకి వస్తే ప్రచారంలో జాతీయ అంశాలే అధిక ప్రాధాన్యత కలిగి ఉండి.. స్థానిక అంశాలు, సమస్యలు కనిపించకుండా పోతాయని ప్రాంతీయ పార్టీలు తీవ్రంగా భయపడుతున్నాయి. దీనికి తోడు ఎన్నికల ఖర్చులో కూడా జాతీయ పార్టీలతో ప్రాంతీయ పార్టీలు పోటీపడాల్సి రావడం మరింత ఇబ్బందిగా ఉంటుందని భావిస్తున్నాయి. అయితే 2015లో నిర్వహించిన ఓ సర్వే ప్రకారం.. దేశంలో జమిలి ఎన్నికలు నిర్వహిస్తే 77 శాతం మంది ప్రజలు ఒకే పార్టీ లేదా కూటమికి ఓటు వేయనున్నారని తేలింది. అసెంబ్లీకి పార్లమెంట్కు వేర్వేరుగా నిర్వహిస్తే ఒకే పార్టీని ఎన్నుకొనే అవకాశాలు 61శాతానికి తగ్గినట్లు వెల్లడైంది. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత 1967 వరకు దేశంలోని అన్ని రాష్ట్రాలకు, లోక్సభకు ఒకేసారి ఎన్నికలు జరిగేవి. ఆ తర్వాత కొన్ని రాష్ట్రాల అసెంబ్లీలు రద్దుకావడం, 1970 లో ఏడాది ముందే లోక్సభ రద్దు చేయడంతో ఈ విధానం మారిపోయింది. అయితే 1983 లో ఎన్నికల కమిషన్ మరోసారి జమిలీ ఎన్నికల ప్రతిపాదనను తెరపైకి తెచ్చినా.. ప్రభుత్వం ఆసక్తి చూపలేదు. 1999 లో లా కమిషన్ నివేదిక ఒకే దేశం ఒకే ఎన్నిక విధానాన్ని లేవనెత్తినా అది ఆచరణలోకి రాలేదు. 2016 లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ జమిలీ ఎన్నికల ఆలోచనను ప్రతిపాదించగా.. 2017 లో నీతి ఆయోగ్ కసరత్తు చేసింది. 2019 లో ఈ అంశంపై వివిధ పార్టీల నేతలతో ప్రధాని మోదీ సమావేశం ఏర్పాటు చేయగా.. కాంగ్రెస్ సహా చాలా ప్రతిపక్షాలు హాజరు కాలేదు. అయితే 2022 లో జమిలీ ఎన్నికల నిర్వహణకు తాము సిద్ధమేనని సీఈసీ సుశీల్ చంద్ర ప్రకటించారు. 2022 డిసెంబర్లో జమిలీ ఎన్నికలపై లాకమిషన్ వివిధ పార్టీలు, ఈసీ, అధికారులు, విద్యావేత్తలు, నిపుణుల అభిప్రాయాలను ఆహ్వానించింది.

**పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ : suryaeditpage@gmail.com**

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

# సరికొత్త గరిష్ఠాలను తాకిన నిఫ్టీ, సెన్సెక్స్

**లాభాల స్వీకరణతో నష్టాలతో ముగిసిన సూచీలు**

ముంబై : దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు స్వల్ప నష్టాల్లో ముగిశాయి. వడ్డీ రేట్లపై నిర్ణయం తీసుకొనేందుకు అమెరికా ఫెడరల్ రిజర్వ్ సమావేశమైన నేపథ్యంలో మదుపర్లు అప్రమత్తం కావడంతో సూచీలు ఉదయం ఫ్లాట్గా ప్రారంభమయ్యాయి. ఆ తర్వాత పెట్టుబడులు పెరగడంతో సూచీలు సరికొత్త గరిష్ఠాలను తాకాయి. అయితే మధ్యాహ్నం నుంచి ఐటీ, ఎనర్జీ స్టాక్స్లో అమ్మకాల ఒత్తిడితో నష్టాల్లోకి జారుకున్నాయి. సెన్సెక్స్ ఉదయం 83,037.13 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 82,700.63) స్వల్ప లాభంతో ప్రారంభమైంది. కాసేపట్లోనే సూచీలు రాణించడంతో సరికొత్త గరిష్ఠాలను తాకింది. గరిష్ఠాల వద్ద లాభాల స్వీకరణతో చివరకు నష్టాల్లో ముగిసింది. ఇంట్రాడేలో 83,326.38 వద్ద సరికొత్త గరిష్ఠాన్ని తాకింది. చివరికి 131.43 పాయింట్ల నష్టంతో 82,948.23 వద్ద ముగిసింది. నిఫ్టీ 25,482.20 వద్ద గరిష్ఠాన్ని తాకింది. చివరకు 41 పాయింట్లు కోల్పోయి 25,377.55 వద్ద స్థిరపడింది. సెన్సెక్స్-30లో టీసీఎస్, ఇన్ఫోసిస్, టెక్మహీంద్రా, హెచ్సీఎల్ టెక్, సన్ఫార్మా, టాటాస్టీల్, టాటా మోటార్స్, టైటాన్, ఏషియన్ పెయింట్స్, జేఎస్డబ్ల్యూ స్టీల్, పవర్గ్రిడ్ కార్పొరేషన్, రిలయన్స్, మారుతీ సుజుకీ, ఎన్టీపీసీ, భారతీఎయిర్టెల్ షేర్లు నష్టపోయాయి. బజాజ్ఫైనాన్స్, బజాజ్ ఫిన్సర్వ్, నెస్లే ఇండియా, ఐసీఐసీఐ బ్యాంక్, హెచ్డీఎఫ్సీ బ్యాంక్, ఎస్బీఐ, ఎల్అండ్టీ షేర్లు లాభపడ్డాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 72.66 డాలర్లు, బంగారం ఔన్సు ధర 2,598.80 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.



## నెక్సా ఇఫా టెక్నికల్ అవార్డుల విజేతలు వీళ్లే




సౌత్ ఇండియన్ సినిమా వేడుక ఇఫా ఉత్సవం 2024, లో తన టెక్నికల్ అవార్డుల విజేతలను ప్రకటించనుంది, ఇది భారతీయ సినిమా వేడుకలో ఒక చరిత్రాత్మక మైలురాయిగా నిలువనుంది. దక్షిణ భారతీయ సినిమాల అద్భుత ప్రతిభను మరియు వైవిధ్యాన్ని ప్రదర్శించడానికి సన్నద్ధంగా, గౌరవనీయులైన షేక్ నహయాన్ బిన్ ముబారక్ అల్ నహయాన్ (సహన మరియు సహజీవన మంత్రిత్వ శాఖ) అద్వర్యం లో, అబుధా సాంస్కృతికబీ మరియు పర్యాటక విభాగం మరియు మిరాల్ భాగస్వామ్యంతో, నెక్సా ఇఫాఉత్సవం 2024 ఈ సెప్టెంబర్ 27న దక్షిణ సినీబీఐ, అబుధాలో అబుధాలో ఉన్న విభిన్న ప్రతిభను, శక్తిని విస్తృతంగా ప్రదర్శిస్తుంది. తమిళం, తెలుగు, మలయాళం మరియు కన్నడ చిత్ర పరిశ్రమలపై దృష్టి సారించి, దక్షిణ భారత సినిమా సాధించిన విజయాలను జరుపుకుంటోంది: నెక్సా ఇఫా ఉత్సవం 2024 సాంకేతిక వర్గం విజేతలు:

సినిమాటోగ్రఫీ: తమిళం ఎరవి వర్మన్ఎ చిత్రం పొన్నియిన్ సెల్వన్ పార్ట్ - 2
స్క్రీన్ ప్లే: తమిళం ఎఆల్ఫ్రెడ్ ప్రకాష్, విఘ్నేష్ రాజాఎ చిత్రం పోర్ తోజిల్
డైలాగ్స్: తెలుగుఎమహేష్ బాబు పిఎ చిత్రం మిస్. శెట్టి మిస్టర్ పోలిశెట్టి
ఎడిటింగ్: తెలుగుఎ ఉజ్వల్ కులకర్ణి ఎ చిత్రం సాలార్: పార్ట్ 1 -ఎక్స్ ఫైర్
కొరియోగ్రఫీ: తెలుగు ఎప్రేమ్ రక్షిత్ మాస్టర్ ఎ చిత్రం దసరా ఎ చమ్కీలా ఏంజిలేసి
ప్రొడక్షన్ డిజైన్: తమిళంఎతోట తరణి ఎ చిత్రం పొన్నియిన్ సెల్వన్ పార్ట్ - 2
బ్యాక్గ్రౌండ్ స్కోర్:తమిళం ఎఏఆర్. రెహమాన్ చిత్రం పొన్నియిన్ సెల్వన్ పార్ట్ - 2
స్పెషల్ ఎఫెక్ట్స్ (విజువల్)ఎ మలయాళం ఎమైండ్స్టెయిన్ స్టూడియోస్ఎచిత్రం 2018: ఎవరీ వన్ ఈజ్ ఏ హీరో
ఇఫాఫెస్టివల్ తేదీలు ఎసెప్టెంబర్ 27 -29, 2024, యాస్ ఐలాండ్, అబుదాబి
సెప్టెంబర్ 27 శుక్రవారం ఎ ఇఫా ఉత్సవం 2024- నాలుగు వైభవోపేతమైన దక్షిణ భారత చలనచిత్ర పరిశ్రమలు- తమిళం, తెలుగు, మలయాళం మరియు కన్నడ చిత్ర పరిశ్రమలను పురస్కరించుకుంటుంది.
సెప్టెంబర్ 28 శనివారం ఎ ఇఫా అవార్డులు
సెప్టెంబర్ 29 ఆదివారం ఎ ఇఫా రాక్స్ ఎ ఇన్విటేషన్ ద్వారా మాత్రమే

ఇఫా ఫెస్టివల్ 2024 ఆదివారం, సెప్టెంబరు 29న ముగుస్తుంది, ఇఫా రాక్స్-ఒక చిక్, ఇద్దరు శక్తివంతమైన మరియు ప్రతిభావంతులైన సిద్ధాంత చతుర్వేది మరియు అభిషేక్ బెనర్జీ ద్వారా స్టైలిష్గా హోస్ట్ చేయబడింది. ఈ గ్రాండ్ ఫినాలే ఈవెంట్లో సంగీతం, గ్లామర్ మరియు స్టార్ పవర్ యొక్క ఎలెక్ట్రిఫయింగ్ బ్లెండ్, టాప్ టాలెంట్స్ మరియు భారతీయ సినిమా ఆర్టిస్ట్రీని సెలబ్రేట్ చేస్తుంది. ఈ పరిశ్రమ యొక్క ట్రైల్బ్లేజర్ల ని గౌరవిస్తుంది మరియు సాంకేతిక నైపుణ్యాన్ని ప్రదర్శిస్తుంది, ఇఫాఫెస్టివల్ 2024 మహోత్సవాన్ని అబుదాబిలోని యాస్ ఐలాండ్లో అద్భుతమైన ముగింపు కార్యక్రమం జరగనుంది.

## గ్లోబల్ నెట్వర్క్ మైండ్స్పేస్ ఆర్ఈఐటి అంచనా



హైదరాబాద్ : మైండ్స్పేస్ బిజినెస్ పార్క్స ఆర్ఈఐటి , భారతదేశంలోని నాలుగు కీలక కార్యాలయ మార్కెట్లలో ఉన్న క్వాలిటీ గ్రేడ్ ఏ ఆఫీస్ పోర్ట్ఫోలియో యజమాని మరియు డెవలపర్, గ్లోబల్తో తన భాగస్వామ్యాన్ని ప్రకటించింది. నెట్వర్క్ ఫర్ జీరో ప్రపంచంలోని ప్రధాన స్వతంత్ర నికర సున్నా ధృవీకరణ సంస్థ. పర్యావరణ సుస్థిరతకు మైండ్స్పేస్ ఆర్ఈఐటి అంకితభావంలో ఈ భాగస్వామ్యం ఒక ప్రధాన మైలురాయిని సూచిస్తుంది, 2042 నాటికి మొత్తం పోర్ట్ఫోలియోను నికర జీరోగా ధృవీకరించే లక్ష్యంతో ముందుకు సాగుతుంది. మైండ్స్పేస్ ఆర్ఈఐటి సిఈఓ రమేష్ నాయర్ "జీరో కోసం గ్లోబల్ నెట్వర్క్తో భాగస్వామ్యం అనేది మా సుస్థిరత ప్రయాణంలో ఒక కీలక మైలురాయి. వారి స్వతంత్ర ధృవీకరణ మా లక్ష్యాలకు అనుగుణంగా ఉంటుంది మరియు నికర సున్నాకి మా ప్రయాణాన్ని వేగవంతం చేయడంలో మాకు సహాయపడుతుంది. ఈ భాగస్వామ్యం మా నిబద్ధతను బలపరుస్తుంది. మా నివాసితులు, వాటాదారులు మరియు కమ్యూనిటీలకు స్థిరమైన శ్రేష్ఠత కోసం మేము ఉద్గార తగ్గింపు మరియు పర్యావరణ సారథ్యంపై గణనీయమైన ప్రభావాన్ని చూపుతూ నికర శూన్య భవిష్యత్తు వైపు నడిపించడానికి సంతోషిస్తున్నామన్నారు.

## బెస్పోక్ టైలరింగ్ - ఫైన్ క్లాతింగ్ ఆరంభించినన పిఎన్ రావు



హైదరాబాద్ బెంగళూరుకు చెందిన 100 ఏళ్ల చరిత్ర మరియు వారసత్వం కలిగిన ఫ్యాషన్ బ్రాండ్, దేశంలోనే అత్యుత్తమ పురుషుల సూట్ మేకర్ పిఎన్ రావు తెలంగాణలోని అత్యున్నత ఫ్యాషన్ నగరమైన హైదరాబాద్లో తన ఫ్లాగ్షిప్ స్టోర్ ప్రారంభించింది. సుసంపన్నమైన జూబ్లీ హిల్స్ లో పిఎన్ రావు స్టోర్ దక్షిణ భారతదేశంలో సంస్థకు 8వ స్టోర్ కాగా ఈ ప్రాంతం అంతటా దాని కార్యకలాపాలను విస్తరించడంలో ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుంది. ఈ స్టోర్ను మచ్చేందర్ పిషి , పార్టనర్ పిఎన్ రావు, సంస్థ రెండవ తరం వ్యాపారవేత్త కేతన్ పిషి, పార్టనర్, పిఎన్ రావు మరియు మూడవ తరం వ్యాపారవేత్త నవీన్ పిషి, పార్టనర్, పిఎన్ రావు ప్రారంభించారు. పిఎన్ రావు భాగస్వామి, కేతన్ పిషి మాట్లాడుతూ, " తెలంగాణ లో అభివృద్ధి చెందుతున్న యువత మరియు నాణ్యత పట్ల అత్యున్నత స్పృహ కలిగిన జనాభాతో శక్తివంతమైన, ఫ్యాషన్ స్పృహ కలిగిన నగరం హైదరాబాద్. ఈ నగరానికి పిఎన్ రావు వంటి స్టోర్ అవసరం. మేము హైదరాబాద్ మరియు తెలంగాణ జనాభా అవసరాలను తీర్చడానికి సరైన సమయంలో స్టోర్ ప్రారంభించడం పట్ల సంతోషిస్తున్నాము. దేశంలో ఎక్కువ మంది ఇష్టపడే పురుషుల సూట్ బ్రాండ్గా తనకంటూ ఒక సముచిత స్థానాన్ని పిఎన్ రావు ఏర్పరచుకుంది. హైదరాబాద్లో తమ కార్యకలాపాలు ప్రారంభించటంతో , నగరంలో తన ఉనికిని చాటుకోవడానికి పిఎన్ రావు సిద్ధంగా ఉంది, నాణ్యతను కోరుకునే ప్రజల అవసరాలను తీర్చటం తో పాటుగా త్వరలో వారికి ఇష్టమైనదిగా ఉద్భవించనుంది. నగరంలోకి పిఎన్ రావు ప్రవేశం సమయానుకూలంగా ఉండటంతో పాటుగా మరియు వ్యూహాత్మకమైనది, ఇది రెడీ టు వేర్ వస్త్రాలు మరియు అసాధారణమైన నాణ్యతతో చక్కదనంను సజావుగా మిళితం చేసే క్లాసిక్ బెస్పోక్ టైలరింగ్కు పెరుగుతున్న డిమాండ్ను తీర్చనుంది" అని అన్నారు.

## ఎంపోకెట్లో5,000ఉద్యోగ అవకాశాలు

భారతదేశంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న డిజిటల్ లెండింగ్ యాప్లలో ఒకటైన ఎం పోకెట్ 2024-25 ఆర్థిక ఏడాదిలో 5,000 కంటే ఎక్కువ కొత్త ఉద్యోగ అవకాశాలను సృష్టించడం ద్వారా తన వర్క్ఫోర్స్ను విస్తరించే ప్రణాళికలను ప్రకటించింది. ఆర్థిక సేవలు మరియు కెరీర్ అవకాశాలు రెండింటి ద్వారా భారతదేశ యువతను అభివృద్ధి చేయడం మరియు సాధికారత కల్పించడంలో కంపెనీ నిబద్ధతను ఇది ప్రతిబింబిస్తుంది. 2,300 కంటే ఎక్కువ మంది పూర్తి-సమయ ఉద్యోగుల ప్రస్తుత వర్క్ఫోర్స్తో, ఎం పోకెట్సాంకేతికత, ఉత్పత్తి అభివృద్ధి, డేటా అనలిటిక్స్ మరియు కస్టమర్ అనుభవం వంటి కీలక రంగాలపై దృష్టి సారిస్తుంది. రిక్రూట్మెంట్ ప్లాన్ల గురించి వివరిస్తూ, ఎం పోకెట్ వ్యవస్థాపకుడు మరియు సిఈఓ గౌరవ్ జలన్ మాట్లాడుతూ, "నేటి అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థ కేవలం ఉద్యోగ కల్పన కంటే ఎక్కువ డిమాండ్ చేస్తుందని మేము గ్రహించాముబీ మన యువత ఆకాంక్షలకు అనుగుణంగా అవకాశాలను రూపొందించడం అవసరం. ప్రతిభ మరియు ఆవిష్కరణలు కలిసే వాతావరణాన్ని సృష్టించడం ద్వారా ఈ పరివర్తనను నడపడానికి మేము అంకితభావంతో ఉన్నాము. %ఫూశీనివౌ% వద్ద, ప్రతి యువకుడికి సురక్షితమైన ఆర్థిక అవకాశాలు మరియు డిజిటల్ యుగంలో రాణించడానికి సాధనాలను అందించడమే మా లక్ష్యం. మా లక్ష్యం యొక్క గుండెలో యువత సాధికారత ఉంది మరియు మేము పెరుగుతున్న కొద్దీ, మా దృష్టి మరియు అంకితభావాన్ని పంచుకునే కొత్త బృంద సభ్యులను స్వాగతించడానికి మేము ఎదురుచూస్తున్నాము. కలిసి, ఇది మన విజయానికి మరియు భారతదేశ విస్తృత ఆర్థిక అభివృద్ధికి దోహదం చేస్తుందన్నారు.

# ఇసుజు మోటార్స్ డి-మేక్స్ కొత్త క్యాబ్-ఛాసిస్ వేరియంట్

చెన్నై: మన్నిక, విశ్వసనీయత మరియు ఉత్పాదకతకు ప్రసిద్ధి చెందిన ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి చెందిన ఇసుజు డి-మ్యాక్స్ పికప్ ఇప్పుడు వాణిజ్య వాహన విభాగంలోని కస్టమర్ల నిర్దిష్ట అవసరాలను తీర్చడానికి కొత్త క్యాబ్-ఛాసిస్ వేరియంట్లో అందుబాటులో ఉంటుంది. ఈ చర్యతో, ఇసుజు మోటార్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, భారతదేశంలో తన డి-మేక్స్వాణిజ్య పికప్ వాహన శ్రేణిని విస్తరించింది. కొత్త ఇసుజు డి-మేక్స్1.7 సింగిల్ క్యాబ్-ఛాసిస్ స్టడీ వేరియంట్, పెరిషబుల్స్, ఎఫ్ఎంసిజి, ఫుడ్ %డ% క్యాటరింగ్, లాస్ట్-మైల్ డెలివరీ మొదలైన వివిధ వ్యాపారాలలో లాంగ్ ట్రిప్లలో వెహికల్ అప్లికేషన్లను ఆపరేట్ చేసే కస్టమర్ల అవసరాలను తీరుస్తుంది. ఇప్పుడు వారి వ్యాపార అవసరాలకు సరిపోయే వారి స్వంత లోడ్ బాడీలను నిర్మించుకునే సౌలభ్యాన్ని కలిగి ఉన్నారు.

ఇసుజు మోటార్స్ ఇండియా డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్ టోరు కిషిమోటో మాట్లాడుతూ, "ఇసుజు డి-మాక్స్ పోర్ట్ఫోలియోలో కొత్త డి-మాక్స్ 1.7 క్యాబ్-ఛాసిస్ స్టడీ వేరియంట్ను పరిచయం చేయడంతో, మేము ఇప్పుడు అందిస్తున్నాము. మా కస్టమర్లు విభిన్న వ్యాపారాల నిర్దిష్ట అవసరాలను తీర్చడానికి, ఎంచుకోవడానికి ఉత్పత్తి ఎంపికల యొక్క సమగ్ర శ్రేణి. భారతదేశంలో అభివృద్ధి చెందుతున్న రవాణా అవసరాల కింద, ఆధునిక కస్టమర్లు తమ వ్యాపారానికి కీలకమైన ఉత్పాదకతను పెంచే బహుముఖ ప్రజ్ఞ మరియు పనితీరును అందించే నమ్మకమైన వాహనం కోసం వెతుకుతున్నారు. డి-మేక్స్ 1.7 క్యాబ్ చాసిస్ వేరియంట్ ఒక ఖచ్చితమైన ఎంపిక, ఇది కస్టమర్లకు వారి లోడ్-బాడీ కాన్ఫిగరేషన్ను ఎంచుకోవడానికి మరియు విలువను గరిష్టీకరించడానికి సౌలభ్యాన్ని



అందిస్తుంది. కమర్షియల్ వెహికల్ పిక్-అప్ సెగ్మెంట్లో మా ప్రస్తుత ఉత్పత్తి సమర్పణలకు ఇది ఒక ముఖ్యమైన ఉత్పత్తి పొడిగింపు, కస్టమర్లు 'అదనపు మైలును పురోగమించే మార్గంలో వెళ్లడానికి' వీలు కల్పిస్తుంది. అని అన్నారు.

## సిగ్నేచర్ ప్యాకేజ్డ్ డ్రింకింగ్ వాటర్ ప్రెజెంట్స్ జిరో ఫెస్టివల్ 2024




సిగ్నేచర్ ప్యాకేజ్డ్ డ్రింకింగ్ వాటర్ తన ప్రేక్షకులను సహజంగా ఉంచడానికి, మంచి జీవితాన్ని గడపడానికి మరియు చవన్తో ప్రకృతిగా ఉండటానికి స్ఫూర్తినిస్తుందని నమ్ముతుంది. అందుకే, వారు ప్రకృతితో భారతదేశం యొక్క అతిపెద్ద మరియు గొప్ప పండుగలలో ఒకటైన జిరో ఫెస్టివల్తో తమ దీర్ఘకాలిక భాగస్వామ్యాన్ని కొనసాగిస్తున్నారు. అరుణాచల్ ప్రదేశ్లోని జిరో వ్యాలీ యొక్క పచ్చని విస్తీర్ణంలో నెలకొని ఉన్న ఈ 4-రోజుల పండుగ ఒక ప్రత్యామ్నాయ జీవన విధానంలో లీనమై ఉంటుంది. ఇది ప్రకృతి ఔత్సాహికులను మరియు సంగీత అభిమానులను ఆకర్షించడానికి రూపొందించబడిన గొప్ప మరియు విభిన్న అనుభవాలను అందిస్తుంది. పర్యావరణ స్పృహతో కూడిన అభ్యాసాల నుండి దాని లీనమయ్యే సాంస్కృతిక మరియు సంగీత సమర్పణల వరకు, ఉత్సవం ఒక ప్రత్యేకమైన వేదికను అందిస్తుంది, ఈ పండుగ 26 సెప్టెంబర్ మరియు 29 సెప్టెంబర్ 2024 మధ్య జరగాల్సి ఉంది. డియాజియో ఇండియా మార్కెటింగ్ వైస్ ప్రెసిడెంట్ మరియు పోర్ట్ఫోలియో హెడ్ వరుణ్ కూరిచ్ మాట్లాడుతూ, "మేము జిరో మ్యూజిక్ ఫెస్టివల్తో ప్రెజెంటింగ్ పార్టనర్గా మా సంబంధాన్ని కొనసాగిస్తున్నందున, కొత్త యుగం వినియోగదారులు తమ ఎంపికలలో చురుగ్గా, సమాచారం మరియు ఉద్దేశ్యపూర్వకంగా, అర్థవంతమైన అనుభవాలను కోరుకుంటారని మేము గుర్తించాము. . నేటి విభిన్న ప్రేక్షకుల మధ్య ఆలోచనాత్మక జీవనం వైపు స్పష్టమైన మార్పు ఉంది. సిగ్నేచర్ ప్యాకేజ్డ్ డ్రింకింగ్ వాటర్ యొక్క 'లివ్ గుడ్, డూ గుడ్' ఫిలాసఫీ మరియు జిరో మ్యూజిక్ ఫెస్టివల్ భారతదేశంలో అత్యంత పర్యావరణ-స్నేహపూర్వక సంగీత ఉత్సవాలలో ఒకటిగా కీర్తిని పొందడం మధ్య గత సంవత్సరం విజయం సినర్జీని బలోపేతం చేసింది. ఈ సంవత్సరం, మా దృష్టి ఆ విజయాన్ని నిర్మించడం మరియు దానిని కొత్త శిఖరాలకు తీసుకెళ్లడం. అద్భుతమైన అరుణాచల్ ప్రదేశ్లో ఏర్పాటు చేయబడిన ఈ పండుగ నక్షత్రాల శ్రేణి, లీనమయ్యే అనుభవాలు, వ్యవసాయం నుండి టేబుల్ వంటకాలు మరియు పర్యావరణ స్పృహతో కూడిన కార్యక్రమాలను అందిస్తుంది. మా భాగస్వామ్యం ప్రకృతి ఔత్సాహికులను ఒకచోట చేర్చి, సిగ్నేచర్ ప్యాకేజ్డ్ డ్రింకింగ్ వాటర్ను సంగీతం మరియు పర్యావరణ స్పృహతో కూడిన జీవనాన్ని మిళితం చేసి ప్రకృతితో అర్థవంతమైన అనుసంధానాలను ప్రారంభించడానికి లీనమయ్యే మరియు ప్రభావవంతమైన అనుభవాన్ని సృష్టించే ప్రదేశంలో ముందంజలో ఉంచడం లక్ష్యంగా పెట్టుకుందన్నారు.

## ఆంపియర్ డీలర్ షిప్లకు గ్రీవ్స్ ఎలక్ట్రిక్ మొబిలిటీ ఆహ్వానం

గ్రీవ్స్ ఎలక్ట్రిక్ మొబిలిటీ , గ్రీవ్స్ కాటన్ లిమిటెడ్ యొక్క ఇ-మొబిలిటీ వ్యాపారం, దాని ఆంపియర్ శ్రేణి (నెక్సస్, మాగ్నస్, జీల్, ప్రైమస్) కోసం భారీ పరిశ్రమల మంత్రిత్వ శాఖ నుండి ఈఎంపిఎస్ ప్రోత్సాహక ఆమోదం పొందిన తర్వాత, భారతదేశం అంతటా దాని వృద్ధిని వేగవంతం చేస్తోంది. ఈ విస్తరణకు మద్దతుగా, యాంపియర్ తన నెట్వర్క్లో చేరడానికి మరియు ఎలక్ట్రిక్ మొబిలిటీ కోసం పెరుగుతున్న డిమాండ్ను తీర్చడానికి దేశవ్యాప్తంగా డీలర్ భాగస్వాములను ఆహ్వానిస్తోంది. ప్రస్తుతం ఉన్న 400 డీలర్షిప్లతో ఆంపియర్, "హర్ గల్లీ ఎలక్ట్రిక్" యొక్క విజన్ను సాధించేందుకు తన ఉనికిని విస్తరించడంపై దృష్టి సారించింది. ఆంపియర్ అనుభవం-ఆధారిత రిటైల్ విధానం, సమగ్ర మద్దతుతో పాటు, డీలర్లకు గణనీయమైన ప్రయోజనాలను అందిస్తుంది. 300,000కు పైగా సంతృప్తి చెందిన కస్టమర్లతో, ఆంపియర్ బ్రాండ్ విశ్వసనీయతను పెంచుకుంది, అలాగే దాని జనాదరణ పొందిన మాగ్నస్ స్కూటర్ అత్యుత్తమ విలువను అందిస్తూ ఇప్పుడు ?84,900 ధర వద్ద అందుబాటులో



ఉంది. ఇది కస్టమర్లకు అత్యుత్తమ విలువను అందిస్తుంది. ఈ విస్తరణ కార్యక్రమం కొత్తగా ప్రారంభించిన ఉత్పత్తులతో సహా ఆంపియర్ యొక్క వినూత్న శ్రేణి ఎలక్ట్రిక్ స్కూటర్లను ప్రదర్శించే అవకాశాన్ని డీలర్లకు అందించడం ద్వారా కస్టమర్ అనుభవాలను మెరుగుపరచడంపై దృష్టి పెడుతుంది.

# భారతీయ పర్యాటకానికి దక్షిణాది ప్రాంతమే కీలకం

**టాయ్ అధ్యక్షురాలు జ్యోతి మాయల్**

జ్యోతి మాయల్ ట్రావెల్ ఏజెంట్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (టాయ్) అధ్యక్షురాలిగా చాలా దూరదృష్టి ఉన్న నేతగా గుర్తింపు పొందారు. ఆమె అధ్యక్షురాలిగా ఉన్నప్పుడు భారతీయ పర్యాటకం సరికొత్త పుంతలు తొక్కింది. ఈ సందర్భంగా భారతీయ పర్యాటకం యొక్క భవిష్యత్తు గురించి ఆమె మాట్లాడుతూ, రాబోయే రోజుల్లో దక్షిణ భారతదేశం పర్యాటక రంగంలో కీలక పాత్ర పోషిస్తుందనే నమ్మకంతో ఉన్నారు. "దేశీయ మరియు అంతర్జాతీయ పర్యాటక రంగం రెండింటికీ అత్యంత అభివృద్ధి చెందే ప్రాంతాలలో ఇది ఒకటి" అని ఆమె ఈ సందర్భంగా అన్నారు. "దక్షిణ భారతదేశం చాలా కాలంగా భారతదేశ పర్యాటక కిరీటంలో ఆభరణంగా ఉంది. ఇది సహజ సౌందర్యం, గొప్ప సంస్కృతి మరియు చారిత్రక ప్రాముఖ్యతను కలిగి ఉంది. ఇక్కడ వారసత్వం ఆధునికతను సంతరించుకుంది మరియు ఇక్కడ అభివృద్ధికి ఎంతో అవకాశం ఉంది అని అన అన్నారు మాయల్. మాయల్ అభిప్రాయం ప్రకారం, దక్షిణాది రాష్ట్రాలైన - కర్నాటక, కేరళ, తమిళనాడు మరియు ఆంధ్రప్రదేశ్. చూడ్డానికి నాలుగు రాష్ట్రాలే అయినా ఇక్కడ పర్యాటక గమ్యస్థానాలకు కొదవే లేదు. ఇక్కడి ప్రజలు స్థితిస్థాపకత, వైవిధ్యం మరియు సృజనాత్మకతను కలిగి ఉంటారు. ఇది ఎవరో చెప్పింది కాదు. మాయల్ ఈ ప్రాంతంలో పర్యటించి, ఎకో సిస్టమ్ లోని వివిధ వాటాదారులతో విస్తృతంగా పని చేసిన తర్వాత ఆమె చెప్పిన వ్యక్తిగత అనుభవాలు ఇవన్నీ. "మహమ్మారి తర్వాత భారతీయ పర్యాటకం కోలుకోవడంలో దక్షిణ భారతదేశం చాలా కీలకంగా ఉంది. దేశీయ పర్యాటకం పుంజుకోవడంలో దక్షిణాది ప్రాంతంలో ఉన్నటువంటి విస్తారమైన సాంస్కృతిక, చారిత్రక మరియు పర్యావరణ సంపద చాలా కీలకంగా మారింది. ఇంకా చెప్పాలంటే భారతీయ ప్రయాణికుల మదిలో పర్యాటకం అని గుర్తుకు రాగానే కచ్చితంగా వెళ్లే ప్రాంతంగా దక్షిణ భారతదేశం



మారిందని అన్నారు మాయల్. మరోవైపు "ఇంకా ఆనందించాల్సిన విషయం ఏమిటంటే, అంతర్జాతీయ పర్యాటకులు కూడా ఈ ప్రాంతాలకు వచ్చేందుకు ఆసక్తి చూపిస్తున్నారు, అదే సమయంలో అద్భుతమైన పర్యాటక ఆనందాన్ని, అనుభవాన్ని పొందుతున్నారు అన్నారు ఆమె.

# 50% వరకు డిస్కౌంట్లు ప్రకటించిన నథింగ్

న్యూఢిల్లీ - లండన్ కి చెందిన వినియోగదారు టెక్ బ్రాండ్, నథింగ్, బిగ్ బిలియన్ డేస్ సేల్ కి ముందు తమ ఆడియో స్యూట్ మరియు స్మార్ట్ వాచెస్ పై సాటిలేని డిస్కౌంట్లను ప్రకటించింది. సిఎంఎఫ్ వాచ్ ప్రోకి నాజూకైన అల్యూమినియం అల్లోయ్ ఫ్రేమ్ మరియు అల్యూమినియం అల్లాయ్ ఫ్రేమ్ తో 1.96 అంగుళాల అమోలెడ్ డిస్ ప్లే మరియు సాఫీ పనితీరు కోసం 58 ఎఫ్ పిఎస్ రిఫ్రెష్ రేట్ ఉంది. ఇది బిల్ట్-ఇన్ జిపిఎస్ ను, 110 స్పోర్ట్ మోడ్స్, మరియు గుండె కొట్టుకునే రేటు మరియు బ్లడ్ ఆక్సిజన్ స్థాయిలు సహా సమగ్రమైన ఆరోగ్య పర్యవేక్షణకు మద్దతునిస్తుంది. వాచీకి 13 రోజుల వరకు బ్యాటరీ జీవితం ఉంటుంది మరియు దాని ఐపీ68 రేటింగ్ నీటి నిరోధకతను కలిగి ఉంటుంది. ఏఐ టెక్నాలజీ తన బిల్ట్ - ఇన్ మైక్రోఫోన్ మరియు స్పీకర్ ద్వారా నాయిస్ తగ్గింపుతో కాల్ కు స్పష్టత చేకూరుస్తుంది. బిగ్ బిలియన్ డేస్ కి ముందు వాచ్ ప్రో అతి తక్కువ ధర రూ. 2,999కి లభిస్తుంది. పరస్పరం మార్చదగిన బీజెల్ డిజైన్ తో విలక్షణమైన మరియు స్టైలిష్ స్మార్ట్ వాచ్, 1.32" అమోలెడ్ ఆల్వేజ్ %-%ఆన్ డిస్ ప్లే అత్యధిక రిజల్యూషన్ ను అందిస్తుంది, మరియు బిల్ట్ ఇన్ మల్టి సిస్టం జిపిఎస్ తో స్మార్ట్ మూవ్ మెంట్ అల్ గోరిథమ్ ద్వారా మద్దతు చేయబడిన 120కి పైగా స్పోర్ట్స్ మోడ్స్ ను మద్దతు చేస్తుంది. కస్టమైజబుల్ ఆప్షన్స్ తో 100కి పైగా వాచ్ ఫేసెస్ ను కలిగి ఉంది. ఇది ఇరవై నాలుగు గంటలు ఆరోగ్య పర్యవేక్షణ, బ్లూటూత్ కాల్స్, మ్యూజిక్ నియంత్రణ, మరియు నోటిఫికేషన్స్ వంటి ఇంటిలిజెంట్ ఫీచర్స్ ను కలిగి ఉంది, కెమేరాను దూరం నుండి నియంత్రించడానికి వీలు కల్పిస్తుంది. ఐపీ68 మరియు దుమ్ము నిరోధకతతో, ఇది చురుకైన జీవన శైలికి మద్దతునిస్తుంది మరియు 11 రోజుల వరకు బ్యాటరీ జీవిత కాలాన్ని అందిస్తుంది. కస్టమర్లు ఇప్పుడు వాచ్ ప్రో 2ని డిస్కౌంటెడ్ ధర రూ. 4,999కి పొందవచ్చు. సిఎంఎఫ్ బడ్స్ ప్రో 2 డ్యూయల్ డ్రైవర్స్, ఎల్ డిఏసి, హై-రెస్ ఆడియో వైర్ లెస్ ధృవీకరణ, 50 డిబి స్మార్ట్ ఏఎన్ సి తో మెరుగైన ఆడియో అనుభవం కోసం రూపొందించబడింది. స్మార్ట్ దయల్ అనుకూలమైన ఫంక్షన్స్ లో తదుపరి పాట, ఇంతకు



ముందు వచ్చిన పాట, వాల్యూమ్ పెంచడం, తగ్గించడం, వాయిస్ అసిస్టెంట్, నాయిస్ కాన్సిలేషన్ మోడ్స్ మధ్య మార్చడం వంటివి ఉన్నాయి. లోతుగా లీనమవ్వాలని కోరుకునే వారికి, స్పేషియల్ ఆడియో ప్రభావం త్రీ-డైమెన్షనల్ సౌండ్ స్పేస్ తో శ్రోతలకు వినిపిస్తుంది. అవి 43 గంటల మొత్తం బ్యాటరీ జీవితాన్ని మరియు 7 గంటల ప్లేబ్యాక్ కోసం వేగవంతమైన 10 నిముషాల ఛార్జీని అందిస్తాయి. సిఎంఎఫ్ బడ్స్ ప్రో 2 ప్రత్యేకమైన ధర రూ.3,499కి ఇప్పుడు లభిస్తున్నాయి.

# తంజీమ్ ఫోకస్ -టిఎస్ సిఎస్ రక్తదాన శిబిరం

హైదరాబాద్ : మిలాద్ ఉల్ నబీ సందర్భంగా ఇవ్వడంలోని స్ఫూర్తిని పెంపొందించేందుకు విశేష ప్రయత్నంగా, హైదరాబాద్లోని తంజీమ్ ఫోకస్ మరియు తలసేమియా మరియు సికిల్ సెల్ సొసైటీ (టిఎస్ సిఎస్) ఆధ్వర్యంలో మౌలానా డాక్టర్ అహ్సన్ అల్ హమూమీ సాహబ్ మార్గదర్శకత్వంలో స్వచ్ఛంద రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. అఫ్జల్గంజ్ లోని చారిత్రాత్మకమైన ఆసిఫియా స్టేట్ సెంట్రల్ లైబ్రరీ, జరిగిన ఈ శిబిరానికి అపూర్వ స్పందన లభించింది. ఈ కార్యక్రమ ప్రాముఖ్యత గురించి మౌలానా డాక్టర్ అహ్సన్ అల్ హమూమీ సాహబ్ మాట్లాడుతూ, "మిలాద్ ఉల్ నబీ మానవాళికి కరుణ మరియు సేవ యొక్క విలువలను బోధిస్తుంది. రక్తదానం చేయడానికి కలిసి రావడం ద్వారా, మేము ఆ విలువలను ప్రతిబింబించాము, నిజమైన మార్పును తీసుకువస్తున్నాము. సమాజం నుండి వచ్చిన స్పందన పట్ల సంతోషంగా వున్నాము" అని అన్నారు. టిఎస్ సిఎస్ ప్రెసిడెంట్ చంద్రకాంత్



అగర్వాల్ మాట్లాడుతూ, "ఈ రక్తదాన శిబిరం తలసేమియా మరియు సికిల్ సెల్ వ్యాధితో బాధపడుతున్న వారికి సహాయం చేయడంలో సంఘం అంకితభావానికి నిదర్శనం. రక్తమార్పిడిపై ఆధారపడే రోగుల జీవితాలను రక్షించడంలో మరియు జీవన నాణ్యతను మెరుగుపరచడంలో ఈ దాతలు అందించిన తోడ్పాటు ప్రశంసనీయం" అని అన్నారు.

# టాలీ ప్రైమ్ 5.0 విడుదల



హైదరాబాద్ : భారత ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా - వేగంగా అభివృద్ధి చెందుతున్న ఎంఎస్ఎంఈ రంగం సాధికారత కోసం చేస్తున్న నిరంతర కృషితో బీ టాలీ యొక్క కనెక్ట్ చేయబడిన సేవల సూట్ను మరింత మెరుగుపరుస్తూ , టాలీ సొల్యూషన్స్ ఈరోజు ప్రపంచవ్యాప్తంగా సరికొత్త టాలీ ప్రైమ్ 5.0ని విడుదల చేసినట్లు వెల్లడించింది. వ్యాపార నిర్వహణ సాఫ్ట్వేర్ను అందించే ప్రముఖ సాంకేతిక సంస్థ, టాలీ ఇప్పుడు ఏపిఐ -ఆధారిత పన్ను ఫైలింగ్తో కనెక్ట్ చేయబడిన సేవల్లో కొత్త నమూనాను తీసుకువస్తుంది. భారతదేశంలో మరియు ప్రపంచవ్యాప్తంగా మిడ్-మాస్ సెగ్మెంట్ కోసం వ్యాపార కార్యకలాపాలను మెరుగుపరచాలనే కంపెనీ లక్ష్యం కు అనుగుణంగా ఈ ఆవిష్కరణ ఉంది. టాలీ సొల్యూషన్స్ సౌత్ జోన్, జనరల్ మేనేజర్ అనిల్ భార్గవన్ మాట్లాడుతూ, " సాంకేతిక ఆవిష్కరణలో మా నిరంతర ప్రయత్నాలు ఎంఎస్ఎంఈల కోసం వ్యాపార కార్యకలాపాలను సులభతరం చేయడంపై దృష్టి సారించాయి. మా తాజా విడుదల ప్రత్యేకంగా జిఎస్టి ఫైలింగ్ను సులభతరం చేయడానికి రూపొందించబడింది, ఇది భారతీయ వ్యాపారాల కోసం సరళమైన మరియు మరింత సమర్థవంతమైన ప్రక్రియగా మారుతుంది. ఏపిఐ ఆధారిత ఫైలింగ్ ఇప్పటికీ విస్తృతంగా ఆమోదించబడనప్పటికీ, మేము ఈ ధోరణిని మార్చడానికి సిద్ధంగా ఉన్నాము. ఈ కొత్త విడుదల మొత్తం జిఎస్టి ఫైలింగ్ ప్రక్రియను క్రమబద్ధం చేస్తుంది, ఎంఎస్ఎంఈలకు వారి సమయాన్ని 60%-70% ఆదా చేస్తుంది మరియు వారి ఐటిసి ని రక్షించడానికి వారి సరఫరాదారుల జిఎస్టి స్థితికి నిజ-సమయ దృశ్యమానతను అందిస్తుంది. ఆవిష్కరణ నుండి గరిష్ట వ్యాపారాలు లాభపడేలా రాష్ట్రం కోసం మేము బలమైన గో-టు-మార్కెట్ విధానాన్ని ప్లాన్ చేసాము. మా బృందాలు మరియు భాగస్వాములు వ్యాపారవేత్తలు, చార్టర్డ్ అకౌంటెంట్లు మరియు పన్ను నిపుణులతో వారికి ఉత్పత్తి గురించి పరిచయం చేయడానికి మరియు వారి ప్రశ్నలను పరిష్కరించడానికి చురుకుగా కనెక్ట్ అవుతున్నారు" అని అన్నారు.

**రోషన్ రాడో కెప్టెన్ కుక్ హై-టెక్**

## సిరామిక్ స్కెలిటన్ ఆవిష్కరణ



అత్యంత ప్రతిష్ఠాత్మకమైన సందర్భాలు మరపురాని వాటి కోసం పిలుపునిస్తాయి. మాస్టర్ ఆఫ్ మెటీరియల్స్గా పేరుగాంచిన స్విస్ వాచ్మేకర్ రాడో నుండి, బాలీవుడ్ సూపర్స్టార్లు హృతిక్ రోషన్ మరియు కత్రినా కైఫ్ల మంత్రముగ్ధులను చేసే జంట ద్వారా బహుమతులు ఇవ్వడానికి అనువైన రెండు సున్నితమైన టైమ్పీస్లు వచ్చాయి. ఇప్పుడు రాడో కెప్టెన్ కుక్ హై-టెక్ సిరామిక్ స్కెలిటన్ మరియు రాడో సెంట్రిక్స్ ఓపెన్ హార్ట్ సూపర్ జూబిలే - సమకాలీన స్టైల్, ఇన్నోవేషన్ మరియు విలాసవంతమైన వాచీలతో సరిగ్గా సరిపోతాయి. రెండు ముక్కలు కూడా రాడో యొక్క ఐకానిక్ డిజైన్ హెరిటేజ్, మెటీరియల్ నైపుణ్యం మరియు సృజనాత్మక ఆశయాన్ని సూచిస్తాయని దాదాపుగా చెప్పకుండానే ఇది జరుగుతుంది. రోషన్ మరియు కైఫ్ - ఇద్దరూ రాడో బ్రాండ్ అంబాసిడర్లు రోషన్ రాడో కెప్టెన్ కుక్ హై-టెక్ సిరామిక్ స్కెలిటన్ ఆవిష్కరించారు, ఇది గులాబీ-బంగారు అలంకారాలతో మాట్ బ్లాక్ మోనోబ్లాక్ కేస్లో మొదటిసారి సమర్పించబడింది. హై-టెక్ సిరామిక్ బ్రాస్లెట్పై అమర్చబడి, ఇది ఖచ్చితంగా శక్తివంతమైన ప్రకటన చేస్తుంది. స్పోర్ట్స్ వాచ్ యొక్క దృఢత్వంతో విలాసవంతమైన మరియు మనోహరమైన అధునాతనతతో కూడిన దాని చమత్కారమైన సామరస్యం, జీవితం పట్ల అణచివేయలేని దాహం మరియు వివరాల కోసం ఒక కన్ను ఉన్నవారికి ఇది సరైన బహుమతిగా చేస్తుంది. వారు కోటెస్ డి జెనీవ్ అలంకరణ, యాంటీమాగ్నెటిక్ నివాక్రోన్ హెయిర్స్ప్రింగ్ మరియు 80-గంటల పవర్ రిజర్వ్తో కదలికను కనుగొంటారు, ఇది 30 బార్ (300 మీటర్లు) వరకు నీటి నిరోధకతను కలిగి ఉంటుంది. వాస్తవానికి, అస్థిపంజరమైన కదలికను పారదర్శక నీలమణి కేస్ బ్యాక్ ద్వారా కూడా చూడవచ్చు. రోషన్ ఇలా అన్నారు: "రాడో కెప్టెన్ కుక్ హై-టెక్ సిరామిక్ అస్థిపంజరం అనేది వాచ్మేకింగ్ హెరిటేజ్, ఇన్నోవేటివ్ మెటీరియల్స్ మరియు ఆధునిక డిజైన్ల యొక్క డైనమిక్ సమ్మేళనం, ఇది ధరించినవారికి వారి గర్వకారణమైన విజయాలను గుర్తు చేయడానికి మరియు రాబోయే సాహసాలలో వారితో పాటుగా ఉండటానికి సిద్ధంగా ఉంది." అన్నారు.

## అమేజాన్ గ్రేట్ ఇండియన్ ఫెస్టివల్ 2024 వచ్చేస్తోంది




బెంగళూరు : భారతదేశంలో అత్యంతగా ఎదురుచూస్తున్న పండగ, 'అమేజాన్ గ్రేట్ ఇండియన్ ఫెస్టివల్ (ఏజిఐఎఫ్), సెప్టెంబర్ 27 2024 నుండి ప్రారంభమవుతుంది, ప్రైమ్ సభ్యులకు ఇది 24 గంటల ముందుగా అందుబాటులో ఉంటుంది. కస్టమర్లు విస్తృత శ్రేణి ఉత్పత్తుల ఎంపికపై భారతదేశపు ప్రాధాన్యతనివ్వబడిన రియు నమ్మకమైన ఆన్ లైన్ మార్కెట్ ప్రదేశంపై వేగవంతమైన మరియు నమ్మకమైన సౌకర్యంతో ఆకర్షణీయమైన డీల్స్ ను గొప్ప విలువకు ఆనందించవచ్చు, సౌరభ్ శ్రీవాస్తవ, వైస్ ప్రెసిడెంట్ - కేటగిరీలు, అమెజాన్ ఇండియా మాట్లాడుతూ "ద అమేజాన్ గ్రేట్ ఇండియన్ ఫెస్టివల్ 2024 కస్టమర్లకు విస్తృత శ్రేణి ఎంపిక, సరికొత్త ఉత్పత్తి విడుదలలు, గొప్ప డీల్స్, సౌకర్యవంతమైన షాపింగ్ అనుభవం, వేగవంతమైన మరియు నమ్మకమైన డెలివరీలు, సులభమైన %డ% సరళమైన చెల్లింపు ఆప్షన్స్ ను మరియు ఇంకా ఎన్నో వాటిని అందించడానికి వాగ్ధానం చేసింది. మా సెల్లర్స్, బ్రాండ్ భాగసవాములు, డెలివరీ అసోసియేట్స్ తో పండగ స్ఫూర్తిని పెంచడానికి మేము ఉల్లాసంగా ఉన్నాము మరియు మేము అందరం కలిసి భారతదేశంవ్యాప్తంగా లక్షలాది కుటుంబాల్లో పండగ తయారీ ఉత్సాహాన్ని వ్యాప్తి చేస్తాము. మేము విజయవంతమైన పండగ సీజన్ ను ఆశిస్తున్నాము మరియు తయారీ కా త్యోహార్' యొక్క మా సంబరంలో మాతో చేరడానికి మేము కస్టమర్లను ఆహ్వానిస్తున్నామన్నారు.

# మల్టీఫంక్షనల్ ప్రింటర్లు & నెట్వర్క్ స్కానర్ను ఆవిష్కరించిన కెనాన్

ఇమేజింగ్ సొల్యూషన్స్లో గ్లోబల్ లీడర్గా ఉన్న కెనాన్ , ప్రింటింగ్ డిఆర్ -ఎస్ 250ఎన్తో డిజిటలైజేషన్లో ఆధునిక కార్యాలయ పరిసరాలలో ఉత్పాదకత మరియు కనెక్టివిటీని మెరుగుపరచడానికి రూపొందించిన మూడు వినూత్న ఉత్పత్తులను ప్రారంభించడాన్ని ప్రకటించడానికి సంతోషిస్తున్నాము. అన్ని ఉత్పత్తులు కార్పొరేట్లు, ఎంఎఈలులు & ప్రభుత్వ సంస్థల కోసం అద్భుతమైన కార్యాచరణలతో అమర్చబడి ఉంటాయి. కెనన్ ఇండియా ప్రెసిడెంట్ & సిఈఓ తోషియాకి నోమురా మాట్లాడుతూ , "నేటి డైనమిక్ మరియు హైపర్కనెక్ట్ వాతావరణంలో, వ్యాపారాలకు ఉత్పాదక మరియు ఖర్చు-సమర్థవంతమైన మౌలిక సదుపాయాలను నిర్ధారిస్తూ వారి నిర్దిష్ట కార్యాలయ ఆటోమేషన్ అవసరాలను పరిష్కరించే పరిష్కారాలు అవసరం. మేము వ్యాపారాల యొక్క అభివృద్ధి చెందుతున్న అవసరాలను అర్థం చేసుకోవడం మరియు ఉత్పాదకతను మెరుగుపరిచే మరియు భద్రతకు ప్రాధాన్యతనిచ్చే పరిష్కారాలను నిరంతరం అందించడానికి కట్టుబడి ఉన్నాము, మా తాజా ఆవిష్కరణలు వ్యాపారాలను




భద్రతతో కూడిన ముద్రణను అందించడానికి మరియు డాక్యుమెంట్ వర్క్ఫ్లోను మరింత సమర్థవంతంగా నిర్వహించడానికి వీలు కల్పిస్తాయి. కొత్త యుగం వ్యాపార మౌలిక సదుపాయాల అవసరాలు."తీరుస్తమన్నారు.

సూర్య
హైదరాబాద్
గురువారం
19 సెప్టెంబర్ 2024


# భారత్‌లో మరో మంకీపాక్స్ కేసు

మలప్పురం: ప్రాణాంతక మంకీ పాక్స్ (ఎంపాక్స్) వ్యాప్తి పలు దేశాలను కలవరపెడుతున్న వేళ భారత్లో రెండో కేసు నమోదైంది. కేరళలో మంకీపాక్స్ కలకలం రేపుతోంది. ఇటీవల మలప్పురంలో ఈ వైరస్ సోకి ఒకరు మరణించగా..తాజాగా అదే జిల్లాలో మరో కేసు వెలుగు చూసింది. ఇటీవల యూఏఈ నుంచి వచ్చిన 38 ఏళ్ల వ్యక్తికి ఈ వైరస్ సోకినట్లు కేరళ రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి వీణాజార్జ్ వెల్లడించారు. మలప్పురం జిల్లాకు చెందిన వ్యక్తి మంకీపాక్స్ లక్షణాలతో ఆస్పత్రిలో చేరి చికిత్స పొందుతున్నాడని ఆరోగ్యశాఖ మంత్రి వీణా జార్జ్ ఫేస్బుక్ వేదికగా వెల్లడించారు. విదేశాల నుంచి వచ్చే ఎవరైనా మంకీపాక్స్ లక్షణాలు కనబడితే వెంటనే తమకు సమాచారం ఇవ్వాలని, త్వరగా చికిత్స పొందాలని ఆమె విజ్ఞప్తి చేశారు. బాధితుడు ఈ లక్షణాలను ముందుగానే గుర్తించి.. తన కుటుంబం నుంచి ఐసోలేట్ అయ్యాడని పేర్కొన్నారు. ప్రస్తుతం మంజేరి వైద్య కళాశాలలో చికిత్స పొందుతున్నాడని పేర్కొన్నారు. అతడి నమూనాలను పరీక్షల కోసం పంపించగా.. మంకీపాక్స్ పాజిటివ్గా నిర్ధారణ అయినట్లు తెలిపారు. దుబాయ్ నుంచి తిరిగి వచ్చిన తర్వాత ఇంట్లోనే ఒంటరిగా ఉన్నారని, ముందు జాగ్రత్త చర్యలు తీసుకున్నారని వీణాజార్జ్ తెలిపారు. ప్రోటోకాల్ ప్రకారం చికిత్స అందిస్తామని వెల్లడించారు. వ్యాధికి సంబంధించిన లక్షణాలు కనిపిస్తే వెంటనే ఆరోగ్య శాఖకు సమాచారం అందించాలని ప్రజలను కోరారు.



# జమిలి ఎన్నికలకు కేంద్ర కేబినెట్ ఆమోదం



● ఇకపై దేశ వ్యాప్తంగా ఒకేసారి లోక్ సభ, అసెంబ్లీ ఎన్నికలు ● వచ్చే శీతాకాల పార్లమెంటు సమావేశాల్లో బిల్లు ప్రవేశపెట్టే అవకాశం ● జమిలి ఎన్నికలకు 32 రాజకీయ పార్టీల అంగీకారం ● కాంగ్రెస్ సహా 15 పార్టీలు వ్యతిరేకం ● 18 రాజ్యాంగ సవరణలను సిఫార్సు చేసిన ప్యానల్ ● చంద్రయాన్-4తో పాటు మూడు భారీ ప్రాజెక్టులకు కేబినెట్ ఆమోదం!



ఢిల్లీ: దేశంలో జమిలి ఎన్నికలకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. దేశవ్యాప్తంగా ఒకేసారి ఎన్నికల నిర్వహణకు సంబంధించి మాజీ రాష్ట్రపతి రామ్నాథ్ కోవింద్ రూపొందించిన నివేదికను మంత్రివర్గం ఆమోదించింది. వచ్చే పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో ఈ బిల్లును ప్రవేశపెట్టే అవకాశాలున్నాయి. సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తులు, హైకోర్టు న్యాయమూర్తులతో సహా 32 పార్టీలు ప్రముఖ న్యాయమూర్తులు దీనిని సమర్థించారు. 18 రాజ్యాంగ సవరణలను ప్యానల్ సిఫార్సు చేసింది. అదేవిధంగా చంద్రయాన్- 4కు, గగన్యాన్, చంద్రయాన్ విస్తరణకు కేబినెట్ ఆమోదం తెలిపింది. "ఒక దేశం, ఒకే ఎన్నికలు" విధానాన్ని అమలు చేయడం ద్వారా ఎన్నికల ప్రక్రియ సులభతరం అవుతుందని, తద్వారా వేగవంతమైన ఆర్థికవృద్ధికి దారితీస్తుందని ప్యానల్ పేర్కొంది. లోక్సభ, రాష్ట్ర అసెంబ్లీ, పంచాయతీలకు మూడు స్థాయిల్లో ఎన్నికలు నిర్వహించడం వల్ల వలస కార్మికులు పలుమార్లు ఓటేయడం కోసం సెలవులపై తమ ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తోందని..దీనివల్ల ఉత్పత్తిలో అంతరాయం కలుగుతుందని వెల్లడించింది. దానిని నివారించాలంటే జమిలి ఎన్నికలే ఏకైక పరిష్కారమని పేర్కొంది.

ప్రస్తుత ఎన్డీయే సర్కారు హయాంలోనే జమిలి ఎన్నికలు అమలుచేసి చూపుతామని కేంద్ర హెూం మంత్రి అమిత్ షా ఇటీవల స్పష్టంచేశారు. గతనెల స్వాతంత్ర్య దినోత్సవం రోజున ప్రధాని మోదీ ఎర్రకోట నుంచి ప్రసంగిస్తూ జమిలి ఎన్నికల గురించి ప్రస్తావించారు. దేశవ్యాప్తంగా ఏటా ఏదోఒక రాష్ట్రంలో ఎన్నికలు జరుగుతున్నాయని, వీటి ప్రభావం దేశ పురోగతిపై పడుతోందని ఆందోళన వ్యక్తంచేశారు. దీనినుంచి బయటపడాలంటే జమిలి ఎన్నికలే పరిష్కారమని అన్నారు. ఈ దిశగా అన్ని రాష్ట్రాలు ముందుకురావాలని పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో ఎన్డీఏ 3.0 సర్కారులోనే జమిలి ఎన్నికలు అమల్లోకి వస్తాయని రాజకీయ వర్గాలు పేర్కొంటున్నాయి.

**జమిలి ఎన్నికలు అంటే?**

దేశవ్యాప్తంగా ఒకేసారి ఎన్నికలు నిర్వహించడాన్ని జమిలి ఎన్నికలు అంటారు. లోక్సభ, రాష్ట్రాల అసెంబ్లీలకు ఒకేసారి ఎన్నికలు నిర్వహిస్తారు. 'ఒకే దేశం, ఒకే ఎన్నికలు' అనే ఆలోచన 1980ల్లో మొదటిసారిగా తెరపైకి వచ్చింది. జస్టిస్ బిపి జీవన్ రెడ్డి నేతృత్వంలోని లా కమిషన్ మే 1999లో 170వ నివేదికలో "లోక్సభ, అన్ని రాష్ట్రాల శాసనసభలకు ఒకేసారి ఎన్నికలు చేపట్టాలి" అని పేర్కొంది. కాగా.. 1951-52, 1957, 1962, 1967లో లోక్సభ, రాష్ట్రాల అసెంబ్లీలకు ఒకేసారి జరిగాయి. అయితే, అసెంబ్లీలను ముందస్తుగా రద్దు చేయడం వల్ల రాష్ట్రాల అసెంబ్లీల ఎన్నికలు అస్తవ్యస్తమైంది. లోక్సభ కూడా 1970 ప్రారంభంలోనే రద్దు చేశారు. దీంతో, జమిలి ఎన్నికలు సాధ్యపడలేదు.

**ప్రజల దృష్టిని మళ్లించే యత్నం:మల్లికార్జున్ ఖర్గే**

అయితే కాంగ్రెస్తో సహా 15 పార్టీలు ఈ విధానాన్ని వ్యతిరేకించాయి. ఈ ప్రతిపాదన ఆచరణాత్మకమైనది కాదని కాంగ్రెస్ పేర్కొంది. పార్టీ అధినేత మల్లికార్జున్ ఖర్గే మాట్లాడుతూ "ఇది ప్రజల దృష్టిని మళ్లించే ప్రయత్నం. దీనిని ప్రజలు అంగీకరించరు" అని అన్నారు.

**41 ఏళ్ల క్రితమే 'జమిలి' ప్రతిపాదన:** ఢిల్లీ: ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామిక దేశం మనది. ఇక్కడ ఎన్నికల నిర్వహణ కూడా ఎప్పుడూ ప్రత్యేకమే. సాధారణంగా భారత్లో కేంద్రానికి, రాష్ట్ర అసెంబ్లీలకు విడివిడిగా ఎన్నికలు జరుగుతుంటాయి. పార్లమెంట్కు, రాష్ట్రాల అసెంబ్లీలకూ ప్రతి ఐదేళ్లకు ఓ సారి ఎలక్షన్లు జరుగుతాయి. అయితే అన్ని రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు ఏకకాలంలో జరగవు. శాసనసభ గడువు ముగిసే ఏడాది మాత్రమే ఎన్నికలు జరుగుతాయి. దీంతో ఏటా ఏదో ఒక చోట ఎన్నికలు జరుగుతూనే ఉంటాయి. ఈ కారణంతో అభివృద్ధి పనులకు విఘాతం కలుగుతోందని, ప్రభుత్వ ఖర్చు పెరిగిపోతోందని కేంద్ర ప్రభుత్వం గత కొన్నేళ్లుగా జమిలీ ఎన్నికలపై ఆలోచిస్తోంది.

## 2028 నాటికి భారత అంతరిక్ష కేంద్రం

భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) 2028 నాటికి భారతదేశపు మొట్టమొదటి అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రాన్ని ప్రారంభించనుంది. ఈ మేరక ఇస్రో ఛైర్మన్ ఎస్ సోమనాథ్ గతంలో కూడా వెల్లడించారు. భారతీయ విజ్ఞాన సమ్మేళన్లో పాల్గొన్న ఆయన ఈ మేరకు కీలక ప్రకటన చేశారు. తాజాగా ప్రధాని నరేంద్ర మోడీ అధ్యక్షతన బుధవారం జరిగిన కేంద్ర మంత్రివర్గ సమావేశంలో ఇస్రోకు సంబంధించిన పలు ప్రతిపాదనలకు ఆమోదం లభించింది. ఇందులో చంద్రయాన్-4, వీనస్ మిషన్, ఇండియన్ స్పేస్ స్టేషన్, తదుపరి తరం ప్రయోగ వాహనాలను అభివృద్ధి చేయడం వంటి ప్రతిపాదనలు ఉన్నాయి. ఇస్రో ఇప్పటికే చంద్రుడిపైకి మూడు మిషన్లను పంపింది.

చంద్రయాన్ 3 చంద్రుడి ఉపరితలంపై ల్యాండర్, రోవర్ను విజయవంతంగా దింపింది. దీంతో పాటు వీనస్ మిషన్కు కూడా మంత్రివర్గం ఆమోదం తెలిపింది. కేబినెట్ ఆమోదం పొందిన తర్వాత ఇస్రో వీటికి సంబంధించిన పనులను ప్రారంభించనుంది. ఇదిలా ఉండగా.. సోమనాథ్ గతంలో మాట్లాడుతూ.. "ప్రస్తుతమున్న లాంఛర్ సామర్థ్యాలతోనే 2028 కల్లా మన దేశ తొలి అంతరిక్ష కేంద్రాన్ని ఏర్పాటుచేయాలని భావిస్తున్నాం. ఇతర దేశాలు, సంస్థలు ప్రయోగాలు నిర్వహించేందుకు వీలుగా దాన్ని ప్రయోగశాలగా తీర్చిదిద్దాలనుకుంటున్నాం." అని పేర్కొన్నారు.

ఆర్థిక కార్యకలాపాలకు అంతరిక్ష కేంద్రం దోహదపడేలా ప్రణాళికలు రచిస్తున్నట్లు చెప్పారు. ప్రస్తుతం అంతరిక్షంలో రెండు స్పేస్ స్టేషన్లు ఉన్నాయి. మొదటిది అమెరికా నేతృత్వంలోని అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం. ప్రపంచంలోని శాస్త్రవేత్తలందరూ ఇక్కడికి వచ్చి పరిశోధనలు చేస్తున్నారు. రెండవ స్టేషన్ చైనాకు చెందిన చెందినది. త్వరలో భారత్ కి కూడా అంతరిక్ష కేంద్రం ఉంటుంది.

**చరిత్ర ఇదే..**

1983లో వన్ నేషన్ వన్ ఎలక్షన్ జరపాలని ఎన్నికల సంఘం సూచించింది. 1999లో లా కమిషన్ ఆఫ్ ఇండియా ఎన్నికల చట్ట సంస్కరణలపై 170వ నివేదికను సమర్పించింది. 2018లో లా కమిషన్ ఆఫ్ ఇండియా జమిలీ ఎన్నికలపై నివేదిక విడుదల చేసింది. 15 ఆగస్టు, 2019 నాటి స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగంలో దేశమంతటా ఒకే సమయంలో ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయించినట్లు ప్రధాని నరేంద్ర మోడీ ఎర్రకోట సాక్షిగా ప్రకటించారు. 1 సెప్టెంబర్, 2023న మాజీ రాష్ట్రపతి రామ్నాథ్ కోవింద్ అధ్యక్షతన 'ఒక దేశం, ఒకే ఎన్నిక'పై కమిటీ ఏర్పాటైంది. 2 సెప్టెంబర్ 2023న కమిటీ సభ్యులను ప్రకటించారు.

హెూం శాఖ మంత్రి అమిత్ షా సహా ఏడుగురు సభ్యులు ఇందులో ఉన్నారు. వారిలో రామ్నాథ్ కోవింద్ కూడా ఒకరు. 23 సెప్టెంబర్ 2023న కమిటీ మొదటి సమావేశం జరిగింది. ఈ అంశంపై ముందుగా అన్ని రాజకీయ పార్టీల అభిప్రాయం తీసుకోవాలని సమావేశంలో నిర్ణయించారు. రోడ్మ్యాప్కు సంబంధించి లా కమిషన్తో చర్చించి ముందుకు వెళ్లాలని కూడా నిర్ణయించారు. మొత్తానికి అన్ని పార్టీల అభిప్రాయాలు తీసుకుని నివేదిక రూపొందించారని అధికార వర్గాలు చెబుతున్నాయి.

# మోడీపై ట్రంప్ ప్రశంసలు

**త్వరలోనే మోడీతో భేటీ అవుతా**



వాషింగ్టన్: ప్రధాని నరేంద్ర మోడీతో భేటీ అవుతానని అమెరికా మాజీ అధ్యక్షుడు, రిపబ్లిక్ పార్టీ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్ అన్నారు. వచ్చేవారం మోడీ అమెరికాలో పర్యటించనున్నారు. మిచిగాన్లో ఎన్నికల ప్రచార సభలో పాల్గొన్న ట్రంప్ మాట్లాడుతూ.. మోడీపై ప్రశంసలు కురిపించారు. అద్భుతమైన వ్యక్తి అంటూ కొనియాడారు. అయితే, మోడీతో భేటీకి సంబంధించిన పూర్తి వివరాలను మాత్రం ఆయన తెలియజేయలేదు. అమెరికాలో అధ్యక్ష ఎన్నికల వేళ ట్రంప్.. ప్రధాని మోడీతో సమావేశం అవుతానని ప్రకటించటంపై తీవ్ర ప్రాధాన్యత సంతరించుకుంది.

**మోడీ పర్యటన:** ప్రధాని మోడీ ఈనెల 21 నుంచి 23 వరకు అమెరికా పర్యటనకు వెళ్లనున్నారు. అమెరికా అధ్యక్షతను జరగనున్న నాలుగో క్వాడ్ సమ్మిట్లో ఆయన పాల్గొననున్నారు. సెప్టెంబర్ 21న న్యూయార్క్లోని భారతీయ సమాజాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడనున్నారు. సెప్టెంబర్ 22న న్యూయార్క్లో జరిగే ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీలో "సమ్మిట్ ఆఫ్ ది ఫ్యూచర్"లో కూడా ప్రధాని ప్రసంగించబోతున్నారు. ఇక, 2020 ఫిబ్రవరిలో భారతదేశాన్ని సందర్శించిన టైంలో డొనాల్డ్ ట్రంప్.. ప్రధాని మోడీతో చివరిసారి కలిశారు.

## ట్రంప్‌కు కమలా హారిస్ ఫోన్ కాల్



వాషింగ్టన్: అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్పై హత్యాయత్నం జరిగిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆయనకు కమలా హారిస్ ఫోన్ చేసి పరామర్శించినట్లు వైట్ హౌస్ ఓ ప్రకటనలో పేర్కొంది. ప్రమాదం నుంచి ట్రంప్ క్షేమంగా బయటపడినట్లు తెలుసుకుని హారిస్ సంతోషం వ్యక్తం చేశారని వెల్లడించింది. మరోవైపు అమాయక ప్రజలను బలి తీసుకుంటున్న గాజా యుద్ధానికి ముగింపు పలకాలని కమలా హారిస్ పిలుపునిచ్చారు. గతేడాది మొదలైన ఇజ్రాయెల్-గాజా యుద్ధంలో వేల మంది మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ యుద్ధానికి ముగింపు పలకాలని అమెరికా ఉపాధ్యక్షురాలు కమలా హారిస్ పిలుపునిచ్చారు. ఇజ్రాయెల్- పాలస్తీనా ఎన్నేళ్ళు తిరిగి ఆక్రమించవద్దని సూచించారు. అక్టోబరు 7న హమాస్ ఉగ్రవాదుల మెరుపు దాడుల నేపథ్యంలో.. అందుకు ప్రతీకారంగా గాజాపై ఇజ్రాయెల్ విరుచుకుపడుతున్న విషయం తెలిసిందే. ఈ యుద్ధంలో ఇప్పటివరకు 41,252 మందికిపైగా మృతి చెందగా.. 95,497 మందికిపైగా గాయపడినట్లు గాజా ఆరోగ్య మంత్రిత్వ శాఖ వెల్లడించింది. ఈ నేపథ్యంలో ఫిలడెల్ఫియాలో జరిగిన విలేకరుల సమావేశంలో హారిస్ మాట్లాడారు. "ఇజ్రాయెల్, పాలస్తీనా హమాస్ మిలిటెంట్ల మధ్య కాల్పుల విరమణ జరగాలి. ఇరాన్ శక్తిమంతం కాకుండా పశ్చిమాసియా స్థిరత్వాన్ని సాధించాలి. ఇది ఆ ప్రాంతంలోని ప్రతి ఒక్కరికీ ఎంతో మేలు చేస్తుంది" అని కమల అన్నారు. వలసదారులపై రిపబ్లికన్ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్ చేసిన వ్యాఖ్యలను ఆమె ఖండించారు. ఇది ద్వేషపూరితమైనదిగా అభివర్ణించారు. అమెరికాలో ఆర్థిక వ్యవస్థ, ఆర్థిక శ్రేయస్సు వంటివి ప్రస్తుతం ప్రజలను ప్రభావితం చేసే పెద్ద సమస్యలలో ఒకటిగా హారిస్ వ్యాఖ్యానించారు.

## ఇండియా, ఈయూ మధ్య కీలక ఒప్పందం

**నీటి సంరక్షణలో భాగస్వామ్యం బలోపేతం**



ఢిల్లీ: యూరోపియన్ యూనియన్ (ఈయూ), భారత్లు 8వ ఇండియా వాటర్ వీక్ సందర్భంగా బుధవారం జరిగిన సదస్సులో కీలక నిర్ణయం తీసుకున్నాయి. నీటి సంరక్షణకు తీసుకోవాల్సిన చర్యలను మరింత బలోపేతం చేసుకునేందుకు ఒప్పందం కుదుర్చుకున్నాయి. విక్టోరియా, టాంగన్యికా సరస్సు వంటి ప్రధాన నీటి వనరులు ఎదుర్కొంటున్న సవాళ్లను పరిష్కరించేందుకు సహకారాన్ని పెంపొందించుకునేందుకు ఇరుపక్షాలు అంగీకరించాయి. స్థిరమైన పెట్టుబడులను ప్రోత్సహిస్తూ ఆవిష్కరణలు, సాంకేతికత బదిలీ చేసుకునేందుకు అగ్రిమెంట్ కుదుర్చుకున్నాయి. ఈ సందర్భంగా ఈయూ రాయబారి హెర్వ్ డెల్ఫిన్ మాట్లాడుతూ..'ఈయూ టీమ్ 8వ ఇండియా వాటర్ వీక్లో భాగం కావడం ఆనందంగా ఉంది. మా ఎనిమిది సంవత్సరాల సహకారం భాగస్వామ్య నైపుణ్యం ముఖ్యమైన నీటి సవాళ్లను అధిగమించగలదని నిరూపించింది. భారత్తో మా భాగస్వామ్యాన్ని మరింతగా పెంచుకోవడానికి, ఆఫ్రికాతో కలిసి పని చేయడానికి ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నాం' అని తెలిపారు. జలవనరుల సమగ్ర నిర్వహణ కోసం జల్ శక్తి మంత్రిత్వ శాఖ రూపొందించిన వ్యూహాలకు మద్దతు ఇవ్వడం ద్వారా భారతదేశ నీటి రంగానికి ఇండియా-ఈయూ వాటర్ పార్టనర్షిప్ (ఐఈడబ్లూపీ) గణనీయంగా దోహదపడిందని జల్ శక్తి సహాయ మంత్రి రాజ్ భూషణ్ చౌదరి తెలిపారు. కాగా, 2016లో ఐఈడబ్లూపీ ప్రారంభమైంది. నీటి నిర్వహణలో సాంకేతిక, శాస్త్రీయ, విధాన ఫ్రేమ్వర్క్లను మెరుగుపరచడం లక్ష్యంగా పెట్టుకుంది. ప్రస్తుతం ఇది మూడో దశలో ఉంది. నదీ పరీవాహక ప్రాంతం నిర్వహణ, నీటి పాలన వంటి రంగాలలో స్థిరమైన పరిష్కారాలను రూపొందించడంపై దృష్టి సారిస్తుంది. ఐఈడబ్లూపీ కింద భారత్, ఈయూలు తాపి, రామగంగ నదీ పరీవాహక ప్రాంతాల్లో నీటి సంరక్షణకు సహకరిస్తున్నాయి.

# జమిలి ఎన్నికలు అమలుచేసి చూపిస్తాం

● కేంద్ర హెూం మంత్రి అమిత్ షా ● జనగణనపై త్వరలో కార్యాచరణ ● కుల గణన అంశంపైనా స్పష్టత వస్తుంది: అమిత్ షా ● రైతులకు వ్యవసాయ నిధి, పంటలకు కనీస మద్దతు ధర పెంపు ● వంద రోజుల పాలనలో ప్రగతిని వెల్లడించిన అమిత్ షా

ఢిల్లీ: ప్రస్తుత ఎన్డీయే సర్కారు హయాంలోనే జమిలి ఎన్నికలు అమలుచేసి చూపుతామని కేంద్ర హెూం మంత్రి అమిత్ షా స్పష్టం చేశారు. కేంద్రంలో మళ్లీ అధికారం చేపట్టి వంద రోజులు పూర్తయిన సందర్భంగా ప్రభుత్వ పనితీరును వెల్లడించేందుకు మంగళవారం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. జనగణన కార్యాచరణపై అతిత్వరలో ప్రకటన చేస్తామని చెప్పారు. దీనిపై బహిరంగ ప్రకటన చేసినప్పుడు కులగణన అంశంపైనా స్పష్టత వస్తుందన్నారు. రైలు ప్రమాదాల నివారణకు అన్నిరకాల చర్యలు తీసుకొంటున్నామని, వీటి వెనుక కుట్రలు ఉంటే సాగనివ్వబోమన్నారు. రైతులకు సంబంధించి వ్యవసాయ నిధి ఏర్పాటు, 2024-25 ఖరీఫ్ సీజను నుంచి పంటలకు కనీస మద్దతుధర పెంపు వంటి నిర్ణయాలు తీసుకొన్నట్లు అమిత్ షా వెల్లడించారు. రూ.30,700 కోట్ల వ్యయంతో మెట్రో ప్రాజెక్టులు, రూ.28,600 కోట్ల పెట్టుబడితో 12 పారిశ్రామిక నడవాలకు గత వంద రోజుల్లో కేంద్రం ఆమోదం తెలిపిందన్నారు.

పార్లమెంటు త్వరలో ఆమోదించనున్న వక్ఫ్ సవరణ బిల్లుతో వక్ఫ్ ఆస్తులను పరిరక్షించడమే కాకుండా దుర్వినియోగం కాకుండా అడ్డుకుంటామన్నారు. 70 ఏళ్ల వయసు పైబడిన ఆరు కోట్లమంది వృద్ధులు లబ్ధి పొందేలా ఏటా రూ.5 లక్షల ఆరోగ్య కవరేజీతో ఆయుష్మాన్ భారత్ పథకాన్ని తీసుకువచ్చినట్లు అమిత్ షా తెలిపారు.

**క్రిమినల్ కేసులకు ఏడాదిలోగా పరిష్కారం:** కొత్త నేరన్యాయ చట్టాల కింద వేగంగా కేసులను పరిష్కరించబోతున్నట్లు కేంద్ర హెూంమంత్రి వెల్లడించారు. "వచ్చే మూడేళ్లలో కొత్త నేరన్యాయ చట్టాల కింద నమోదయ్యే ఎఫ్ఐఆర్ ఏదైనా ట్రయల్కోర్టు నుంచి సుప్రీంకోర్టు వరకు ఏడాదిలోపు పరిష్కారమయ్యేలా చూస్తాం" అని చెప్పారు.



"మణిపుర్ ఘటనలకు మూలకారణమైన భారత్ - మయన్మార్ సరిహద్దులో మొత్తం 1,500 కి.మీ.ల కంచె నిర్మాణం ప్రారంభించాం. చొరబాట్లను నిరోధించడానికి మయన్మార్ - భారత్ మధ్య ఉన్న రాకపోకల ఒప్పందాన్ని రద్దుచేసి కేవలం వీసా ఆధారంగా రాకపోకలు సాగించడానికి చట్టం తీసుకొచ్చాం. మైతేయ్లు, కుకీలతో చర్చలు జరుపుతున్నాం. ఈశాన్య రాష్ట్రాల్లో ఉగ్రవాద నిర్మూలన కోసం సరిహద్దు వివాదాలపై 11 ఒప్పందాలు చేసుకున్నాం" అని అమిత్షా వివరించారు.

# రాహుల్ హత్యకు కుట్ర జరుగుతోంది

● కేంద్ర ఎన్నికల సంఘానికి కాంగ్రెస్ ఫిర్యాదు ● రాహుల్‌ను ఉగ్రవాది అని సంభోదిస్తూ దాడి చేస్తామని బెదిరించారు ● ప్రజా సమస్యలపై రాహుల్ గాంధీ నిరంతరం ప్రశ్నిస్తున్నారు ● కేంద్రంపై రాహుల్ గాంధీ ఒత్తిడి తీసుకురావడం వారికి నచ్చడం లేదు: కాంగ్రెస్ సీనియర్ నేత అజయ్ మాకెన్

ఢిల్లీ: కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ హత్యకు కుట్ర జరుగుతోందని కాంగ్రెస్ నేతలు ఆరోపించారు. ఈమేరకు పలువురు బీజేపీ నేతలపై బుధవారం ఢిల్లీలోని తుగ్లక్ రోడ్ పోలీస్స్టేషన్లో ఫిర్యాదు చేశారు. కాంగ్రెస్ సీనియర్ నాయకుడు అజయ్ మాకెన్ ఫిర్యాదు ప్రతిని కేంద్ర ఎన్నికల సంఘానికి పంపారు. "రాహుల్ గాంధీని ఉగ్రవాది అని సంభోదిస్తూ పలువురు ఎన్డీఏ నేతలు,వారి మిత్రపక్షాలు ఆయనపై దాడి చేస్తామని బెదిరింపులకు పాల్పడుతున్నారు.రాహుల్ పేదలు, దళితులు,మహిళలు, విద్యార్థుల సమస్యలపై కేంద్రాన్ని నిరంతరం ప్రశ్నిస్తున్నారు. వారి సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తున్నారు.ఇది బీజేపీకు,దాని మిత్రవర్గాలకు నచ్చడం లేదు.అందుకే వారు రాహుల్పై ఇటువంటి విద్వేషపూరిత వ్యాఖ్యలు చేస్తున్నారు. ప్రజల్లో అశాంతి నెలకొనేలా చేయడానికి కుట్రలు పన్నుతున్నారు"అని ఫిర్యాదులో పేర్కొన్నారు. సెప్టెంబరు 11న రాహుల్పై బహిరంగ బెదిరింపులకు పాల్పడిన భాపా నేత తర్విందర్ సింగ్ మార్వా, రైల్వేశాఖ సహాయ మంత్రి రవ్నీత్ బిట్టు, శివసేన ఎమ్మెల్యే సంజయ్ గైక్వాడ్ల పేర్లను ఫిర్యాదులో పేర్కొన్నారు.రాహుల్ గాంధీ నాలుకను ఎవరైనా కోసేస్తే వారికి రూ.11లక్షల రివార్డు అందిస్తానంటూ



ఇటీవల మహారాష్ట్రలోని బుల్దానా నియోజకవర్గ శివసేన ఎమ్మెల్యే సంజయ్ గైక్వాడ్ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. భారత్లో రిజర్వేషన్ల వ్యవస్థను తొలగించాలనే ఆలోచనలో ఉన్నట్లు విదేశీ పర్యటనలో ఉండగా రాహుల్ వ్యాఖ్యానించారని, దీన్నిబట్టి కాంగ్రెస్ అసలు రూపం బయటపడిందని గైక్వాడ్ విమర్శించారు. గైక్వాడ్ వ్యాఖ్యలను కాంగ్రెస్ పార్టీ ఖండించింది. మనసంతా ద్వేషం నిండిన సేవకులే అటువంటి వ్యాఖ్యలు చేస్తారని,వారే నిజమైన ఉగ్రవాదుల ని అభివర్ణించింది.దీంతో రాహుల్ గాంధీపై వివాదాస్పద వ్యాఖ్యలు చేసినందుకు అతడిపై కేసు నమోదైంది. కాంగ్రెస్ శ్రేణుల ఫిర్యాదుతో బుల్దానా నగర పోలీస్ స్టేషన్లో పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు.

# హెజ్ బొల్లా పేజర్లు మావి కావు

లెబనాన్: పేలుళ్లకు కారణమైన హెజ్బొల్లా పేజర్లను తాము తయారు చేయలేదని గోల్డ్ అపోలో కంపెనీ వెల్లడించింది. ఈ మేరకు బుధవారం ప్రకటన జారీ చేసింది. ఆ పేజర్లు బుడాపెస్ట్లోని ఓ కంపెనీలో తయారయ్యాయని తెలిపింది. వాటిపై తమ కంపెనీ పేర్లు వాడటానికి మాత్రమే అనుమతి ఇచ్చామని ఆ ప్రకటనలో చెప్పింది. "మా కార్పొరేట్ ఒప్పందం ప్రకారం బీఏసీ కంపెనీ ఉత్పత్తులను కొన్ని ప్రాంతాల్లో విక్రయానికి కేవలం మా ట్రేడ్ మార్కు్ను వినియోగించుకోవడానికి అనుమతించాం. ఆ పేజర్ల డిజైన్, తయారీకి పూర్తిగా బీఏసీదే బాధ్యత" అని గోల్డ్ అపోలో వెల్లడించింది. కంపెనీ ఛైర్మన్ చింగ్ కుంగ్ మాట్లాడుతూ.. గత మూడేళ్ల నుంచి బీఏసీతో లైసెన్సింగ్ ఒప్పందం చేసుకొన్నట్లు చెప్పారు. కానీ, సదరు కాంట్రాక్టుకు సంబంధించిన ఎటువంటి ఆధారాలను సమర్పించలేదు.ఇక ఏఆర్ 924 పేజర్లను చాలా కఠినంగా ఉంటాయంటూ ఆ సంస్థ వెబ్సైట్లో నిన్నటి వరకు ఓ వాణిజ్య ప్రకటన ఉండేది. కానీ, దానిని తాజాగా తొలగించారు. ఈ పేజర్లో 100 అక్షరాల సందేశాలను కూడా అందుకోవచ్చని గతంలో వెల్లడించింది. బ్యాటరీ లైఫ్ 85 రోజుల వరకు ఉంటుందని కంపెనీ చెప్పింది. తాజాగా పేజర్ల పేలుళ్లలో లెబనాన్లో మొత్తం మృతుల సంఖ్య 12కు చేరింది.





# జమ్మూ కాశ్మీర్‌లో పోలింగ్ ప్రశాంతం

● సా.5 వరకు 58.19% ఓటింగ్ ● తొలిదశలో 24 స్థానాలకు పోలింగ్ ● 24 అసెంబ్లీ స్థానాల బరిలో 219 మంది అభ్యర్థులు ● దక్షిణ కాశ్మీర్ ప్రాంతంలోని 16 స్థానాలకు, జమ్మూ ప్రాంతంలోని 8 స్థానాలకు ఓటింగ్

శ్రీనగర్: జమ్మూ కశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల తొలి విడత పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. సాయంత్రం 5 గంటల వరకు 58.19 శాతం ఓటింగ్ నమోదైంది. ఇప్పటికీ చాలా పోలింగ్ బూత్ల వెలుపల ఓటర్లు పెద్ద సంఖ్యలో బారులు తీరి ఉన్నారు. రెండో దశ పోలింగ్ సెప్టెంబర్ 25న జరగనుంది. అత్యధిక ఓటింగ్ కిష్త్వార్ జిల్లాలో 77.23%, అత్యల్పంగా పుల్వామాలో 43.87% పోలింగ్ నమోదైంది. ఈరోజు 23.27 లక్షల మంది ఓటర్లు ఓటు వేయాల్సి ఉంది. జమ్మూకశ్మీర్లో తొలి దశ అసెంబ్లీ ఎన్నికలపై ప్రజల్లో ఉత్కంఠ నెలకొంది. బూత్ల వద్ద పెద్ద ఎత్తున ఓటర్లు బారులు తీరారు.

ఇందులో పురుషులు, మహిళలు, యువకులు, వృద్ధులు, వికలాంగులు ఉన్నారు. ఆర్టికల్ 370ని తొలగించిన తర్వాత కేంద్ర పాలిత ప్రాంతంలో ఇది మొదటి ఎన్నికలు. గత అసెంబ్లీ ఎన్నికలు 2014లో జరిగాయి. పీడీపీ అభ్యర్థి, పార్టీ అధినేత్రి మెహబూబా ముఫ్తీ కుమార్తె ఇల్తిజా ముఫ్తీ బిజ్బెహారా అసెంబ్లీ స్థానం నుంచి ఓటు వేశారు. కిష్త్వార్ బీజేపీ అభ్యర్థి షగున్ పరిహార్ తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. తొలి దశ ఓటింగ్లో దేశంలోని వివిధ రాష్ట్రాల్లో నివసిస్తున్న 35 వేల మందికి పైగా కశ్మీరీ పండిట్లు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. వారి కోసం మొత్తం 24 ప్రత్యేక బూత్లను ఏర్పాటు చేశారు. ఢిల్లీలో 4, జమ్మూలో 19, ఉదంపూర్లో 1 బూత్లు ఉన్నాయి.

జమ్మూ కాశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల మొదటి దశ 24 స్థానాలకు పోలింగ్ నిర్వహించారు. 24 అసెంబ్లీ స్థానాల్లో మొత్తం 219 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. తొలి దశలో దక్షిణ కాశ్మీర్ ప్రాంతంలోని 16 స్థానాలకు, జమ్మూ ప్రాంతంలోని ఎనిమిది స్థానాలకు ఓటింగ్ జరిగింది. 2014 అసెంబ్లీ ఎన్నికల మొదటి దశలో, దక్షిణ కాశ్మీర్లో 22 స్థానాలకు ఓటింగ్ జరిగింది. అప్పుడు మెహబూబా ముఫ్తీ పార్టీ పీడీపీ 11 సీట్లు గెలుచుకుంది. బీజేపీ, కాంగ్రెస్ చెరో 4 సీట్లు గెలుచుకున్నాయి. ఫరూక్ అబ్దుల్లా పార్టీ నేషనల్ కాన్ఫరెన్స్ 2 సీట్లు, సీపీఐ (ఎం)కి ఒక సీటు లభించింది.



# వన్ ట్రిలియన్ ఎకానమీనే సీఎం సంకల్పం

## రాహుల్ ఆలోచనతోనే కొత్త పాలసీ డిప్యూటీ సీఎం భట్టి

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: తెలంగాణ ఆవిర్భావం తర్వాత తొలిసారి ఎంఎస్ఎంఈల పాలసీని విడుదల చేసినట్లు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు. ఎంఎస్ఎంఈల పాలసీ విడుదల కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాబోయే కాలంలో ఎంఎస్ఎంఈల్లో సాంకేతికతను వాడుకోవాలి. ఎంఎస్ఎంఈలను కాపాడుకోవాలని రాహుల్ గాంధీ కోరారు. ఎక్కువ స్థాయిలో ఉపాధి కల్పిస్తున్న రంగం ఎంఎస్ఎంఈలు. ఈ పరిశ్రమలకు చెందిన 120 మంది ప్రముఖుల నుంచి సలహాలు, సూచనలు తీసుకున్నాం. హైదరాబాద్తోపాటు ఇతర జిల్లాలు సమానంగా అభివృద్ధి చెందాలన్నదే మా ప్రభుత్వ విధానం. మన రాష్ట్రం వన్ ట్రిలియన్ ఎకానమీ చేరుకోవాలని సీఎం సంకల్పించారు. పారిశ్రామిక పార్కులను అభివృద్ధి చేస్తాం. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో మౌలిక వసతులతో ప్లాట్ ఫ్యాక్టరీస్ ఏర్పాటు చేస్తాం. కొత్తగా క్లస్టర్లను ఏర్పాటు చేస్తున్నాం. కేంద్రం నుంచి ఆర్థిక సాయం పొందేందుకు సాంప్రదాయ, ప్రత్యామ్నాయం మార్గాలు చూశాం. సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు ఆర్థిక వృద్ధిలో ఎంతో కీలక పాత్ర పోషిస్తాయి. రాష్ట్రం నుంచి అంతర్జాతీయ స్థాయిలో ఎగుమతులు జరిగేలా అందుబాటులోకి తీసుకొచ్చాం అని తెలిపారు. రాహుల్ గాంధీ ఆలోచనలతోనే ఎంఎస్ఎంఈ నూతన పాలసీ తీసుకొచ్చాం. చాలా రాష్ట్రాల్లో ఎంఎస్ఎంఈలు మూతపడ్డాయి. ఇక్కడ ఇతర రాష్ట్రాలకు భిన్నంగా రూపొందించారు. ఎంఎస్ఎంఈ పాలసీ రూపొందించిన శ్రీధర్ బాబుకు ధన్యవాదాలు. ఆర్థిక వ్యవస్థ పటిష్ఠత కోసం ఎంఎస్ఎంఈలు కీలకం. దేశ జీడీపీకి, రాష్ట్ర జీడీపీకి ఎంఎస్ఎంఈ ఎంతో తోడ్పడుతుంది. దాదావు రూ. 80వేల కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు బహుళ జాతి కంపెనీలు ముందుకు వచ్చాయి. భారీ పరిశ్రమలకు ఎంఎస్ఎంఈల నుంచి పలు ఉత్పత్తులు ఎగుమతి అవుతాయి అని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క వెల్లడించారు.

# గిరిపుత్రుల జీవితాల్లో అక్షర దీపాలు

## మొట్టమొదటి కంటైనర్ పాఠశాల ఏర్పాటు



తెలంగాణ బ్యూరోప్రతినిధిః మన్యంలో మగ్గుతూ అక్షర జ్ఞానానికి నోచుకోని గిరిపుత్రులకు నాలుగు అక్షరాలు నేర్పాలనే తాపత్రయం ఫలించింది. మంత్రి సీతక్క తొలి ప్రయత్నం శభాష్ అంటూ ప్రశంసలు కురిపిస్తుంది.. ఆ మన్యం గుడాల్లో పాఠశాల శాశ్వత నిర్మాణానికి అటవీశాఖ ఆంక్షలు అడ్డురావడంతో అక్కడ కంటైనర్ పాఠశాల ఏర్పాటుచేసి ఆ గిరి పుత్రుల జీవితాల్లో అక్షర దీపాలు వెలిగించే ప్రయత్నాలు చేస్తున్నారు మంత్రి సీతక్క.. దేశంలో ప్రయోగాత్మకంగా ములుగు జిల్లాలో ప్రారంభించిన ఆ కంటైనర్ ప్రభుత్వ పాఠశాల .కోట్లాదిమంది భక్తుల కొంగు బంగారమైన సమ్మక్క సారక్క దేవతలు కొలువైన జిల్లా.. ప్రకృతి అందాలకు నెలవు.. నిత్యం వేలాది మంది పర్యాటిస్తుంటారు. అయితే, పక్షుల కిలకిల రావాలతో సహజత్వాన్ని తన గుండెలనిండా అలముకున్న ములుగు జిల్లాలో అక్షరాలకు నోచుకొని అడవి బిడ్డలు ఎంతోమంది ఉన్నారు.. ముఖ్యంగా గుత్తికోయగూడాల్లో కనీసం నాలుగు అక్షరాలు నేర్పే దారిలేదు.. వారికి విద్యా వైద్యం అందించాలనే తాపత్రయంతో ఆరాటపడ్డ మంత్రి సీతక్క ఆ అడవిబిడ్డల జీవితాల్లో వెలుగులు నింపే అక్షర దీపమయ్యారు..సీతక్క తాపత్రయానికి ములుగు జిల్లా కలెక్టర్ దివాకర ప్రయత్నం తోడైంది.. ఇంకేముంది తొలి ప్రయత్నంలోనే ఊహించని ప్రశంసలు.. గుడిసె నుంచి కంటైనర్ పాఠశాలలోకి వెళ్తున్న ఆ గిరిపుత్ర కళ్ళలో ఏదో తెలియని ఆనందం వెల్లువిరిసింది. ప్రతిమనిషి జీవితంలో కూడు.. గుడ్డ.. గూడు ఎంత ముఖ్యమో విద్యా- వైద్యం కూడా అంతే అవసరం అవి గుర్తించిన మంత్రి సీతక్క తన నియోజకవర్గం ప్రజలకు మెరుగైన విద్యా వైద్యం అందించాలి.. మన్యంలో మగ్గుతున్న గిరిపుత్రులను ఉన్నత శిఖరాలకు చేర్చాలనే లక్ష్యంతో తన ప్రయత్నాలు మొదలు పెట్టారు.. మొదటి ప్రయత్నంలో భాగంగా కంటైనర్ ఆసుపత్రి ఏర్పాటుచేసి మారుమూల ఏజెన్సీ గ్రామాలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్న మంత్రి సీతక్క ఇప్పుడు అదే మరో ప్రయత్నం చేపట్టారు.. అక్షర జ్ఞానం లేక అడవిలో మగ్గుతున్న మన్యం బిడ్డలకు మెరుగైన విద్య, వైద్యంను అందించడం కోసం అడుగులు వేస్తున్నారు.

గుత్తికోయగూడాల్లో కంటైనర్ పాఠశాలలు ఏర్పాటు చేసి..

వారికి మెరుగైన వసతులతో విద్యను అందించే ప్రయత్నాలు చేపట్టారు. తొలి ప్రయత్నం ఫలించింది. కన్నాయిగూడెం మండలంలోని బంగారుపల్లి గ్రామంలో కంటైనర్ పాఠశాలను ఏర్పాటుచేశారు. 13 లక్షల రూపాయల వ్యయంతో 25 అడుగుల పొడవు, 25 అడుగుల వెడల్పుతో ఆధునిక వసతులతో నిర్మించారు.. విద్యుత్ సరఫరా కూడా లేని ఈ గూడల్లో సోలార్ పవర్ ఏర్పాటు చేశారు.. ఈ కంటైనర్ పాఠశాలను మంత్రి సీతక్క చేతుల మీదుగా ప్రారంభించారు. చుట్టూ కనీసం పొరక వుల్ల కూడా లేని గడ్డిగుడిసె కింద ఇంతకాలం అక్షరాలు దిద్దుకుంటున్న గిరి పుత్రులను ఈ కంటైనర్ పాఠశాలలోకి తరలించి వారి జీవితాల్లో అక్షర జ్ఞానాన్ని నింపే ప్రయత్నం చేశారు.. అయితే ఈ గూడాలన్ని రిజర్వ్ ఫారెస్ట్ పరిధిలో ఉండటం వల్ల ఇక్కడ శాశ్వత నిర్మాణాలు చేపట్టడానికి అనుమతులు రావడంలేదు.. అటవీశాఖ ఆంక్షలు వల్ల రోడ్ల నిర్మాణం, ఇతర ప్రభుత్వ భవనాల నిర్మాణానికి, ప్రభుత్వ పాఠశాల నిర్మాణానికి కొన్ని ఆటంకాలు ఎదురవుతున్నాయి.. ఈ నేపథ్యంలో తన శక్తి మేరకు ఈ విధంగా కంటైనర్ స్కూళ్లు, ఆసుపత్రులు ఏర్పాటు చేస్తున్నానని సీతక్క తెలిపారు.

## ముఖ్యమంత్రి సహాయనిధికి

# కుమారి ఆంటీ విరాళం

### రూ.50వేల చెక్కును నేరుగా సీఎం రేవంత్కు అందజేత



తెలంగాణ బ్యూరోప్రతినిధిః ఇటీవల భారీ వర్షాల బీభత్సానికి తెలంగాణ రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాలు ముంపునకు గురైన విషయం తెలిసిందే. అయితే.. ముంపు బాధితులను ఆదుకోవడానికి తమకు తోచినంత ముఖ్యమంత్రి సహాయనిధికి విరివిగా విరాళాలు అందజేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే తాజాగా కుమారి అంటీ ముఖ్యమంత్రి సహాయనిధికి రూ.50వేలు విరాళం అందజేశారు. కుమారీ ఆంటీ తన కుమార్తెతో కలిసి సీఎం రేవంత్ రెడ్డికి రూ.50 వేల చెక్కును అందజేశారు.

ఇదిలా ఉంటే.. ముఖ్యమంత్రి సహాయనిధికి రూ.20లక్షలు విరాళం అందజేసింది టెక్నో పెయింట్స్ సంస్థ. జూబ్లీహిల్స్ నివాసంలో సీఎం రేవంత్ రెడ్డిని టెక్నో పెయింట్స్ డైరెక్టర్స్ ఆకునూరి శ్రీనివాస్ రెడ్డి, సీవీఎల్ఎన్ మూర్తి, అనిల్ కొండోత్ కలిసి చెక్ అందజేశారు. నిన్న టాలీవుడ్ మెగాస్టార్ చిరంజీవి సీఎం సహాయనిధికి రూ.50 లక్షల విరాళం అందించారు. అంతేకాకుండా, చిరంజీవి తన కుమారుడు, నటుడు రామ్ చరణ్ తరవున మరో రూ.50 లక్షలను కూడా అందజేశారు. ఇదే కాకుండా.. నటుడు అలీ సీఎం సహాయనిధికి రూ. 3 లక్షలు విరాళంగా అందజేశారు.

## అయోధ్య రాముడికి దుబ్బాక చేనేత వస్త్రాలు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: అయోధ్య బాల రాముడికి మరోసారి సిద్దిపేట జిల్లా దుబ్బాక చేనేత వస్త్రాలను అలంకరించారు. దుబ్బాక పట్టణంలోని హ్యాండ్లూమ్ అండ్ హ్యాండీక్రాఫ్ట్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ వారు తయారు చేసిన చేనేత వస్త్రాల్లో సోమవారం బాల రాముడు మెరిసిపోయారు. చేనేత మగ్గాలపై 80/100 లియా లెనిని ఫ్యాబ్రిక్తో గల 16 మీటర్ల తెలుపు రంగు వస్త్రాన్ని తయారు చేసి అందజేసినట్టు ఆ కంపెనీ వ్యవస్థాపకుడు బోడ శ్రీనివాస్ తెలిపారు. అయోధ్య బాలరాముడి విగ్రహానికి దుబ్బాక చేనేత వస్త్రాలు మరోసారి అలంకరించడంపై స్థానిక నేతన్నలు సంతోషం వ్యక్తంచేశారు.

# దివ్యాంగుల అభ్యున్నతికి కేంద్ర ప్రభుత్వం కృషి




తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: దివ్యాంగుల అభ్యున్నతికి కేంద్రప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని, ది వ్యాంగుల కోసం ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఎన్నో పథకాలను అమలు చేస్తున్నారని మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యుడు ఈటల రాజేందర్ అన్నారు. సికింద్రాబాద్ కంటోన్మెంట్ పరిధి బోయినపల్లిలో నిపిడ్ (నేషనల్ ఇనిస్టిట్యూట్ ఫర్ద ఎంపవర్మెంట్ పర్సన్స్ విత్ ఇంటెలెక్చువల్ డిజెబిలిటీస్) ఆడిటో రియంలో మంగళవారం దివ్యాంగుల అభ్యున్నతికి కోసం సహాయ ఉపకరణాల పంపిణీ చేశారు. ఎంపీ ఈటల రాజేందర్ ముఖ్య అతిథిగా పాల్గొని సంస్థ డైరెక్టర్ రామ్కుమార్తో కలిసి జ్యోతి ప్రజల్వన చేసి కార్యక్రమాన్ని ప్రా రంభించారు. జాతీయ, రాష్ట్ర నిధి ద్వారా దివ్యాంగులకు జాబ్ ఆఫర్ లెటర్లను, అర్హులైన లబ్ధిదారులకు మొబైల్ ఫోన్లు, బ్యాటరీతో నడిచే ట్రైసైకిళ్లను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ, దివ్యాంగుల అభ్యున్నతికి తన తోడ్పాటును అందించటానికి సహాయ సహకారాలందిస్తానన్నారు. కేంద్రప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవా లన్నారు. కార్యక్రమంలో బీజేపీ నాయకుడు భానుకా మల్లికార్జున్, కొల్లి నాగేశ్వరరావు, సంజయ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# హైడ్రా పేరుతో వసూళ్ల దందా

- సునీల్ కనుగోలు స్క్రిప్ట్ ప్రకారమే తిట్ల పురాణం
- బీఆర్ఎస్ నేత బాల్క సుమన్



తెలంగాణ బ్యూరోప్రతినిధిః తెలంగాణలో దరిద్రపు పాలన నడుస్తోందని మాజీ ఎమ్మెల్యే బాల్క సుమాన్ వ్యాఖ్యలు చేశారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ... ఇచ్చిన హామీలు చర్చకు రావొద్దనే రేవంత్ రెడ్డి డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని మండిపడ్డారు. సునీల్ కనుగోలు స్క్రిప్ట్ ప్రకారమే తిట్ల పురాణం... హైడ్రా డ్రామాలు అంటూ విరుచుకుపడ్డారు. ఇందిరమ్మ రాజ్యంలో అవినీతి కుటుంబ పాలన, దందాలు నడుస్తున్నాయన్నారు. పార్టీ ఫిరాయింపులపై రాహుల్ గాంధీది ఒక విధానం... రేవంత్ రెడ్డికి ఇంకో విధానమా అని ప్రశ్నించారు. హైడ్రా పేరుతో భయపెట్టి వసూళ్ల దందా చేస్తున్నారని ఆరోపించారు. రేవంత్ రెడ్డి బ్లాక్ మెయిల్కు బ్రాండ్ అంబాసిడర్ అంటూ దుయ్యబట్టారు. తమ్మిడి కుంట ఎఫ్టీఎల్లో ఉన్న ఎన్ కన్వెన్షన్ను కూలగొట్టిన సిపాయి హిమాయత్ సాగర్లో ఉన్న ఆనంద కన్వెన్షన్ ఎందుకు కూల్చలేదని నిలదీశారు. నాగార్జునను రూ.400 కోట్లు డిమాండ్ చేశారని... ఇవ్వనందుకే కూల్చారని ఇండస్ట్రీలో గుసగుసలు వినిపిస్తున్నాయన్నారు. ఫ్యూచర్ సిటీ పేరిట రియల్ ఎస్టేట్ దందా చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజా పాలన నడుస్తలేదని... ప్రతిపక్ష ఎమ్మెల్యేల మీద కేసులు పెడుతున్నారన్నారు. కేసీఆర్, కేటీఆర్తో పాటు తమ నాయకుల వ్యక్తిత్వాల మీద సోషల్ మీడియాలో ఫేక్ న్యూస్లు పెడుతున్నారన్నారు. రేవంత్ టీమ్లో ఉండి ఫేక్ న్యూస్లు పెడుతున్న వారిని కేసీఆర్, కేటీఆర్ వదిలిపెట్టినా తాను వదిలి పెట్టనని బాల్కసుమన్ హెచ్చరించారు.

## మోడీ పాలన సమర్థవంతంగా

# కొనసాగుతుంది



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: దేశంలో అన్ని సామాజికవర్గాల ప్రజల జీవన ప్రమాణాలు మెరుగు పర్చడమే లక్ష్యంగా మోడీ వంద రోజుల పాలన పూర్తి చేసుకున్నదని బీజేఎల్పి నాయకుడు ఏలేటి మహేశ్వర్ రెడ్డి అన్నారు. కార్మిక, కర్షక, శ్రామికుల అభివృద్ధికి మోడీ ప్రభుత్వం పెద్ద పీట వేస్తూ వెళ్తోందన్నారు. మహిళల సాధికారత కోసం మోడీ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తోంది. 75 ఏళ్ల పైబడిన ఆరు కోట్ల మందికి హెల్త్ కార్డులు ప్రొవైడ్ చేశారు. పర్యావరణాన్ని దృష్టిలో పెట్టుకొని ఈకో సిస్టాన్ని అభివృద్ధి చేస్తున్నారు. మ్యాన్ ఫ్యాక్చర్ హబ్గా ఇండియా వేగంగా దేశం అభివృద్ధి చెందుతోందన్నారు. ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక దేశంగా భారత్ నిలబడబోతోందన్నారు. దేశ అభివృద్ధి కొరకే జమిలి ఎన్నికలు.

జమిలి తో సమయం డబ్బు రెండు అదా అవుతాయని, దేశంలో నిత్యం ఏదో ఎన్నికలు జరుగుతున్నాయని, దీంతో దేశ అభివృద్ధికి కొంత ఆటంకం ఏర్పడుతుందన్నారు. దేశ అభ్యున్నతి కోసం తీసుకున్న నిర్ణయాలు కొంత మందికి నచ్చవు.జమిలీ ఎన్నికలకు కొంత సమయం పడుతుంది. అందుకే ప్రస్తుతం కొన్ని రాష్ట్రాలకు ఎన్నికలు. పార్లమెంట్లో జమిలి బిల్లు ప్రవేశ పెడతారు. అప్పుడు అందరికీ మాట్లాడే అవకాశం వస్తది. ప్రతిపక్షాలకు ఏదైనా అభ్యంతరం ఉంటే చర్చలో చెప్పొచ్చున్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలలో సగరులు చైతన్యవంతులై ముందడుగు వేయాలి

## సగర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో సగరులు చైతన్యవంతులై రాజకీయంగా ముందడుగు వేయాలని తెలంగాణ సగర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర పిలుపునిచ్చారు. బుధవారం నాగర్ కర్నూల్ పట్టణంలోని మేస్త్రీల సంఘం భవనంలో నిర్వహించిన జిల్లా సగర సంగం సర్వసభ్య సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జిల్లాలోని వివిధ గ్రామాలు మండలాల నుంచి హాజరైన సగర కుల నాయకులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో సగరులు అత్యధిక జనాభా కలిగిన నాగర్ కర్నూల్ జిల్లాలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో అత్యధిక పంచాయతీలు ఎంపీటీసీలు కైవసం చేసుకోవాలని పిలుపునిచ్చారు. రాజకీయంగా ముందడుగు వేసేందుకు సగరులంతా చైతన్యవంతులై ఏకతాటిపై ముందుకు నడవాలని సూచించారు. అధికార పార్టీతో పాటు అన్ని రాజకీయ పార్టీలు స్థానిక సంస్థల ఎన్నికలలో సగరులకు మెజారిటీ స్థానాలలో అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. సగరులను విస్మరించే ఏ పార్టీ అయినా ఓడించడానికి సగరులు ఏకమవుతారని తెలియజేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ముందు పెట్టిన ప్రధాన డిమాండ్ల సాధన కోసం తాము అన్ని జిల్లాలలో పటిష్టమైన కమిటీలను ఏర్పాటు చేస్తున్నామని తెలియజేశారు. అక్టోబర్ ఆరవ తేదీన నాగర్ కర్నూల్ జిల్లా సగర సంఘం నూతన కమిటీ ఎన్నికలు నిర్వహించనున్నట్లు ప్రకటించారు. జిల్లా నూతన కమిటీ ఎన్నికల నిర్వహణలో భాగంగా ప్రచార కమిటీని నియమించారు. సగర సంఘం నాగర్ కర్నూల్ టౌన్ అధ్యక్షులు బాలయ్య సగర అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌరక్క సత్యం సగర, రాష్ట్ర సంఘం ముఖ్య సలహాదారులు ఆర్ బి ఆంజనేయులు సగర, రాష్ట్ర ఉపాధ్యక్షులు మొల్ల బాబు సగర, వేముల వెంకటయ్య సగర, మోడల ఆంజనేయులు సగర, బుడ్డన్న సగర, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి లు వివేకానంద సగర, సంగిశెట్టి గంగాధర్ సగర, కార్యనిర్వాహక కార్యదర్శి చీర్ల విష్ణు సగర, రాష్ట్ర యువజన సంఘం అధ్యక్షులు మర్క సురేష్ సగర, ప్రధాన కార్యదర్శి ఉప్పరి మహేందర్ సగర, రాష్ట్ర మహిళా సంఘం ప్రధాన కార్యదర్శి విజయలక్ష్మి సగర, మాజీ జిల్లా అధ్యక్షులు ఆవుల భాస్కర్ బాబు సగర, మాజీ జిల్లా గౌరవాధ్యక్షులు భీమయ్య సగర, రాష్ట్ర మాజీ యువజన సంఘం ఉపాధ్యక్షులు పర్వతాలు సగర, జిల్లా మాజీ కోశాధికారి పద్మయ్య సగర, మాజీ రాష్ట్ర నాయకులు చంద్ర నారాయణ సగర, నాగర్ కర్నూల్ తాపీ మేస్త్రీల సంఘం అధ్యక్షులు రాముడు సగర జిల్లాలోని అన్ని మండలాల, గ్రామ కమిటీల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# బీజేపీ నేత దిష్టిబొమ్మ దహనం

## బీజేపీ క్షమాపణ చెప్పాలని కాంగ్రెస్ ఎమ్మెల్సీ బల్మూర్ డిమాండ్

తెలంగాణ బ్యూరోప్రతినిధిః బీజేపీ నాయకులు ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీపై చేస్తున్న అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా నారాయణగూడ చౌరస్తాలో బీజేపీ నేత దిష్టిబొమ్మను ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నేతలు దహనం చేశారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ ర్యాలీగా నారాయణగూడ చౌరస్తాలో నిరసన తెలిపారు కాంగ్రెస్ నేతలు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్ మాట్లాడుతూ.. బీజేపీ నాయకులు వెంటనే రాహుల్ గాంధీకి బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. రాహుల్ గాంధీపై వ్యాఖ్యలు చేసిన వారిపై పోలీస్ లు అట్టెంప్ట్ మర్డర్ కింద కేసు పెట్టాలన్నారు బల్మూరి వెంకట్. ప్రజా సమస్యల గురించి మాట్లాడకుండా బీజేపీ నాయకులు ఇష్టంవచ్చినట్లు మాట్లాడుతున్నారని ఆయన మండిపడ్డారు. రాహుల్ గాంధీ ప్రధాన మంత్రి అవుతారని బీజేపీ నాయకులు భయపడి ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారని ఆయన ధ్వజమెత్తారు. ప్రజల్లో రాహుల్ గాంధీపై పెరుగుతున్న ఆదరణను చూసి తట్టుకోలేకపోతున్నారని ఆయన వ్యాఖ్యానించారు. రాహుల్ గాంధీపై ఇకనైనా ఇలాంటి వ్యాఖ్యలు చేయడం మానుకోవాలని ఆయన హితవు పలికారు. లేదంటే బీజేపీ నాయకులను తిరుగనివ్వమని బల్మూరి వెంకట్ అన్నారు. ఇదిలా ఉంటే.. రాహుల్ గాంధీపై బీజేపీ నేతలు చేసిన వ్యాఖ్యలకు నిరసిస్తూ బీజేపీ తెలంగాణ రాష్ట్ర కార్యాలయం వద్ద ఆందోళనకు దిగారు కాంగ్రెస్ నేతలు. దీంతో.. బీజేపీ కార్యాలయం వద్ద ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. కాంగ్రెస్ నేతలను పోలీసులు అడ్డుకోవడంతో తోపులాట జరిగింది.

## కూల్చడం కాదు నిలబెట్టడం నేర్చుకోండి : కంచర్ల భూపాల్ రెడ్డి

తెలంగాణ బ్యూరోప్రతినిధిః నల్లగొండలోని బీఆర్ఎస్ పార్టీ ఆఫీస్ను కూల్చేయాలన్న హైకోర్టు ఆదేశం పై మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి స్పందించారు. హైకోర్టు ఆదేశాలను గౌరవిస్తామని చెప్పారు. అలాగే ఇచ్చిన ఆదేశంపై అప్పీల్కు వెళ్తున్నాం. అవసరమైతే సుప్రీం కోర్టును ఆశ్రయిస్తామని తెలిపారు. కూల్చేస్తుంటే చూస్తూ ఊరుకోం. రాష్ట్రంలో ఏ పార్టీ కార్యాలయానికి అనుమతి లేదన్నారు. కావాలనే కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతుందని విమర్శించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం కూల్చడమే పనిగా పెట్టుకుంది. కూల్చడం కాదు నిలబెట్టడం నేర్చుకుంటే మంచిదని హితవు పలికారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీల నుంచి దృష్టి మరల్చేందుకే ఇలాంటి చర్యలకు పాల్పడుతుం న్నారు. ఎన్నిక కుట్రలు చేసిన ప్రజాస్వామ్యయుతంగా పోరాడుతామన్నారు.

## తెలుగు రాష్ట్రాలకు యువ ట్రైనీ ఐపీఎస్ల కేటాయింపు

తెలంగాణ బ్యూరోప్రతినిధి: రెండు తెలుగు రాష్ట్రాలకు యువ ట్రైనీ ఐపీఎస్ లను కేటాయిస్తూ కేంద్రం బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఆంధ్రప్రదేశ్ కు హరియాణాకు చెందిన దీక్ష, తమిళనాడుకు చెందిన సుష్మిత, ఏపీకి చెందిన బొడ్డు హేమంత్ , మనీషా వంగల రెడ్డిలను కేటాయించింది. తెలంగాణ కు జమ్మూకశ్మీర్కు చెందిన మనన్ భట్ తెలంగాణకు చెందిన రుత్విక్ సాయి కొట్టే, సాయి కిరణ్, ఉత్తర ప్రదేశ్కు చెందిన యాదవ్ వసుంధరను కేటాయించారు.

# రాష్ట్రంలో శాంతి భద్రతలు క్షీణించాయి

- అత్యాచారాలు హత్యలు యధేచ్ఛగా కొనసాగుతున్నాయి
- టాలీవుడ్ కొరియోగ్రాఫర్ వేధింపు చర్య తీవ్రంగా పరిగణిస్తున్నాం
- మైనర్గా ఉన్నప్పటినుండి వేధింపులకు గురి చేస్తే
- లవ్ జిహాదీ కేసును తప్పించే ప్రయత్నం చేస్తున్నారు
- కేసు నీరుగార్చేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తుంది
- బిజెపి రాష్ట్ర మహిళా మోర్చా అధ్యక్షురాలు డాక్టర్ శిల్పారెడ్డి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: టాలీవుడ్ ఇండస్ట్రీలో ఓ యువతి (అసిస్టెంట్ కొరియోగరాఫర్)పై డ్యాన్స్ కొరియోగ్రాఫర్ షేక్ జానీ బాషా ( జానీ మాస్టర్ ) లైంగిక వేధింపుల ఘటనను తీవ్రమైన చర్యగా భావిస్తున్నాం. ఓ యువతిని ఐదేళ్ల పాటు నరకం చూపించడంతో పాటు, వేధింపులు, దాడులకు పాల్పడటం, మతం మారాలంటూ ఒత్తిళ్లకు గురిచేయడాన్ని భారతీయ జనతా పార్టీ తీవ్రంగా ఖండిస్తోందని బిజెపి రైలు మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు డాక్టర్ శిల్పారెడ్డి అన్నారు. భారతీయ జనతా పార్టీ మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు డాక్టర్ శిల్పారెడ్డి మీడియాతో మాట్లాడారు.

ఇది లవ్ జిహాద్ కేసు హిందూ అమ్మాయిని ట్రాప్ చేసినట్లు స్పష్టంగా ఎఫ్ఐఆర్ లో నమోదు చేసినప్పటికీ కేసును నీరుగార్చేందుకు నిందితుడిపై పనికిరాని కేసులు పెట్టడం ఏంటి..? ఇంతవరకు నిందితుడిని అరెస్టు చేయకపోవడం దుర్మార్గం. ఈ ఘటనకు కొందరు సినీ ఇండస్ట్రీ పెద్దలతో పాటు అధికార పార్టీ నాయకుల అండదండలు ఉన్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. రాష్ట్రంలో ఇప్పటికే మహిళలపై అత్యాచారాలు, హిందూ మహిళలను మతం మార్చి లైంగికంగా వేధించే ఘటనలు తీవ్రమైనా రాష్ట్ర ప్రభుత్వం చీమకుట్టినట్లు కూడా వ్యవహరించకపోవడం సిగ్గుచేటు. రాష్ట్రంలో శాంతి భద్రతలు పూర్తిగా క్షీణించాయి. దీనికి హోంశాఖను నిర్వహిస్తున్న ముఖ్యమంత్రి రేవంతడ్డి బాధ్యత వహించాలి. రాష్ట్రంలో ఎన్నో అరాచకాలు, అఘాయిత్యాలు జరుగుతున్నా హోంశాఖపై ఒక్కసారి కూడా సమీక్షించలేకపోవడంతో శాంతిభద్రతల పరిస్థితి మరింత దిగజారింది. రాష్ట్ర ప్రభుత్వం ఇలాంటి ఘటనలను తేలికగా తీసుకోవడాన్ని తీవ్రంగా పరిగణిస్తున్నాం. అసిస్టెంట్ కొరియోగ్రాఫర్ పై వేధింపులకు, లవ్ జిహాదీ చర్యలకు పాల్పడిన షేక్ జానీపై గతంలోనూ నేరచరిత్ర ఉందని, 2015లో ఓ కాలేజీలో మహిళపై దాడి కేసులో 2019లో మేడ్చల్ కోర్టు ఆరునెలల పాటు జైలుశిక్ష విధించినట్లు స్వయంగా పోలీసులే వెల్లడించారు. తాజాగా మరోసారి మహిళా డ్యాన్సర్ పై, మైనర్ గా ఉన్నప్పటి నుంచీ వేధింపులకు పాల్పడినట్లు ఫిర్యాదు చేసినప్పటికీ ఈ కేసును చులకనగా తీసుకోవడాన్ని బిజెపి మహిళా మోర్చా తీవ్రంగా ఖండిస్తోంది. ఇటువంటి చర్యలపై రాష్ట్ర ప్రభుత్వం, పోలీసు యంత్రాగం దృష్టికి తీసుకువచ్చినప్పటికీ ఎవరి ఒత్తిళ్లకు తలొగ్గకుండా ఈ కేసును విచారణను జరిపి నిందితుడిపై కఠిన చర్యలు తీసుకోవాలని భారతీయ జనతా పార్టీ మహిళా మోర్చా డిమాండ్ చేస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం ఈ కేసును తీవ్రంగా పరిగణించి, చట్టపరంగా పారదర్శకంగా విచారణను జరిపించేలా చర్యలు తీసుకోవాలి, లేనిపక్షంలో బిజెపి మహిళా మోర్చా ఆధ్వర్యంలో బాధిత మహిళలకు న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామని శిల్పా రెడ్డి హెచ్చరించారు.

## ఘనంగా ముగిసిన వినాయక నవరాత్రి ఉత్సవాలు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: వినాయక చవితి సందర్భంగా ప్రతిష్టించిన గణనాథులను నిమజ్జనానికి తరలించారు. 11 రోజులపాటు ఘనంగా పూజలు నిర్వహించి, సాయంత్రం వేళల్లో భజనలు, సంస్కృతి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సంగారెడ్డి జిల్లా టేక్మాల్ మండల పరిధిలోని తంప్లూర్ గ్రామంలో వినాయకుని పూజలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ఖలీల్, లక్ష్మణ్, వాసిం, సంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

# అరుదైన రికార్డ్ సాధించిన రాందేవ్ రావ్ హాస్పిటల్




- ఎన్ఏబిహెచ్ డిజిటల్ హెల్త్ స్టాండర్డ్స్లో రాందేవ్ రావ్ హాస్పిటల్
- ఇండియాలోని మొదటి వంద హాస్పిటల్స్లో ప్రముఖ స్థానం
- తెలంగాణలోనే మొదటి నాలుగు హాస్పిటల్స్లో అరుదైన స్థానం సాధించిన రాందేవ్ రావ్
- ఎన్ఏబిహెచ్ చేతుల మీదగా పురస్కారం అందుకున్న రాందేవ్ రావు హాస్పిటల్ క్వాలిటీ జనరల్ మేనేజర్ క్రాంతి కుమార్

న్యూఢిల్లీ బ్యూరో ప్రతినిధి: ఎన్ ఏ బి హెచ్ డిజిటల్ హెల్త్ స్టాండర్డ్స్ యొక్క ఛాంపియన్లను సత్కరించడానికి ఎన్ ఎ బి హెచ్ ఒక ఈవెంట్ను నిర్వహించింది. అశోక్ హోటల్, ఢిల్లీలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించాయి, ఈ గుర్తింపును పొందిన భారతదేశం మొత్తంలో మొదటి వంద ఆసుపత్రులను ప్రశంసించటం జరిగింది.తెలంగాణ నుంచి కేవలం నాలుగు ఆసుపత్రులు మాత్రమే ఈ గుర్తింపును సాధించాయి.

అందులో కూకట్ పల్లిలో రాందేవ్రావు హాస్పిటల్ రజిత పతకం సాధించడం గర్వం గా ఉంది అని హాస్పిటల్ మెడికల్ డైరెక్టర్ డాక్టర్ కమలాకర్ గారు సీఈవో డాక్టర్ యోబు గ తెలిపారు.

దేశవ్యాప్తంగా ఇంతటి అరుదైన గుర్తింపును పొందడం ఎంతో గర్వించ తగిన విషయం అని హాస్పటల్ యాజమాన్యమైన విక్రమ్ దేవ్ రావు, మీరా రావు, అపర్ణ, ప్రశాంత్ రావు తెలిపారు. హాస్పిటల్ సీఈవో డాక్టర్ యోబు మాట్లాడుతూ ఇంతటి అరుదైన గుర్తింపును పొందటానికి సహకరించినటువంటి హాస్పటల్ యాజమాన్యానికి ముఖ్యంగా క్వాలిటీ కంట్రోల్ టీం జనరల్ మేనేజర్ క్రాంతికుమార్, భారతి, ఐటీ సర్వీసెస్ మేనేజర్ రవీందర్, గోపి కృష్ణ, ఉమశంకర్ ఆసుపత్రి సిబ్బంది ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

సూర్య
features@suryaa.com



కలర్స్
LIFE IS A RAINBOW
సూర్య
హైదరాబాద్
గురువారం
19 సెప్టెంబర్ 2024


# హస్తినను ఏలనున్న ఆతిషి మార్లేనా

- ముచ్చటగా మూడో మహిళా ముఖ్యమంత్రి
- కేజ్రీవాల్ రాజీనామాతో సిఎంగా ఎన్నిక



ఆతిషి మార్లేనా సింగ్.. దిల్లీ కొత్త ముఖ్యమంత్రి కాబోతున్నారు. ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత అరవింద్ కేజ్రీవాల్ ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించిన సంగతి తెలిసిందే. దాంతో, తదుపరి ముఖ్యమంత్రిగా పార్టీ అతిషిని ఎంపిక చేసింది. మనీషి కుమార్ సిసోడియా కూడా ఆమెకు మద్దతు తెలిపారు. దిల్లీలోని కేజ్రీవాల్ నివాసంలో జరిగిన లెజిస్లేటివ్ పార్టీ సమావేశం ఈ మేరకు నిర్ణయం తీసుకుంది. ఈ సమావేశం తరువాత తాను లెఫ్టినెంట్ జనరల్‌కు రాజీనామా పత్రాన్ని అందజేస్తానని కేజ్రీవాల్ ప్రకటించారు. మరిన్ని వివరాలలోకి వెళితే...



ఢిల్లీ ముఖ్యమంత్రి పదవికి అరవింద్ కేజ్రీవాల్ రాజీనామా చేశారు. ఆయన స్థానంలో కొత్త సీఎంగా విద్యాశాఖ మంత్రి ఆతిశీ (43) బాధ్యతలు చేపట్టనున్నారు. కేజ్రీవాల్‌ను తిరిగి ముఖ్యమంత్రి పీఠంపై కూర్చోబెట్టటమే లక్ష్యంగా పని చేస్తానని ఆమె తెలిపారు. మంగళవారం ఉదయం కేజ్రీవాల్ అధికారిక నివాసంలో ఆప్ ఎమ్మెల్యేలు సమావేశమయ్యారు. కొత్త సీఎంగా ఆతిశీ పేరును కేజ్రీవాల్ స్వయంగా ప్రతిపాదించారు. ఎమ్మెల్యేలందరూ ఏకగ్రీవంగా మద్దతు తెలిపారు. దీంతో ఆప్ శాసనసభాపక్ష నేతగా ఆతిశీ ఎన్నికయ్యారు. అనంతరం, సాయంత్రం 4 గంటల ప్రాంతంలో ఆతిశీ, ఆప్ నేతలతో కలిసి కేజ్రీవాల్.. ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ (ఎల్జీ) వీకే సక్సేనాను కలుసుకుని తన రాజీనామాను సమర్పించారు. కొత్త ప్రభుత్వం ఏర్పాటుకు అవకాశం ఇవ్వాలని కోరుతూ ఎమ్మెల్యేల మద్దతు ఉన్న లేఖను గవర్నర్‌కు ఆతిశీ అందజేశారు. కేజ్రీవాల్ రాజీనామాను, ఆతిశీ లేఖను ఎల్జీ రాష్ట్రపతికి పంపిస్తారని, అవి ఆమోదం పొందగానే ప్రభుత్వ ఏర్పాటుకు, సీఎంగా ప్రమాణ స్వీకారానికి ఆతిశీని ఆహ్వానిస్తారని అధికార వర్గాలు తెలిపాయి. ఈ నెల 26-27 తేదీల్లో ఢిల్లీ అసెంబ్లీ సమావేశం కానుంది. ఈ సమావేశాల్లోనే ఆతిశీ తన ప్రభుత్వ మెజారిటీని నిరూపించుకునే అవకాశముంది.

## మూడవ మహిళా ముఖ్యమంత్రిగా



ఢిల్లీ సీఎంగా బాధ్యతలు స్వీకరించనున్న మూడవ మహిళా ముఖ్యమంత్రిగా అతిషి రికార్డులకెక్కనున్నారు. ఇంతకుముందు సుష్మా స్వరాజ్, షీలా దీక్షిత్ ఢిల్లీ సీఎంగా బాధ్యతలు నిర్వర్తించారు. లిక్కరీ పాలసీ కేసులో అరెస్ట్ అయి ఇటీవలే బెయిల్‌పై బయటికి వచ్చిన ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ మరికాసేపట్లో తన పదవికి రాజీనామా చేసారు

## జీవనయానం

ఢిల్లీ యూనివర్సిటీ ప్రొఫెసర్ విజయ్ కుమార్ సింగ్, త్రిప్తా వాహీ దంపతులకు మధ్యప్రదేశ్ రాష్ట్రం బోపాల్ లో అతిషి జన్మించారు. అతిషి తన పాఠశాల విద్యను న్యూ ఢిల్లీలోని స్ప్రింగ్‌డేల్ స్కూల్‌లో పూర్తి చేశారు, సెయింట్ స్టీఫెన్స్ కాలేజీలో హిస్టరీ అభ్యసించారు. చెవెనింగ్ స్కాలర్‌షిప్‌పై ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయంలో మాస్టర్స్ డిగ్రీని పొందారు. కొన్ని సంవత్సరాల తరువాత, అతను విద్యా పరిశోధనలో రోడ్స్ స్కాలర్‌గా ఆక్స్‌ఫర్డ్ నుండి తన రెండవ మాస్టర్స్ డిగ్రీని పొందాడు. అతిషి మధ్యప్రదేశ్‌లోని ఒక చిన్న గ్రామంలో 7 సంవత్సరాలు గడిపారు. అక్కడ ఆమె సేంద్రీయ వ్యవసాయం, ప్రగతిశీల విద్యా వ్యవస్థలలో పాలుపంచుకున్నారు. ఎన్జీవోలతో కూడా పనిచేశారు

## రాజకీయ ప్రయాణం

రాజకీయాల్లోకి ప్రవేశించే ముందు, అతిషి తన భర్త ప్రవీణ్ సింగ్,ఐఐటి ఢిల్లీ మరియు ఐఐఎం అహ్మదాబాద్‌లో పూర్వ విద్యార్థి, మధ్యప్రదేశ్‌లోని ఒక చిన్న గ్రామంలో సేంద్రీయ వ్యవసాయం మరియు విద్యా కార్యక్రమాలలో నిమగ్నమై ఏడు సంవత్సరాలు గడిపారు. అక్కడ అనేక లాభాపేక్షలేని సంస్థలతో ఆమె అట్టడుగు స్థాయి పని చేయడం వలన ఆమె ఆప్ సభ్యులతో కలసి రాజకీయ ప్రయాణానికి నాంది పలికింది. ఢిల్లీ కొత్త సీఎంగా అతిషి ఎంపికకు కొన్ని కారణాలు ఉన్నాయి. 2013 నుంచే ఆప్‌లో విధాన నిర్ణయాల్లో ఆమెది కీలక పాత్ర పోషించారు. 2013 ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల కోసం పార్టీ మ్యానిఫెస్టో డ్రాఫ్టింగ్ కమిటీలో ఆమె ముఖ్యమైన పాత్రతో అతిషి రాజకీయ జీవితం ప్రారంభమైంది 2015-18 వరకు డిప్యూటీ సీఎం సిసోడియాకు సలహాదారుగా పనిచేశారు. 2020లో కల్కాజీ నుంచి ఎంఎల్ఏగా గెలిచి పిడబ్ల్యుడి, విద్య, కల్చర్, టూరిజం మంత్రిగా బాధ్యతలు చేపట్టారు. కేజ్రీ, సౌరభ్, సిసోడియా, జైన్ జైలుకెళ్లినప్పుడు పార్టీని, ప్రభుత్వాన్ని దగ్గరుండి నడిపించారు. వ్యవస్థలపై పట్టు, కేజీ గీసిన గీత దాటకపోవడం ఆమెకు కలిసొచ్చిన అంశాలు.. ఆప్‌క్క ప్రారంభ విధానాలను రూపొందించడంలో ఆమె త్వరగా కీలక స్వరం అయింది. ఆప్‌లో రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యురాలు, ఆమె కల్కాజీ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్నారు మరియు పార్టీ తూర్పు ఢిల్లీ యూనిట్‌ను పర్యవేక్షిస్తున్నారు. ఆమె మాజీ విద్యా మంత్రి మనీష్ సిసోడియాకు సలహాదారుగా ఉన్న సమయంలో విద్యారంగంలో ఆమె ప్రభావం ప్రత్యేకంగా చెప్పుకోదగినది, అక్కడ ఆమె ఢిల్లీ ప్రభుత్వ పాఠశాలల స్థితిని మార్చడంలో కీలక పాత్ర పోషించింది. ఆమె క్రియాశీలత విద్యకు మించి విస్తరించింది. మద్యం కుంభకోణం కేసులో అరవింద్ కేజ్రీవాల్ అరెస్టుకు వ్యతిరేకంగా నిరసనలు మరియు ఢిల్లీ నీటి సంక్షోభం మరియు స్వాతి మలివాల్ దాడి కేసులో బలమైన వైఖరిని తీసుకోవడంతో సహా అతిషి ప్రధాన రాజకీయ పోరాటాలలో ముందు వరుసలో ఉన్నారు.

## ఢిల్లీ మంత్రిగా

మార్చి 2023లో మంత్రిగా నియమితులైన అతిషి, ఢిల్లీ ప్రభుత్వంలోని ఇతర మంత్రిల కంటే ఎక్కువ 14 పోర్ట్‌ఫోలియోలను నిర్వహించి, తన ప్రభావాన్ని విస్తరించారు. ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్, అవినీతి కేసులో జైలులో ఉన్న సమయంలో, ఢిల్లీ ప్రభుత్వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు తన స్థానంలో జాతీయ జెండాను ఎగురవేయడానికి ఆమెను నామినేట్ చేయడం ఆమె ప్రాముఖ్యతను నొక్కి చెబుతుంది. ఢిల్లీ యొక్క రాజకీయ దృశ్యంలో అతిషి యొక్క పెరుగుదల ఆమె అంకితభావం, తెలివి మరియు విధానం మరియు క్రియాశీలత రెండింటినీ నావిగేట్ చేయగల సామర్థ్యానికి నిదర్శనం.

## సంక్షోభ సమయంలో ఆతిషి నాయకత్వం

ఇప్పుడు రద్దు చేయబడిన ఎక్సైజ్ పాలసీ కేసులో అరవింద్ కేజ్రీవాల్ అరెస్టు తర్వాత ఆమె బహుళ రాజకీయ మరియు పరిపాలనా సంక్షోభాలను ఎదుర్కొన్నందున ఆప్‌లో అతిషి ప్రాముఖ్యతను సంతరించుకుంది. మార్చి 21న ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ కేజ్రీవాల్‌ను అరెస్టు చేసిన తర్వాత, ఆమె పార్టీ యొక్క అనేక బాధ్యతలను స్వీకరించారు, కీలకమైన ప్రజా ముఖంగా మారింది. లోక్‌సభ ఎన్నికల సమయంలో ఆప్ ఎన్నికల ప్రచారానికి ఆమె నాయకత్వం వహించారు. జూన్‌లో, హర్యానా ప్రభుత్వం ఢిల్లీకి నీటి కేటాయింపులకు వ్యతిరేకంగా నిరవధిక నిరాహారదీక్ష చేయడం, కీలక సమస్యలను పరిష్కరించడంలో ఆమె నిబద్ధతను ఎత్తిచూపడం పట్ల అతిషి తన నిరసనకు ముఖ్యాంశాలుగా నిలిచారు.



## 'మర్లెనా' చుట్టూ వివాదాలు

2018లో, శ్రీమతి అతిషి తన పేరుకు సంబంధించి వివాదానికి కేంద్రంగా నిలిచారు. ప్రచార సమయంలో ఆమె ఇంటిపేరు మరియు మతం వివాదాస్పదంగా మారడంతో ఆమె తన "విదేశీ ధ్వని" ఇంటిపేరు మార్లెనాను వదులుకుంది, తూర్పు ఢిల్లీ లోక్‌సభ స్థానంలో బిజెపికి చెందిన గౌతమ్ గంభీర్‌పై పోటీ చేసింది. మార్లెనా అనే పేరు, మార్క్స్ మరియు లెనిన్‌ల కలయిక, ఆమె తల్లిదండ్రులు విజయ్ సింగ్ మరియు త్రిప్తా వాహి ఇద్దరూ ప్రొఫెసర్‌లు ఆమెకు పెట్టారు. శ్రీమతి అతిషిని రక్షించే ప్రయత్నంలో, సిసోడియా తన కులాన్ని మరియు మతాన్నిలో పోస్ట్ చేసింది, ఇది మోడల్ ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించినందుకు ఎన్నికల సంఘం అతనిపై చర్య తీసుకునేలా చేసింది. ఆమె చివరికి 2019 సార్వత్రిక ఎన్నికలలో మూడవ స్థానంలో నిలిచింది బిజెపికి చెందిన గౌతమ్ గంభీర్ సీటును గెలుచుకున్నారు.

విద్య వెంకట్ తెలంగాణ బ్యూరో, 9391618181

## ముందస్తు ఎన్నికలు?




'కేజ్రీవాల్ నన్ను విశ్వసించి ఎమ్మెల్యేను, మంత్రిని, ఇప్పుడు సీఎంని చేశారు. ఆప్‌లోనే ఇది సాధ్యం' అని పేర్కొంటూ కేజ్రీవాల్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కేజ్రీవాల్‌ను తిరిగి సీఎంను చేయటమే లక్ష్యంగా రానున్న రోజుల్లో పని చేస్తానన్నారు. "మీ బిడ్డ, సోదరుడు అయిన కేజ్రీవాల్‌ను మళ్లీ సీఎంను చేయండి" అని ప్రజలకు పిలుపునిచ్చారు. "ఢిల్లీలో ఒకరే ముఖ్యమంత్రి. ఆయనే కేజ్రీవాల్' అని పేర్కొన్నారు. మరోవైపు, ఆతిశీ సీఎం పదవిని చేపట్టిన అనంతరం.. త్వరలోనే అసెంబ్లీని రద్దు చేస్తారని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. నవంబరులో మహారాష్ట్ర, ఝార?ండ్‌లతోపాటు ఢిల్లీలో అసెంబ్లీ ఎన్నికలు జరగాలని కేజ్రీవాల్ కోరుకుంటున్న దృష్ట్యా.. అసెంబ్లీ రద్దు నిర్ణయం తీసుకోవచ్చని ఆ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. ప్రస్తుత ఢిల్లీ అసెంబ్లీ గడువు వచ్చే ఏడాది ఫిబ్రవరి 23వ తేదీ వరకు ఉంది. షెడ్యూల్ ప్రకారమైతే ఫిబ్రవరిలోనే అక్కడ అసెంబ్లీ ఎన్నికలు జరుగుతాయి.



# ఐసీసీ టీ20 ఆటగాళ్ల ర్యాంకింగ్స్ విడుదల




- నంబర్ వన్ ఆల్ రౌండర్ లియామ్ లివింగ్‌స్టోన్
- భారత ఆల్ రౌండర్లలో హార్దిక్ పాండ్యా
- టాప్-10లో ఏకైక ఆటగాడు హార్దిక్

లండన్ : అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసీసీ) బుధవారం టీ20 ఆటగాళ్ల ర్యాంకింగ్సును విడుదల చేసింది. ఇంగ్లండ్ ఆల్రౌండర్ లియామ్ లివింగ్స్టోన్ తన అద్భుతమైన ప్రదర్శనతో ర్యాంకింగ్స్లో దూసుకెళ్లి నంబర్ వన్ ఆల్ రౌండర్గా నిలిచాడు. ఇటీవల ఆస్ట్రేలియాతో ముగిసిన మూడు మ్యాచ్ల టీ20 సిరీస్లో లియామ్ బ్యాట్, బాల్తో అదరగొట్టాడు. లివింగ్స్టోన్ రెండు మ్యాచ్లో 124 పరుగులు చేసి ఐదు వికెట్లు తీశాడు. ఒక మ్యాచ్లో లియామ్ లివింగ్స్టోన్ 47 బంతుల్లో 6 ఫోర్లు, 5 సిక్సర్లతో 87 పరుగులతో ఇన్నింగ్స్ ఆడాడు. అతని ఇన్నింగ్స్తో ఇంగ్లండ్ రెండో టీ20లో 194 పరుగుల లక్ష్యాన్ని ఛేదించింది.

రెండు మ్యాచ్లలో అతను అత్యుత్తమ ప్రదర్శన చూపించడంతో.. లియామ్ ఏడు స్థానాలు ఎగబాకి ర్యాంకింగ్స్లో నంబర్ వన్ దూసుకొచ్చాడు. అంతకుముందు.. మొదటి స్థానంలో మార్కస్ స్టైనిస్ ఉండగా.. అతను రెండు స్థానాలు కోల్పోయాడు. భారత ఆల్రౌండర్లలో టాప్-10లో హార్దిక్ పాండ్యా ఏకైక ఆటగాడిగా ఉన్నాడు. హార్దిక్ 199 పాయింట్లతో ఏడో స్థానంలో, అక్షర్ పటేల్ 149 పాయింట్లతో 11వ స్థానంలో కొనసాగుతున్నారు. మరోవైపు.. బ్యాట్స్మెన్ ర్యాంకింగ్స్లో ఆస్ట్రేలియా బ్యాట్స్మెన్ జోస్ ఇంగ్లీష్ టాప్-10లో చోటు దక్కించుకున్నాడు. 13 స్థానాలు ఎగబాకి 10వ ర్యాంక్కు చేరుకున్నాడు. అలాగే.. ట్రావిస్ హెడ్ స్థానం అలానే ఉండగా.. భారత టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ రెండో స్థానంలో కొనసాగుతున్నాడు.

# నేడే భారత్-బంగ్లాదేశ్ తొలి టెస్ట్




- చెపాక్ టెస్టు పిచ్‌పై సర్వత్రా ఆసక్తి
- 6 నెలల విరామం తర్వాత బరిలోకి దిగుతున్న టీమ్ ఇండియా
- సొంతగడ్డపై బంగ్లాదేశ్‌తో రెండు మ్యాచ్ల సిరీస్
- గురువారం నుంచి చెన్నైలో మ్యాచ్

చెన్నై: దాదావు ఆరు నెలల విరామం తర్వాత టెస్టు మ్యాచ్ ఆడబోతోంది టీమ్ఇండియా. సొంతగడ్డపై బంగ్లాదేశ్తో రెండు మ్యాచ్ల సిరీస్ గురువారం చెన్నైలో ఆరంభం కాబోతోంది. మామూలుగా బంగ్లాతో మ్యాచ్ అంటే విజయం నల్లేరుపై నడకే అనుకుంటాం. కానీ ఇటీవలే పాకిస్థాన్ను దాని సొంతగడ్డపై చిత్తు చేసిన ఉత్సాహంతో ఈ సిరీస్లో అడుగుపెడుతోందా జట్టు. పాక్పై ఆ జట్టు సంచలన విజయాల్లో కీలక పాత్ర స్పిన్నర్లదే. దీంతో స్పిన్కు బాగా అనుకూలమని పేరున్న చెన్నైలో బంగ్లా బౌలర్లతో భారత బ్యాటర్లకు ఇబ్బందులు తప్పవన్న అంచనాలున్నాయి. ఎప్పుడూ ప్రత్యర్థి జట్లను స్పిన్ బలంతోనే టీమ్ఇండియా దెబ్బ కొడుతుంటుంది. కానీ చెపాక్ పిచ్ స్పిన్ స్వర్గధామంగా ఉంటే బంగ్లా బౌలర్లూ బాగానే ఉపయోగించుకుని భారత బ్యాటర్లకు చెక్ పెట్టే ప్రమాదముంది. ఈ నేపథ్యంలో చెపాక్ వికెట్ ఎలా ఉండబోతోందనే ఆసక్తి నెలకొంది. ప్రస్తుతం చెన్నైలో వాతావరణం పొడిగా ఉంది. బాగా ఎండలు కాస్తున్నాయి. పిచ్పై పచ్చిక ఉంది. మ్యాచ్ సమయానికి పచ్చికను తగ్గించడం లేదా పూర్తిగా తొలగించడం చేయొచ్చు. అయితే పిచ్ మరీ పొడిబారితే రెండో రోజుకే పగుళ్లు వచ్చి బంతి విపరీతంగా తిరిగేందుకు ఆస్కారముంది. అందుకే ప్రస్తుత పొడి వాతావరణాన్ని దృష్టిలో ఉంచుకుని పిచ్ను తడువుతున్నట్లు సమాచారం. మ్యాచ్లో చెపాక్ పిచ్ స్పిన్నర్లకు అనుకూలించినా.. మరీ బంతి గింగిరాలు తిరిగేలా మాత్రం ఉండకపోవచ్చని తెలుస్తోంది.

సమతూకంతో ఉండేలా వికెట్ను సిద్ధం చేస్తున్నారట. గత రెండు వారాలుగా చెన్నైలో వాతావరణం వేడిగా ఉంటోంది. ఉష్ణోగ్రత 30 డిగ్రీలకు పైనే ఉంటోంది. అందుకే పిచ్కు నీళ్లు పడుతున్నారు. మ్యాచ్ సాగేకొద్దీ స్పిన్నర్ల ప్రభావం పెరుగుతుంది. బ్యాటర్లు స్పిన్ను కాచుకోవడానికి సిద్ధంగా ఉండాలి అని ఓ సీనియర్ క్యూరేటర్ తెలిపాడు.

## ఎఫ్ఐహెచ్ అవార్డుల రేసులో శ్రీజేశ్, హర్మన్‌ప్రీత్




లుసానె (స్విట్జర్లాండ్): భారత హాకీ స్టార్లు హర్మన్ప్రీత్ సింగ్, పీఆర్ శ్రీజేశ్ ఎఫ్ఐహెచ్ అవార్డుల రేసులో నిలిచారు. అంతర్జాతీయ హాకీ సమాఖ్య మంగళవారం ప్రకటించిన కుదించిన జాబితాలో హర్మన్ప్రీత్ (ఉత్తమ ప్లేయర్), శ్రీజేశ్ (ఉత్తమ గోల్కీపర్) చోటు దక్కించుకున్నారు. ఇటీవల పారిస్ ఒలింపిక్స్లో కాంస్య పతకం గెలవడంలో హర్మన్ప్రీత్, శ్రీజేశ్లది కీలకపాత్ర. ఈ క్రీడల్లో 10 గోల్స్ కొట్టిన హర్మన్ప్రీత్ ప్లేయర్ ఆఫ్ ద టోర్నీగా నిలిచాడు. ఉత్తమ ఆటగాడి రేసులో థియరీ బ్రింక్మ్యాన్ (నెదర్లాండ్స్), జోప్ డిమోల్ (నెదర్లాండ్స్), హన్నెస్ ముల్లర్ (జర్మనీ), వాలెస్ (ఇంగ్లాండ్) కూడా హర్మన్ప్రీత్కు పోటీగా ఉన్నారు. మరోవైపు ఒలింపిక్స్ సెమీస్లో బ్రిటన్పై షూటౌట్లో గొప్పగా రాణించిన శ్రీజేశ్.. స్పెయిన్తో కాంస్య పతక పోరులోనూ అదరగొట్టాడు. అతడు ఉత్తమ గోల్కీపర్ అవార్డు కోసం బ్లాక్ (నెదర్లాండ్స్), లూయిస్ కాల్జాడో (స్పెయిన్), జీన్ పాల్ (జర్మనీ), థామస్ సాంటియాగో (అర్జెంటీనా)తో పోటీపడుతున్నాడు. జాతీయ క్రీడా సంఘాలు, క్రీడాకారులు, అభిమానులు, కోచ్లు, అధికారులు, మీడియా ప్రతినిధుల ఓట్ల ఆధారంగా విజేతలను ప్రకటించనున్నారు.

### అరుదైన ఘనతకు...

## ఒక్క అడుగు దూరంలో భారత్!

- 92 ఏళ్లు.. 579 మ్యాచ్‌లు.. 36 మంది కెప్టెన్లు..
- 92 ఏళ్ల తర్వాత భారత క్రికెట్ జట్టులో చారిత్రాత్మక సంఘటన
- వేదిక కానున్న చెన్నైలోని చిదంబరం స్టేడియం




చెన్నై: అది 1932, జూన్ 25. కోట్ల మంది అభిమానులను సొంతం చేసుకున్న టీమ్ఇండియా మొట్టమొదటిసారి మైదానంలో అడుగుపెట్టిన రోజు. 92 ఏళ్ల తర్వాత భారత క్రికెట్ జట్టులో చారిత్రాత్మక సంఘటన చోటు చేసుకోనుంది. దానికి చెన్నైలోని చిదంబరం స్టేడియం వేదిక కానుంది. అదేంటంటే...
భారత క్రికెట్ చరిత్రలో ఈ ఏడాది సెప్టెంబర్ 23 మరువురాని జ్ఞాపకంగా మిగలనుంది. ఈనెల 19 నుంచి 23 వరకు బంగ్లాదేశ్-భారత్ మధ్య ఐదు రోజుల టెస్ట్ మ్యాచ్ జరగనున్న విషయం తెలిసిందే. ఈ తొలి టెస్ట్కు చెన్నైలోని చిదంబరం స్టేడియం వేదిక కానుంది.
ఈ నేపథ్యంలో భారత్ ఓ సరికొత్త రికార్డు సృష్టించనుంది. బంగ్లాదేశ్తో జరిగే తొలి టెస్టో భారత్ విజయం సాధిస్తే.. టెస్ట్ క్రికెట్ చరిత్రలో ఓటముల కంటే అత్యధిక విజయాలు నమోదు చేసిన జట్టుగా అవతరిస్తుంది. 1932లో భారత జట్టు క్రికెట్ ఆడటం మొదలుపెట్టగా.. 1952లో అంటే దాదావు 20 ఏళ్ల తర్వాత ఇంగ్లండ్పై తొలి విజయం సాధించింది. ఆ చారిత్రాత్మక విజయానికి చెన్నై (ఒకప్పటి మద్రాస్) లోని చిదంబరం స్టేడియం వేదిక అయింది. యాదృచ్ఛికంగా.. 92 ఏళ్ల తర్వాత ఈనెల ప్రారంభం కానున్న భారత్ బంగ్లా తొలి టెస్ట్ సిరీస్ అదే స్టేడియంలో ఆడనున్నారు భారత ఆటగాళ్లు.
విజయాల దిశగా భారత్..
1988 వరకు భారత జట్టు ఒక్క ఏడాది కూడా ఎక్కువ విజయాలతో ముగించలేదు. 2009లో టీమ్ఇండియా వందో టెస్ట్ మ్యాచ్లో విజయం సాధించింది. అప్పుడు 432 మ్యాచ్లు ఆడినప్పటికీ వారి మ్యాచ్ గెలుపు శాతం మాత్రం 23.14 మాత్రమే. అంటే నాలుగింట్లో ఒక్క మ్యాచ్ కూడా గెలవలేని పరిస్థితి. ఈ తర్వాత 15 ఏళ్లలో భారత్ 147 మ్యాచ్లు ఆడి 78 మ్యాచ్లో గెలిచి విజయశాతాన్ని 53.06కి పెంచుకుంది.అయితే టీమ్ఇండియా ఇప్పటివరకు 579 మ్యాచ్లు ఆడింది. అందులో గెలుపోటములు సమానంగా ఉన్నాయి. 178 విజయాలు, 178 ఓటములతో కొనసాగుతున్న భారత్ 222 మ్యాచ్లను డ్రా చేసుకుంది. ఒక మ్యాచ్ టైగా ముగిసింది. బంగ్లాతో ఆడనున్న తొలి టెస్టో భారత్ విజయం సాధిస్తే.. క్రికెట్ చరిత్రలోనే సరికొత్త రికార్డు నెలకొంటుంది. అంతేకాదు.. అత్యధిక టెస్ట్ విజయాలు సాధించిన నాలుగో జట్టుగా టీమ్ఇండియా అవతరిస్తుంది. మరో ఐదు విజయాలు సాధిస్తే టెస్టు చరిత్రలో అత్యంత విజయవంతమైన 3వ క్రికెట్ జట్టుగా భారత్ నిలుస్తుంది. ఈ ప్రయాణంలో జట్టు సారధ్య బాధ్యతలు 36 మంది చేపట్టారు. మొదటి కెప్టెన్ సీకే నాయుడు నుంచి ప్రస్తుత కెప్టెన్ రోహిత్శర్మ వరకు ప్రతిఒక్కరూ జట్టుని ముందుండి నడిపించి ఎన్నో విజయాలను మరెన్నో జ్ఞాపకాలనూ అందించారు. ఈ 92 ఏళ్లలో 314 మంది క్రికెటర్లు టెస్ట్మ్యాచ్లు ఆడారు. 1932 జూన్ 25న అమర్సింగ్ లండన్లో మొదటి టోపీ అందుకోగా 2024 మార్చి 7న ధర్మశాలలో దేవదత్ చివరిసారిగా టోపీ అందుకున్నాడు.

## నిన్న మెంటార్.. నేడు కోచ్
# గంభీర్‌కు తొలి ‘టెస్టు’




చెన్నై: శ్రీలంకతో టీ20 సిరీస్లో 3-0తో ఘన విజయం.. ఆ వెంటనే వన్డేల్లో 0-2తో అనూహ్య పరాజయం.. ఇదీ టీమ్ఇండియా కోచ్గా గౌతమ్ గంభీర్ ప్రయాణం ఆరంభమైన తీరు. లంక పర్యటన మిశ్రమ ఫలితాలనిచ్చినా కోచ్గా తన ముద్ర మాత్రం విభిన్నంగా ఉండబోతుందని గంభీర్ సంకేతాలిచ్చాడు. ఇప్పుడిక అతనికి అసలు టెస్టు. ప్రపంచ టెస్టు ఛాంపియన్షిప్ టైటిల్ దిశగా భారత్ను నడిపించాల్సిన అతను.. బంగ్లాదేశ్తో సిరీస్తో సుదీర్ఘ ఫార్మాట్లోనూ కోచ్గా అడుగుపెడుతున్నాడు. న్యూజిలాండ్, ఆస్ట్రేలియాతోనూ సిరీస్లు ఆడాల్సిన నేపథ్యంలో గంభీర్ ఎలాంటి వ్యూహాలతో సాగబోతున్నాడనే ఆసక్తి కలుగుతోంది.
ఆటగాడిగా గౌతమ్ గంభీర్ది ఉత్తమ ప్రదర్శన. ఐపీఎల్లో మెంటార్గానూ అదరగొట్టాడు. దూకుడైన స్వభావంతో, విభిన్న వ్యూహాలతో సాగాడు. ఇప్పుడు టీమ్ఇండియా ప్రధాన కోచ్గానూ అతను అదే జోరు కొనసాగించాలనే లక్ష్యంతో ఉన్నాడు. ఇప్పటికే శ్రీలంకతో సిరీస్తో పరిమిత ఓవర్ల ఫార్మాట్లో కోచ్గా బాధ్యతలు చేపట్టాడు. ఇప్పుడిక బంగ్లాదేశ్తో టెస్టులతో సుదీర్ఘ ఫార్మాట్లోనూ అడుగుపెట్టబోతున్నాడు. రాబోయే రోజులు ఇక గంభీర్కు సవాలు విసిరేవే. బంగ్లాదేశ్ (2), న్యూజిలాండ్ (3), ఆస్ట్రేలియా (5)తో కలిపి భారత్ 10 టెస్టులు ఆడబోతుంది. ప్రపంచ టెస్టు ఛాంపియన్షిప్ (డబ్ల్యూటీసీ) పట్టికలో అగ్రస్థానంలో ఉన్న రోహిత్ సేన వరుసగా మూడో సారి ఫైనల్ చేరాలంటే నిలకడ కొనసాగించాల్సిందే. ఆ దిశగా జట్టును నడిపించాల్సిన బాధ్యత గంభీర్పై ఉంది. వరుసగా రెండు సార్లు డబ్ల్యూటీసీ తుదిమెట్టుపై భారత్ బోల్తా పడింది. ఈ సారి మాత్రం గదను వదలకుండా చూడాల్సిన పని గంభీర్దే. ఆ దిశగా పక్కా వ్యూహాలతో అతను సాగాల్సి ఉండగా.. ఇప్పటికే అతను కసరత్తులు మొదలెట్టాడు.
**బౌలింగ్ చేసే బ్యాటర్లు :** గతంలో భారత జట్టులో సచిన్, సెహ్వాగ్, గంగూలీ, రైనా లాంటి బౌలింగ్ చేసే బ్యాటర్లు ఉండేవాళ్లు. దీంతో బౌలింగ్, బ్యాటింగ్లో ఎక్కువ ప్రత్యామ్నాయాలు అందుబాటులో ఉండేవి. కానీ ఇటీవల కాలంలో ఇలాంటి ఆటగాళ్లు టీమ్ఇండియాలో కరవయ్యారు. ఇప్పుడు కోచ్గా వచ్చిన గంభీర్ ఆ దిశగా ప్రయత్నాలు మొదలెట్టాడు. బౌలింగ్ చేయగల బ్యాటర్లను సానబెడుతున్నాడు. జట్టు సమతూకాన్ని దెబ్బతీయకుండా బ్యాటింగ్, బౌలింగ్లో లోతు పెంచుకోవడమే ఉద్దేశంగా సాగుతున్నాడు. ఇటీవల శ్రీలంకతో టీ20 సిరీస్ చివరి మ్యాచ్లో రింకు సింగ్, సూర్యకుమార్ యాదవ్ బౌలింగ్ చేయడం ఇందుకు నిదర్శనం. ఒక్కో ఓవర్ మాత్రమే వేసిన వీళ్లు రెండేసి చొప్పున వికెట్లు పడగొట్టడం విశేషం. ఇక శ్రీలంకతో వన్డే సిరీస్లో శుభ్మన్ గిల్ (తొలి మ్యాచ్లో), రోహిత్ శర్మ (రెండో మ్యాచ్లో) కూడా బౌలింగ్ చేశారు. ఇప్పుడు బంగ్లాతో టెస్టు సిరీస్కు లెగ్స్పిన్ వేయగల యశస్వి జైస్వాల్ను గంభీర్ సిద్ధం చేస్తున్నాడు. అతను బౌలింగ్ ప్రాక్టీస్ చేస్తున్నాడు. అతను గతంలో ఇంగ్లాండ్తో రాంచి టెస్టులో ఒక ఓవర్ వేశాడు. లిస్ట్-ఎ క్రికెట్లో అయితే 13 ఇన్నింగ్స్లో బౌలింగ్ చేసి 7 వికెట్లు పడగొట్టాడు.
**ఇద్దరా.. ముగ్గురా? :** ఇటీవల స్వదేశంలో జరిగే టెస్టుల్లో భారత్ ముగ్గురు స్పిన్నర్లను ఆడిస్తూ వస్తోంది. కానీ గంభీర్ వేరే ఆలోచనతో ఉన్నట్లు కనిపిస్తున్నాడు. బంగ్లాతో చెన్నైలో జరిగే తొలి టెస్టులో ముగ్గురు పేసర్లు, ఇద్దరు స్పిన్నర్లను బరిలో దింపే అవకాశాలను కొట్టిపారేయలేం. ఎందుకంటే ఈ మ్యాచ్ కోసం ఎర్రమట్టితో కూడిన పేస్ పిచ్ను తయారు చేస్తున్నారని తెలిసింది. పిచ్పై పచ్చిక పెంచుతున్నారని సమాచారం. ఈ మ్యాచ్ కోసం పేసర్లు బుమ్రా, సిరాజ్తో పాటు యశ్ దయాల్ను.. స్పిన్నర్లు అశ్విన్, జడేజాను గంభీర్ ఎంచుకోవచ్చు. మూడో స్పిన్నర్గా ఉపయోగపడతాడని జైస్వాల్తో బౌలింగ్ ప్రాక్టీస్ చేయిస్తున్నాడు. జట్టు కూర్పు పరంగానూ గంభీర్ స్పష్టతతో ఉన్నాడని అర్థమవుతోంది. ఉత్తమ ప్రదర్శన చేయక పోతే సీనియర్లనైనా గంభీర్ పక్కనపెట్టేస్తాడు. బంగ్లాతో తొలి టెస్టుకు మాత్రమే జట్టును ప్రకటించారు. అవసరమైతే రెండో టెస్టులో మార్పులు చేసే అవకాశముంది.
**పోటాపోటీ :** జట్టులో స్థానం కోసం పోటీపడుతున్న ఆటగాళ్లు ఎక్కువగా ఉండటంతో ప్రత్యామ్నాయాల పరంగా గంభీర్కు కూడా అవకాశాలు మెండుగానే ఉన్నాయి. స్పిన్నర్లు అశ్విన్, జడేజా, కుల్దీప్, అక్షర్ ఇప్పుడు జట్టులో ఉన్నారు. ఇంగ్లాండ్తో 2 టెస్టులే ఆడిన అక్షర్ 5 వికెట్లే తీశాడు. అశ్విన్ (5 మ్యాచ్లో 26), కుల్దీప్ (4 మ్యాచ్లో 19), జడేజా (4 మ్యాచ్లో 19) ఆ సిరీస్లో సత్తాచాటారు. అంతకుముందు స్వదేశంలో ఆస్ట్రేలియాతో టెస్టు సిరీస్లోనూ అక్షర్ ఆకట్టుకోలేకపోయాడు. 4 మ్యాచ్లో 3 వికెట్లు మాత్రమే తీశాడు. ఆ సిరీస్లో అశ్విన్, జడేజా వరుసగా 25, 22 వికెట్లు పడగొట్టారు. ఈ నేపథ్యంలో ముగ్గురు ప్రధాన స్పిన్నర్లుగా అశ్విన్, జడేజా, కుల్దీప్ను గంభీర్ ఎంచుకునే ఆస్కారముంది. వీళ్లలో ఎవరైనా విఫలమైతే అక్షర్ను ఆడించొచ్చు. ఇక అయిదో స్థానం కోసం కేఎల్ రాహుల్తో సర్ఫరాజ్.. వికెట్ కీపర్ స్థానం కోసం పంత్తో, ధ్రువ్ జురెల్ పోటీపడుతున్నారు. తొలి టెస్టులో అయితే రాహుల్, పంత్ ఆడే అవకాశాలే ఎక్కువ. వీళ్లు అంచనాలు అందుకోకపోతే మాత్రం వేరే ఆటగాళ్లను జట్టులోకి తీసుకునేందుకు గంభీర్ సిద్ధంగా ఉన్నాడు.

## పంజాబ్ కింగ్స్‌ను కొత్తగా చూస్తారు

### పంజాబ్‌కు కోచ్‌గా వచ్చిన రికీ పాంటింగ్




ఢిల్లీ: ఆస్ట్రేలియా మాజీ కెప్టెన్ రికీ పాంటింగ్ ఐపీఎల్ ఫ్రాంచైజీ పంజాబ్ కింగ్స్ ప్రధాన కోచ్గా నియమితులయ్యాడు. ఈ మేరకు పంజాబ్ ప్రకటన జారీ చేసింది. దిల్లీ క్యాపిటల్స్కు ప్రధాన కోచ్గా పనిచేసిన రికీ పాంటింగ్ను ఆ జట్టు తప్పించిన సంగతి తెలిసిందే. ట్రావిస్ బైలిస్ స్థానంలో రికీ బాధ్యతలు చేపడతాడు. దాదావు ఏడేళ్లపాటు దిల్లీ జట్టుకు సేవలందించాడు. తన నియామకంపై పాంటింగ్ స్పందించాడు. పంజాబ్ కింగ్స్కు ప్రధాన కోచ్గా రావడం ఆనందంగా ఉంది. కొత్త సవాళ్లను ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉన్నా. జట్టు యాజమాన్యం, మేనేజ్మెంట్తో నాకు మంచి అనుబంధం ఉంది. తప్పకుండా అభిమానులకు కొత్త పంజాబ్ కింగ్స్ టీమ్ను చూపించేందుకు ప్రయత్నిస్తా అని వెల్లడించారు.
రికీ పాంటింగ్తో కలిసి పనిచేసేందుకు ఆసక్తిగా ఎదురుచూస్తున్నాం. అతడి అనుభవం మాకెంతో ఉపయోగపడుతుంది. జట్టును శక్తివంతంగా మార్చేందుకు రికీ శ్రమిస్తాడని భావిస్తున్నాం అని పంజాబ్ కింగ్స్ సీఈవో సతీశ్ మేనన్ వెల్లడించారు. తన సహాయక సిబ్బందిని రికీ పాంటింగ్ ఎంపిక చేసుకుంటాడని ఐపీఎల్ వర్గాలు పేర్కొన్నాయి.

# బ్యాకప్ వికెట్ కీపర్ ఎవరు?

## ఇద్దరిలో ఎవరికి ఛాన్స్?




ముంబయి: భారత జట్టులో సీనియర్ల యుగం ముగింపు దశలో ఉంది. టాప్ ప్లేయర్లు ఆటకి వీడ్కోలు పలుకుతున్నారు. ఈనేపథ్యంలో జట్టులో యువ ఆటగాళ్లను బీసీసీఐ నిశితంగా పరిశీలిస్తోంది. అవకాశాలు ఇస్తూ.. వాళ్లు ఎంతవరకు సీనియర్లకు ప్రత్యామ్నాయం అవుతారు అనేది గమనిస్తోంది. ఈ క్రమంలో టీమ్ ఇండియాలో బ్యాకప్ వికెట్ కీపర్ ఎవరు అనే చర్చ కూడా మొదలైంది. దానికి ఆసక్తికర సమాధానం వస్తోంది.
2022లో కారు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి.. ఐపీఎల్లో సెట్బ్యాక్ ఇచ్చిన రిషభ్ పంత్ ప్రస్తుతానికి మూడు ఫార్మాట్లలోనూ వికెట్ కీపర్. అయితే అతడికి బ్యాకప్ ఎవరు అనేదే ప్రశ్న. వరుసగా విదేశీ టూర్లు, స్వదేశీ టోర్నీలు ఉండటంతో పంత్కు రెస్ట్ అవసరమైనా, లేదా ఏమైనా గ్యాప్ తీసుకోవాలని ఆయన అనుకున్నా.. ప్రత్యామ్నాయం ఎవరు అనేది కీలకంగా మారింది. ప్రస్తుతానికి అయితే ఈ రేసులో సంజూ శాంసన్, ఇషాన్ కిషన్, ధ్రువ్ జురెల్ ఉన్నారు. దేశవాళీ ప్రతిభను కొలమానంగా తీసుకొనే జట్టులోకి తీసుకుంటారు అనేది తెలిసిన విషయమే.
శాంసన్ ఎందుకు ఇలా..
అపార ప్రతిభ ఉన్నప్పటికీ దానిని మోస్తారుగా ప్రదర్శిస్తూ నెట్టుకొస్తున్నాడు వికెట్ కీపర్ సంజూ శాంసన్. ఐపీఎల్లో రాజస్థాన్ రాయల్స్కి కెప్టెన్గా ఉంటూ అద్భుత ప్రదర్శన ఇస్తున్నా.. పరిమిత ఓవర్ల క్రికెట్లో అడపాదడపా జాతీయ జట్టులోకి వచ్చినప్పుడు నిరాశపరిచాడు. జులైలో జరిగిన శ్రీలంక పర్యటనలో రెండు మ్యాచ్లో ఫైనల్ 11కి ఎంపికయ్యాడు. అయితే ఆ రెండుసార్లూ డకౌట్గానే వెనుదిరిగాడు. పోనీ దులీప్ ట్రోఫీలో రాణించి సుదీర్ఘఫార్మాట్లో జాతీయ జట్టు తలుపు తడతాడేమో అనుకుంటే ఇండియా తో జరిగిన మ్యాచ్లో తొలి ఇన్నింగ్స్లో పట్టుమని పది పరుగులు కూడా చేయలేదు. ఇక రెండో ఇన్నింగ్స్లో 45 బంతుల్లోనే 40 పరుగులు చేసినా.. జట్టుకు అవసరమైన సమయంలో వెనుదిరిగాడు. క్రీజులో ఉన్నంతసేపు ఏదో వన్డే మ్యాచ్ ఆడుతున్నట్లు కనిపించాడు తప్ప.. సుదీర్ఘ ఫార్మాట్కు కావాల్సిన ఓపిక కనిపించలేదు.
ఇషాన్ వైపు మొగ్గు చూపుతారా..
ఇషాన్ కిషన్ విషయంలో ఏం జరిగిందో కానీ.. జాతీయజట్టుకు దూరమయ్యాక ఏకంగా బీసీసీఐ సెంట్రల్ కాంట్రాక్ట్ కోల్పోయాడు. అయితే డొమెస్టిక్ క్రికెట్ ఆడటానికి ముందుకురాకపోవడం వల్లే బీసీసీఐ అతనిపై గుర్రుగా ఉందని అప్పట్లో వార్తలొచ్చాయి. జార్ఖండ్ డైనమైట్ అని పేరున్న ఇషాన్.. ఈ ఏడాది బుచ్చిబాబు టోర్నీతో దేశవాళీ క్రికెట్లోకి వచ్చాడు. ఆ తర్వాత దులీప్ ట్రోఫీలో తొలి రౌండ్ మ్యాచ్ ఆడలేదు. అయితే అనూహ్యంగా బీసీసీఐ అతడిని రెండో రౌండ్ మ్యాచ్కు ఎంపిక చేసింది. సరైన అవకాశం కోసం చాలా రోజులుగా ఎదురుచూస్తున్న ఇషాన్.. ఇండియా సి తరఫున ఆడుతూ సెంచరీతో (111) చెలరేగిపోయాడు. దీంతో బ్యాకప్ రేసులోకి దూసుకొచ్చేశాడు.
వీళ్లూ ఉన్నారు..
ఇషాన్, సంజూ కాకుండా ఆ ప్లేస్లో వచ్చే అవకాశాలు, ఆటతీరు ఉన్నవాళ్లను చూస్తే.. జితేశ్ శర్మ, ధ్రువ్ జురెల్, కేఎస్ భరత్ లాంటివారి పేర్లు కనిపిస్తాయి. ఇక సీనియర్ వికెట్ కీపర్ బ్యాటర్ కేఎల్ రాహుల్ కూడా ఉన్నా మూడు ఫార్మాట్లలో కీపర్గా తీసుకునే పరిస్థితి లేదు. కేవలం బ్యాటర్గానే జట్టులో కీలకం చేయాలని యాజమాన్యం భావిస్తోంది. మరోవైపు భరత్ గతంలో జట్టులోకి వచ్చి కీపింగ్లో రాణించినా.. బ్యాటింగ్లో నిరాశపరిచాడు. జురెల్ ఈ ఏడాది ఆరంభంలో ఇంగ్లాండ్ టెస్టు సిరీస్లో వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకున్నాడు. ఇప్పుడు బంగ్లాదేశ్ టెస్టు సిరీస్లో బ్యాకప్ కీపర్గా ఉన్నాడు. దీంతో ఇషాన్, జురెల్, భరత్లో ఒకరు పూర్తిస్థాయి బ్యాకప్ అవ్వొచ్చు.

# ధోనీని ఔట్ చేసిన ఆఖరి వ్యక్తిని నేనేనేమో

### ధోనీని ఔట్ చేయడం తనకు ఎంతో బాధ కలిగించింది : యశ్ దయాల్



చెన్నై: భారత మాజీ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీ సుదీర్ఘ ఫార్మాట్కి వీడ్కోలు పలికినప్పటికీ ఐపీఎల్లో ఆడుతున్న విషయం తెలిసిందే. అతడి ఆటను చూడటానికి అభిమానులు ఎంతగానో ఆసక్తి కనబరుస్తుంటారు. అయితే ఇకపై ధోనీ ఐపీఎల్లోనూ ఆడడనే ప్రచారం జరుగుతోంది. ఈ నేపథ్యంలో భారత పేసర్ యశ్ దయాల్ ఓ విషయాన్ని గుర్తు చేసుకున్నాడు. ఆర్సీబీకి ప్రాతినిధ్యం వహించిన దయాల్ సీఎస్కేతో మ్యాచ్లో ధోనీని ఔట్ చేయడం తనకు ఎంతో బాధ కలిగించిందని తెలిపాడు. సీఎస్కే ప్లేఆఫ్స్కి వెళ్లాలంటే ఒక ఓవర్లో 17 పరుగులు అవసరం ఉంది. క్రీజ్లో ధోనీ ఉన్నప్పుడు వారికి అదేమీ పెద్ద విషయం కాదు. 2023 ఐపీఎల్లో రింకు సింగ్కి బలైనప్పటికీ.. నాపై నమ్మకంతో బౌలింగ్కి పంపాడు ఆర్సీబీ కెప్టెన్ డూప్లెసిస్. ఓవర్లో తొలి బంతికే ధోనీ సిక్స్ బాదడంతో సమీకరణం ఐదు బంతుల్లో 11 పరుగులకి తగ్గింది. అయితే ధోనీ వికెట్ కోసం విరాట్ కోహ్లీ అప్పటికే వ్యూహం రచించాడు. మొదట యార్కర్ వేయాలనుకుని ఆ తర్వాత స్లో బౌల్ వేసి ధోనీని ఓట్ చేశా. ధోనీ ఇప్పుడు డగౌట్లోకి వెళ్తే మళ్లీ వస్తాడన్న నమ్మకం లేదు. ధోనీ అభిమానులు నన్ను ఎంతగా తిట్టుకుంటారో అన్న విషయాన్ని నేను పట్టించుకో లేదు. కానీ నిరాశతో మైదానాన్ని విడిచివెళ్తున్న ధోనీ మళ్లీ వస్తాడా, లేదా? ధోనీని ఔట్ చేసిన ఆఖరి వ్యక్తిగా మిగిలిపోతానా? ఇలాంటి ఆలోచనలన్నీ నా మెదడులో తిరుగుతున్నాయి.
అందులోనూ ఆశించిన ముగింపు లేకపోవడంతో ధోనీ మైదా నాన్ని వీడి డగౌట్లో నిరాశగా కూర్చోవడం నాకు చాలా బాధ కలిగించింది అంటూ ఐపీఎల్ నాటి రోజులను గుర్తు చేసుకున్నాడు యశ్. నాలుగు బంతుల్లో 11 పరుగు లను డిఫెండ్ చేయాల్సిఉండగా ఒక్క పరుగు మాత్రమే ఇచ్చి ఆర్సీబీని ప్లేఆఫ్స్కి తీసుకెళ్లాడు యశ్. ఇదిలాఉండగా, సెప్టెంబర్ 19 నుంచి చిదంబరం వేదికగా జరిగే భారత్-బంగ్లా తొలి టెస్ట్ సిరీస్కి యశ్ దయాల్ ఎంపికైన విషయం తెలిసిందే.

# పైలం పిల్ల అంటున్న బాలయ్య



‘పైలం పిలగా’ ఈ వారం సెప్టెంబర్ 20న థియేటర్‌లో సందడి చేయబోతున్న సినిమా. ‘పిల్ల పిలగాడు’ వెబ్ సిరీస్‌తో యూత్‌లో మంచి క్రేజ్ సంపాదించుకున్న సాయి తేజ హీరోగా, పుష్ప , పరేషాన్ చిత్రాలతో వెలుగులోకి వచ్చిన పావని కరణం హీరోయిన్‌గా, యాడ్ ఫిలిం మేకర్ ఆనంద్ గుర్రం దర్శకత్వంలో తెరకెక్కింది. మొదటి సింగల్ ‘సోడు సోడు ‘పాటను దర్శకుడు శేఖర్ కమ్ముల గారు రిలీజ్ చేయగా, టీజర్‌ని డైరెక్టర్ హరీష్ శంకర్, ట్రైలర్‌ను డైరెక్టర్ వెంకటేష్ మహా గారు లాంచ్ చేసారు . మంచి పాటలు, ఎంటర్టైనింగ్ టీజర్, ఎంగేజింగ్ ట్రైలర్ ప్రేక్షకుల దృష్టిలో పడి, సినిమా పై ఆసక్తిని పెంచుతున్నాయి. ఇటీవల బాలయ్య బాబు ఈ ‘పైలం పిలగా’ చిత్ర టీజర్, ట్రైలర్‌ను చూసి మూవీ టీంని ప్రశంసించడం విశేషం. టీజర్, ట్రైలర్‌లోని డైలాగ్స్‌ను ఎంజాయ్ చేస్తూ నటీన టులు, సాంకేతిక వర్గం, షూటింగ్ విశేషాలను అడిగి తెలుసుకున్నారు. నా మొట్ట మొదటి యాడ్ డైరెక్ట్ చేసిన ఆనంద్ గుర్రం మొట్ట మొదటి సినిమా విజయవంతం అవ్వాలని కోరుకుంటున్నా అంటూ మూవీ టీం కి అల్ ది బెస్ట్ చెప్పారు. పైసాను ప్రేమించే పిలగాడు, ప్రకృతిని ప్రేమించే పిల్ల. మేఘాల్లో మేడలు కట్టుకోవాలని కలలు కనే మొనగాడు, చెట్టు కింద చిన్న గూడు చాలు అనుకునే అమ్మాయి మధ్య చిగురించిన ప్రేమ ఒకవైపు, ఎక్కడికైనా సరే, ఎంత దూరమైనా సరే వెళ్లి కోట్లు సంపాదించి తన ఊళ్ళో కింగ్ అనిపించుకోవాలనే ఆరాటం ఇంకోవైపు, ఈ ఈస్ట్ వెస్ట్ సంఘర్షణని వినోదాత్మకంగా తెలిపే హాస్యభరిత వ్యంగ చిత్రం ‘పైలం పిలగా’.

# ‘మ్యాడ్ స్క్వేర్’ నుంచి ఫస్ట్ లుక్



యువ ప్రతిభను ప్రోత్సహించడంలో ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ ఎప్పుడూ ముందుంటుంది. యువ నటీనటులు, సాంకేతిక నిపుణులతో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ రూపొందించిన ‘మ్యాడ్’ చిత్రం గతేడాది విడుదలై ఎంతటి విజయాన్ని సాధించిందో తెలిసిందే. నార్నే నితిన్, సంగీత్ శోభన్, రామ్ నితిన్ ప్రధాన పాత్రలు పోషించిన ఈ వినోదాత్మక చిత్రం ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకొని, భారీ బ్లాక్ బస్టర్ ను సాధించి అందరినీ ఆశ్చర్యపరిచింది. కొన్ని నెలల క్రితం బ్లాక్‌బస్టర్ సినిమా ‘మ్యాడ్’కి సీక్వెల్ గా ‘మ్యాడ్ స్క్వేర్’ని రూపొందిస్తున్నట్లు ప్రకటించిన చిత్ర బృందం, వైభవంగా ప్రారంభ వేడుకను నిర్వహించింది. కేవలం ప్రకటనతోనే ఈ సినిమాపై భారీ అంచనాలు ఏర్పడ్డాయి. ముఖ్యంగా యువత ఈ మ్యాడ్ మ్యాక్స్ ఎంటర్‌టైనర్ కోసం ఎంతగానో ఎదురు చూస్తున్నారు. ఈ క్రమంలో నిర్మాతలు ఒక తీపికబురు చెప్పారు. ఈ చిత్రం నుంచి మొదటి గీతాన్ని సెప్టెంబర్ 20వ తేదీన విడుదల చేయనున్నట్లు ప్రకటించారు. ఈ తీపి కబురుని తెలపడమే కాకుండా, సాంప్రదాయ దుస్తులలో ఉన్న మ్యాడ్ గ్యాంగ్ ఫస్ట్ లుక్ పోస్టర్‌ను కూడా విడుదల చేసింది చిత్రం బృందం. ఈ పోస్టర్ లో వారి వేషధారణ, శైలి మొదటి భాగానికి భిన్నంగా ఉంది. మ్యాడ్ గ్యాంగ్ ను సరికొత్తగా పరిచయం చేస్తున్న ఈ పోస్టర్ ఆకట్టుకునేలా ఉంది. ‘మ్యాడ్ స్క్వేర్’ పోస్టర్ ను చూడగానే ‘మ్యాడ్’ అభిమానులు ప్రేమలో పడిపోతారు అనడంలో సందేహం లేదు.

# యూ ఐ ది మూవీ నుంచి పోస్టర్



కన్నడ సూపర్ స్టార్ ఉపేంద్ర స్వీయ దర్శకత్వం వహిస్తున్న మూవీ చయూఐ ది మూవీ. లహరి ఫిల్మ్స్, జి మనోహరన్ %ఁ% వీనస్ ఎంటర్టైనర్స్, కెపీ శ్రీకాంత్ నిర్మాతలుగా, నవీన్ మనోహరన్ సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన టీజర్‌కి అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. యూనిక్ టీజర్ తో వీక్షకులను ఫాంటసీ వరల్డ్ లోకి తీసుకెళ్ళారు ఉపేంద్ర.
సూపర్ స్టార్ ఉపేంద్ర కు బర్త్ డే విషెస్ అందిస్తూ పవర్ ఫుల్ పోస్టర్ రిలీజ్ చేశారు మేకర్స్. హార్స్ రైడ్ చేస్తూ కనిపించిన ఉపేంద్ర ఇంటెన్స్ లుక్ అదిరిపోయింది. ప్రస్తుతం ఈ పోస్టర్ స్పెషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ మూవీ అక్టోబర్ లో గ్రాండ్‌గా విడుదల కానుంది. ఇప్పటివరకూ రిలీజ్ చేసిన ప్రమోషనల్ కంటెంట్ కి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది., యూట్యూబ్ మరియు సోషల్ మీడియాలో ట్రెండింగ్ లో నిలిచాయి. ఉపేంద్ర కెరీర్ లోనే హై బడ్జెట్ అండ్ క్రేజీ ప్రాజెక్ట్ గా చయూఐ ది మూవీ గ్రాండ్ గా తెరకెక్కించారు. ఈ చిత్రంలో ఇందులో రీష్మా నానయ్య (లీడ్ యాక్టర్), నిధి సుబ్బయ్య, మురళీ శర్మ %ఁ% పి రవిశంకర్ ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు.



# ‘వీరాంజనేయులు విహారయాత్ర’కు సక్సెస్ ఇచ్చిన ఆడియన్స్ కు థాంక్ యూ: డా. నరేశ్

నవరసరాయ డా. నరేశ్ వికె, రాగ్ మయూర్, ప్రియా వడ్లమాని లీడ్ రోల్స్ నటించిన బ్యూటీఫుల్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ ‘వీరాం జనేయులు విహారయాత్ర’. అనురాగ్ పలుట్ల దర్శకత్వం వహించారు. బాపినీడు.బి, సుధీర్ ఈదర సంయుక్తంగా నిర్మించారు. ఆగస్ట్ 14న ఈటీవీ విన్ లో స్ట్రీమ్ అయిన ఈ సినిమా అందరినీ ఆకట్టుకొని, రికార్డ్ బ్రేకింగ్ వ్యూస్, వాచ్ టైంతో బిగ్గెస్ట్ హిట్ అయ్యింది. ఈ సందర్భంగా మూవీ యూనిట్ సక్సెస్ మీట్ నిర్వహించింది. డా. నరేష్ వికె మాట్లాడుతూ..ఈ సినిమా విషయంలో రెండు పెద్ద వాఖ్యలు చేశాను. ఉషాకిరణ్‌కి శ్రీవారికి ప్రేమలేఖ ఎంతో ఈటీవీ విన్‌కి ‘వీరాం జనేయులు విహారయాత్ర’ అంత పెద్ద సినిమా అన్నాను. అను రాగ్ వన్ అఫ్ ది బెస్ట్ స్క్రీన్ ప్లే రైటర్ అని చెప్పాను. ఈ రెండు మాటలు ప్రూవ్ అయ్యాయి. 200మిలియన్ స్ట్రీమింగ్ మినిట్స్‌తో సినిమా దూసుకుపోతోంది. బిగ్గెస్ట్ హిట్ ఇది. ఒక గౌరవాన్ని తెచ్చిన సినిమా. ఒక్క ప్రోడక్ట్ జీవితాన్ని మార్చేస్తుంది. ఇది అలాంటి సినిమానే. ఈ సినిమాని ఇంత పెద్ద హిట్ చేసిన ఆడియన్స్‌కి థాంక్ యూ. ఇది ప్రేక్షకుల విజయం. ఈ సినిమాలో కీలక నా అదృష్టం. ఇది కెరియర్ కి టర్నింగ్ పాయింట్. అనురాగ్ పలుట్ల బ్యూటీఫుల్‌గా తీశారు. అను కుర్ చాలా బ్రిలియంట్ వర్క్ ఇచ్చాడు. ఎవ్రీ ఫ్రేం ఏ పోయెమ్. ప్రొడక్షన్ టీం నితిన్, సాయి, సతీష్ అందరికీ థాంక్ యూ. చాలా చక్కగా చూసుకున్నారు. రాగ్ మయూర్, ప్రియా అందరూ అద్భుతంగా చేశారు. ఈ సినిమా ఓటీటీని రీడిఫైన్ చేస్తుంది. పాత్ బ్రేకింగ్ మూవీ ఇది. ఇదొక ఎమోషనల్ ట్రావెల్. ఈ సినిమా మెమరీ నా లైఫ్ టైంలో మర్చిపోలేను. ఇంత మంచి సక్సెస్ ఇచ్చిన ఆడియన్స్ అందరికీ థాంక్ యూ’ అన్నారు.

# ‘మెకానిక్ రాకీ’ నుంచి లవ్లీ అండ్ పెప్పీ సాంగ్



మాస్ కా దాస్ విశ్వక్ సేన్ హైలీ యాంటిసిపేటెడ్ మాస్ యాక్షన్, కామెడీ ఎంటర్‌టైనర్ ‘మెకానిక్ రాకీ’తో రాబోతున్నారు. రవితేజ ముళ్లపూడి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని రామ్ తాళ్లూరి ఎస్ఆర్‌టీ ఎంటర్‌టైన్‌మెంట్స్‌పై నిర్మిస్తున్నారు. ఫస్ట్ లుక్, ఫస్ట్ గేర్, ఫస్ట్ సింగిల్ ఇలా ప్రతి ప్రమోషనల్ మెటీరియల్‌కు ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. మ్యూజికల్ ప్రమోషన్లలో భాగంగా మేకర్స్ సెకండ్ సింగిల్- ఓ పిల్ల సాంగ్‌ని రిలీజ్ చేశారు.
ఓ పిల్లా పెప్పీ బీట్స్‌తో ఇన్స్టంట్‌గా లవ్‌లో పడే బ్యూటిఫుల్ నంబర్. ఇటీవలే సరిపోదా శనివారం కోసం బ్లాక్‌బస్టర్ ఆల్బమ్‌ని అందించిన జేక్స్ బెజోయ్ మెకానిక్ రాకీలోని సాంగ్ సిట్యువేషన్‌కి పర్ఫెక్ట్ నెంబర్ అందించారు. ఈ పాట రాకీ, ప్రియగా కనిపించిన లీడ్ యాక్టర్స్ లవ్ స్టోరీని అద్భుతంగా ప్రజెంట్ చేసింది. బి-టెక్ సమయంలో తన ప్రేమను తన అమ్మాయికి ప్రపోజ్ చేసే ఛాన్స్ మిస్ చేసుకున్న హీరో మళ్లీ ఆమెతో కలిసే అవకాశం రావడంతో ఆనందపడతాడు. కృష్ణ చైతన్య రాసిన లిరిక్స్ హీరో లవ్ పై వున్న ఫీలింగ్స్ ని ప్రజెంట్స్ చేస్తోంది.

# దిశా ది బెస్ట్



ప్రతిసారీ ఏదో ఒక కొత్తదనంతో ఆకట్టుకోవడం దిశా పటానీకే చెల్లింది. ఇంతకుముందు సీకే బ్రాండ్ ప్రచారకర్తగా రకరకాల డిజైనర్ లుక్స్‌తో మతులు చెడగొట్టిన దిశా ఇప్పుడు మరో వాణిజ్య ప్రకటన కోసం ఇచ్చిన ఫోజులు గుండెల్లో గుబులు పుట్టిస్తున్నాయి. దిశా అన్నివేళలా లుక్స్ పరంగా సంథింగ్ స్పెషల్ అందించాలని తపిస్తుంది. ఈసారి కూడా ఈ భామ ట్రెండీ లుక్ తో కట్టి పడేసింది. ఇటీవల జైపూర్‌లోని సిటీ ప్యాలెస్‌లో జరిగిన పోలో అసన్స్ ఈవెంట్‌లో రూపొందించిన ప్రకటన కోసం దిశా ఇలా సరికొత్త లుక్ లో ప్రత్యక్షమైంది. అద్భుతమైన మెరూన్ కలర్ మోనోక్రోమ్ దుస్తుల్లో దిశా ఈ వెన్యూ వద్ద మ్యాజిక్‌ను సృష్టించింది. దిశా ఫిగర్-గ్రేజింగ్ ఫిట్ అవతార్ కి తగ్గట్టు మెరూన్ కలర్ నెక్‌లైన్ బాడీసూట్ తో రియల్ స్టన్నర్ గా నిలిచింది. ఈ లుక్ చూశాక.. దిశా పటానీ పార్టీ గర్ల్ స్టైల్ ఆకట్టుకుందని అభిమానులు వ్యాఖ్యానిస్తున్నారు. ఇటీవలి కాలంలో యువతరాన్ని హీటెక్కించిన ది బెస్ట్ లుక్ ఇది అంటూ ప్రశంసలు కురుస్తున్నాయి. కెరీర్ మ్యాటర్ కి వస్తే... ప్రభాస్ మూవీతో పాన్ ఇండియా విజయం దక్కించుకుంది. టాలీవుడ్ స్టార్ ప్రభాస్ ఈ భామకు కెరీర్ బెస్ట్ విజయాన్ని అందించాడు. ఈ చిత్రంలో దీపిక పదుకొనే కీలక పాత్రను పోషించిన సంగతి తెలిసిందే.

# ‘ఉత్సవం’ను సపోర్ట్ చేయాలని కోరుకుంటున్నాం: హీరో దిలీప్ ప్రకాష్



దిలీప్ ప్రకాష్, రెజీనా కసాండ్రా లీడ్ రోల్స్ లో అర్జున్ సాయి రచన, దర్శకత్వం వహించిన హార్ట్ ఫుల్ ఎంటర్ టైనర్ ‘ఉత్సవం’. హార్నబిల్ పిక్చర్స్‌పై సురేష్ పాటిల్ ఈ చిత్రాన్ని నిర్మించారు. ప్రకాష్ రాజ్, నాజర్, రాజేంద్రప్రసాద్, బ్రహ్మానందం కీలక పాత్రలు పోషించారు. సెప్టెంబర్ 13 ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ సినిమా అందరినీ అలరించి హార్ట్ ఫుల్ బ్లాక్ బస్టర్ సాధించి సక్సెస్ ఫుల్‌గా రన్ అవుతోంది. ఈ నేపథ్యంలో మేకర్స్ సక్సెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా యూనిట్ సురభి నాటక రంగం కళాకారులను సత్కరించారు. హీరో దిలీప్ ప్రకాష్ మాట్లాడుతూ..అందరికీ నమస్కారం. ముందుగా మీడియాకి థాంక్ యూ. మీడియా చాలా సపోర్ట్ చేసింది. వారి సపోర్ట్ నాకు కాన్ఫిడెన్స్ ఇచ్చింది. సినిమాకి చాలా మంచి రివ్యూస్ ఇచ్చారు. మొన్న కావలి, సూలూరు పేట సెంటర్స్ లో సినిమా హౌస్ ఫుల్ అయ్యింది. అన్ని చోట్ల నుంచి చాలా మంచి రెస్పాన్స్ వస్తోంది. రేపటి నుంచి సక్సెస్ టూర్ చేస్తున్నాం. మంచి సినిమా ఇది. తప్పకుండా మీ అందరి సపోర్ట్ కావాలి’ అన్నారు.

# ఊహించిన దానికంటే ఎక్కువ రెస్పాన్స్ రావడం చాలా ఆనందం


## : డైరెక్టర్ రితేష్ రానా

శ్రీసింహ కోడూరి, సత్య లీడ్ రోల్స్ లో రితేష్ రానా దర్శకత్వంలో ప్రేక్షకుల ముందుకు వచ్చిన హిలేరియర్స్ థ్రిల్లర్ ‘మత్తువదలరా2’. ఫరియా అబ్దుల్లా హీరోయిన్ గా నటించారు. ప్రతిష్టాత్మక బ్యానర్ మైత్రీ మూవీ మేకర్స్ సమర్పణలో క్లాప్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై చిరంజీవి (చెర్రీ), హేమలత పెదమల్లు ఈ చిత్రాన్ని నిర్మించారు. సెప్టెంబర్ 13న విడుదలైన ఈ సినిమా అన్ని వర్గాల ప్రేక్షకులని అలరించిన హిలేరియస్ బ్లాక్ బస్టర్‌ని అందుకొని సక్సెస్ ఫుల్‌గా రన్ అవుతోంది. ఈ సందర్భంగా డైరెక్టర్ రితేష్ రానా విలేకరలు సమావేశంలో సినిమా విశేషాలని పంచుకున్నారు.

**‘మత్తువదలరా2’తో పెద్ద హిట్ కొట్టారు.. కంగ్రాట్యులేషన్స్**

థాంక్ యూ

**చిరంజీవి, మహేష్ బాబు అప్రిషియేట్ చేయడం ఎలా అనిపించింది. బెస్ట్ కాంప్లిమెంట్ అంటే ఏం చెప్తారు ?**



బెస్ట్ కాంప్లిమెంట్ అంటే.. టీం అంతా హ్యాపీగా వుంది. అది చాలా సంతోషాన్ని ఇచ్చింది. నెక్స్ట్ చిరంజీవిట్వీట్ చాలా హ్యాపీనెస్ ఇచ్చింది.

**సీక్వెల్ చేయాలనే ఆలోచన మొదటి నుంచి ఉందా ?**

సీక్వెల్ చేయాలని చెర్రీగా ఎప్పటినుంచో అన్నారు. అయితే ఆర్గానిక్‌గా ఓ మంచి ఐడియా వస్తేనే చేయాలి. అలాంటి ఐడియా క్రాక్ చేసి చెర్రీగారికి, టీంకి చెప్పాను. అది అందరికీ నచ్చింది. మేము అనుకున్నట్లే వర్క్ పుట్ అయ్యింది. ఆడియన్స్ సినిమాని చాలా ఎంజాయ్ చేస్తున్నారు. మేము ఊహించిన దానికంటే ఎక్కువ రెస్పాన్స్ రావడం చాలా ఆనందాన్ని ఇచ్చింది.

**ఖుషి రిఫరెన్స్ తీసుకొని అజయ్ క్యారెక్టర్ చేయాలనే ఐడియా ఎవరిది ?**

నాదే. ఆ క్యారెక్టర్ గ్రో చూపించాలనేది ఐడియా. వున్న మూడు నిమిషాల్లో ఆయన క్యారెక్టర్ ఎస్టాబ్లెస్ చేయాలనుకున్నపుడు ఆయన చేసిన పాత సినిమాని వాడాలకున్నాను. అలా చూసిన వెంటనే ఆడియన్స్ కనెక్ట్ అవుతారనేది ఆలోచన.

**స్లేవ్ డ్రగ్ కాన్సెప్ట్ ఏమిటి ?**

స్లేవ్ డ్రగ్‌ని ఒక మెటాఫర్‌లా వాడం. మత్తు అనేది కేవలం నార్కోటిక్స్ నే కాదు. మత్తు చాలా రకాలుగా వుంది. ముత్తు నుంచి బయటపడటం మంచిదని చెప్పడం దాని ఉద్దేశం.

**సింహా, సత్య క్యారెక్టరైజేషన్ గురించి ?**

బాబు, యేసు ఈక్వెల్ క్యారెక్టరైజేషన్స్. బాబు లేకపోతే యేసు క్యారెక్టర్ అంతగా పండదు. ఇద్దరూ కాంప్లమెంట్ చేసుకుని యాక్ట్ చేసే క్యారెక్టర్స్ అవి. ఫారియా కూడా అద్భుతంగా చేశారు. ఆమెని ద్రుష్టిలో పెట్టుకునే ఆ క్యారెక్టర్ రాశాను. తను ఈ సినిమాకి ఒక ర్యాప్ సాంగ్ చేశారు. అది మూవీ ప్రమోషన్స్ కి యూజ్ అయ్యింది.

**రాజమౌళి రియాక్షన్ ఏమిటి ?**

రాజమౌళికి సినిమా చాలా నచ్చింది. చాలా ఎంజాయ్ చేశారు.

# 21న ‘జర్నీ’ రీ రిలీజ్

శర్వానంద్, అనన్య, జై, అంజలి ప్రధాన పాత్రల్లో వచ్చిన జర్నీ చిత్రం బాక్సాఫీస్ వద్ద ఎంత పెద్ద విజయాన్ని సాధించిందో అందరికీ తెలుసు. తమిళ్ డబ్బింగ్ మూవీగా తెలుగు ఆడియెన్స్ ముందుకు వచ్చింది. 2011 డిసెంబర్ 16న థియేటర్లలో రిలీజ్ అయి బ్లాక్ బస్టర్ హిట్‌గా నిలిచింది. జర్నీ పాటలు అప్పటి కుర్రకారుని కట్టి పడేశాయి. రెండు ప్రేమ కథలు సమాంతరంగా చూపించిన తీరు అందరినీ ఆకట్టుకుంది. ఇక ఇప్పుడు నాటి మ్యాజికల్ లవ్ స్టోరీని లక్ష్మీ నరసింహ మూవీస్ మళ్లీ తెరపైకి తీసుకొస్తోంది. అసలే టాలీవుడ్‌లో ప్రస్తుతం రీ రిలీజ్‌ల ట్రెండ్ నడుస్తోంది. ఈ క్రమంలో సెప్టెంబర్ 21న జర్నీ మూవీని రీ రిలీజ్ చేసేందుకు ప్లాన్ చేస్తున్నారు. ఈ క్రమంలో పోస్టర్‌ను కూడా రిలీజ్ చేశారు. దాదాపు పన్నెండేళ్ల తరువాత మళ్లీ ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. సుప్రియ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఈ సినిమా రీ రిలీజ్ కాబోతోంది.



PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044.